జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ||గురువారం 12, సెప్టెంబర్ 2024|| ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం



# జర్నలిస్టు..జనరలిస్టు.. ఒక రేవంత్!

## పెన్ 'కౌంటర్'



(మార్తి సుబ్రహ్మణ్యం)


హైదరాబాద్ స్టేట్.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్.. తెలంగాణ-ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు ఏర్పడిన నాటి నుంచి ఇప్పటివరకూ ఏ పాలకుడికీ రాని ధర్మ సందేహం తెలంగాణ యువ ఏలిక రేవంత్‌రెడ్డికి వచ్చింది. అసలు నిజమైన జర్నలిస్టు ఎవరు? జర్నలిస్టును నిర్వచించేదెవరు? అన్నదే రేవంతుడు సమాజానికి సంధించిన గొప్ప ధర్మసందేహం లాంటి భేతాళ ప్రశ్న. మామూలుగా ఓ ముప్పయ్ ఏళ్ల క్రితమైతే జర్నలిస్టు పదానికి రక్కున నిర్వచనం చెప్పే అవకాశం ఉండేది. కానీ ఆది ఇప్పుడు భేతాళ ప్రశ్న కంటే కొంచెం క్లిష్టమైనది. దానిని నిర్వచించే మహానుభావులు, పాత్రికేయ స్రష్టలు ఉన్నారేమో ఓసారి చూద్దాం.

హైదరాబాద్‌లో జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీకి ఇళ్ల స్థలాలకు సంబంధించిన పత్రాలను, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఆ సొసైటీ పాలకవర్గానికి అందించారు. సంతోషం. నిజానికి ఇప్పటివరకూ ఏ ముఖ్యమంత్రీ చేయని పని అది. సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ ఎన్వీ రమణ పదవీ విరమణకు ముందు ఇచ్చిన తీర్పు పుణ్యాన, జర్నలిస్టు హౌసింగ్ కష్టాలు గట్టెక్కాయి. నిజానికి చాలాకాలం నుంచి జర్నలిస్టులను, ముఖ్యమంత్రులు ఇళ్ల స్థలాలపై ఊరిస్తూ వచ్చారు. కానీ ఎవరూ ఆచరణలో పత్రాలివ్వలేకపోయారు. సుప్రీంకోర్టు సానుకూల తీర్పు ఇచ్చిన తర్వాత కూడా కేసీఆర్‌కు స్థలాలిచ్చేందుకు మనసొప్పలేదు. అలాంటి పార్టీ కూడా, జర్నలిస్టులపై దాడి గర్హనీయమంటూ కన్నీరు కార్చడం కామెడీ.

ఎందుకంటే తనకు వ్యతిరేకంగా రాసే జర్నలిస్టులను పదడుగులు పాతరేస్తానని, అలాంటి వారికి స్థలాలు ఇచ్చే పనిలేదని బహిరంగంగానే హెచ్చరించారు కాబట్టి. కానీ జస్టిస్ రమణ తీర్పును అమలుచేసిన రేవంత్ సాహసం మెచ్చదగిందే.

అసలు తెలంగాణ ఉద్యమానికి ఊపిరిలూది, అప్పటి ప్రజాప్రతినిధులు, అధికారులను తెలంగాణ వాదంతో దుంపతెచ్చి.. సొంత రాష్ట్రం సాకారమయేందుకు కారణమైన వారిలో జర్నలిస్టులే ప్రథమం. ఆంధ్రా యాజమాన్యాల కింద పనిచేసినా, తెలంగాణ కోసం తెగువ చూపిన వైనం మర్చిపోలేం. నిజానికి 'తెలంగాణ జాతిపిత' కేసీఆర్ అధికారం లోకి వచ్చిన వెంటనే, తమ ఇళ్ల స్థలాల సమస్యకు మోక్షం లభిస్తుందని జర్నలిస్టులు ఆశించారు. అందులో తప్పులేదు. అది అత్యాశేమీ కాదు. అసలు కేసీఆర్ సీఎం అయిన వెంటనే తమను నెత్తిన పెట్టుకుంటారని, ఉద్యమ సమయంలో సచివాలయంలో పిడికిలి బిగించిన జర్నలిస్టులు చాలామంది ఆశించారు. కానీ విచిత్రంగా అధికారంలోకి వచ్చిన కొద్దిరోజుల్లోనే.. సీఎంఓ కింద ఉన్న సీపీఆర్వో గది, పైన ఉన్న సీఎంఓలోకి నిషేధాజ్ఞలు విధించారు.

మిగతా.. 3లో




# మీ కష్టాలు చూశా... ఆదుకుంటా

- వరదల వల్ల నష్టపోయిన అన్నదాతకు అండగా ఉంటాం
- ఎకరాకు రూ. 10వేలు అందిస్తాం
- ప్రతీ ఒక్కరికీ న్యాయం చేసే బాధ్యత తీసుకుంటా
- పారదర్శకతతో, జవాబుదారీతనంతో ప్రతీ నష్టాన్ని సర్వే చేయిస్తాం
- ఇళ్లు, ఉద్యానవన పంటలు,పశువులు నష్టాలపై ఈనెల 17వ తేదీ లోగా సర్వే చేసి పరిహారం అందిస్తాం : ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు
- కొల్లేరు ప్రాంతంలో వరద నష్టాన్ని హెలికాప్టర్ ద్వారా పరిశీలించిన ముఖ్యమంత్రి

ఏలూరు, మహానాడు:

వరదల్లో నష్టపోయిన ప్రతీ ఒక్కరికీ న్యాయం చేసే బాధ్యతను తీసుకుంటామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్పష్టం చేశారు. ఏలూరు జిల్లాలో వరదల నష్టాన్ని బుధవారం హెలికాప్టర్‌లో ఏరియల్ సర్వే ద్వారా ముఖ్యమంత్రి పరిశీలించారు. అనంతరం ఏలూరులోని సర్ సి.ఆర్.రెడ్డి డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో కొల్లేరు, ఉప్పుటేరు, తమ్మిలేరు వరద పరిస్థితిపై అధికారులతో ముఖ్యమంత్రి సమీక్షించారు. అనంతరం బాధితుల కష్టాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో వరదల కారణంగా జరిగిన ప్రతీ నష్టాన్ని పారదర్శకతతో, జవాబుదారీతనంతో లెక్కిస్తామన్నారు.

మీ కష్టాలను కళ్లారా చూశానని, వరిపంట వేసిన రైతులు 70 రోజులు తర్వాత చేతికి పంట వచ్చే సమయంలో కోల్పోతే ఆ రైతు బాధ




వర్ణనాతీతమన్నారు. వరి పంట నష్టపోయిన రైతాంగానికి 2019 కి ముందు తాము హెక్టారుకు 16 వేల రూపాయలు పరిహారం అందించామని, గత ప్రభుత్వం కేవలం వెయ్యి రూపాయలు మాత్రమే పెంచిందని చంద్రబాబు అన్నారు. అయితే తాము ఈసారి హెక్టారుకి పంటనష్టం రూ. 17 వేలు నుంచి రూ. 25 పెంచి అందిస్తామని రైతులకు ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. వరికి ఎకరాకు రూ. 10 వేలు పంటనష్ట పరిహారం ఇస్తామని, పంట సాగుచేసే వారిలో 70 శాతానికి పైగా కౌలు రైతులే ఉన్నారని, వారికి అండాగా ఉండేలా ఇన్ పుట్ సబ్సిడీని నేరుగా కౌలు రైతుల అక్కౌంట్ లోకి జమచేస్తామని చెప్పారు. వ్యవసాయరంగం,

మిగతా.. 2లో



## ఎన్నికల్లో కాంగ్రెస్ వాడింది వాల్మీకీ స్కామ్ పైసలే

- మేమన్నదే నిజమైంది
- వాల్మీకి స్కామ్‌పై ఎక్స్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్,మహానాడు:

మేమన్నదే నిజమైంది! వాల్మీకీ స్కామ్ పైసలే తెలంగాణ కాంగ్రెస్ మొన్న లోక్‌సభ ఎన్నికల్లో వాడింది. గిరిజనుల బాగుకోసం ఖర్చు చేయాల్సిన సొమ్మును ఎన్నికల ప్రచారం కోసం వాడుకున్న కాంగ్రెస్ నేతలను శిక్షించాలి.

వాల్మీకి కుంభకోణంలో కాంగ్రెస్ నేత, కర్ణాటక మాజీ మంత్రి నాగేంద్రనే కీలక సూత్రధారి అని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)

మిగతా.. 2లో

## రోడ్డుపై మృత్యుకేళి

- చిన్నాయిగూడెంలో ఘోర రోడ్డు ప్రమాదం
- ఏడుగురు మృత్యువాత
- కేబిన్‌లో ఉన్న వారు సురక్షితం



దేవరపల్లి,మహానాడు:

తూర్పు గోదావరి జిల్లా దేవరపల్లి మండలం చిన్నాయిగూడెం వద్ద మంగళవారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. జీడిగింజల లోడుతో వెళ్తున్న డీసీఎం లారీ బోల్తా కొట్టింది. ఈ ప్రమాదంలో ఏడుగురు మృత్యువాత పడ్డారు. ఒక వ్యక్తికి తీవ్రమైన గాయాలు అయ్యాయి.

వాహనం టీ నరసాపురం మండలం బొర్రంపాలెం నుంచి నిడదవోలు మండలం తాడిమల్ల వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. చిన్నయగూడెం శివారులో అదుపు తప్పి పంట కాలువలో బోల్తా పడింది. ఆ సమయంలో వ్యాన్‌లో 10 మంది ప్రయాణించారు. జీడీ గింజల బస్తాల కింద చిక్కుకోవడంతో ఊపిరాడక ఏడుగురు మృతి చెందారు. కేబిన్‌లో ఉన్న వారు అందరూ సురక్షితంగా ఉన్నారు. స్థానికుల సహాయంతో మృతదేహాలను దేవరపల్లి పోలీసులు వెలికి తీశారు. మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతులు అందరూ నిడదవోలు మండలం తాడిమల్ల గ్రామానికి చెందినవారు.

మృతుల పేర్లు తమ్మి రెడ్డి సత్యనారాయణ (45), 2.దేశాభత్తుల వెంకటరావు(40), 3.బొక్కా ప్రసాద్(32), 4.పెనుగుర్తి చిన్న ముసలయ్య(35), 5. కత్తివ కృష్ణ(40), 6.కత్తివ సత్తిపండు (40), 7. తాడి కృష్ణ(45) అని పోలీసులు తెలిపారు.



ఏడు నెలలుగా ఆగిపోయిన జీతాలు విడుదల 04



స్పందించిన హృదయాలు 05



ఇది కేసీఆర్ ఘనత 04



వరదలపై జగన్ బురద రాజకీయం! 8




కాంక్రీట్ పోలీసింగ్ అవసరం 09



## సిగ్గు, శరం లేదా? రాజీనామా చేయండి

- పార్టీ మారిన ఎమ్మెల్యేలకు ఉపఎన్నికల వణుకు
- హరీష్ వేసిన నామినేషన్ ఏమైందో చెప్పాలి
- పూటకో పార్టీ మారే దానం నాగేందర్ బిచ్చగాడు
- అరికెపూడి గాంధీ నకిలీ గాంధీ
- కడియం శ్రీహరి పచ్చి మోసగాడు
- కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను
- రేవంత్ రెడ్డి మోసం చేశారు
- తడి బట్టతో రేవంత్ రెడ్డి వారి గొంతు కోశారు
- గాంధీ మా పార్టీ సభ్యుడయితే తెలంగాణ భవన్‌కు రావాలి
- ఆర్ఎస్ ఎమ్మెల్యేలు కెపి.వివేకానంద, పాడి కౌశిక్ రెడ్డి

హైదరాబాద్,మహానాడు:

దానం నాగేందర్‌తో పాటు కడియం శ్రీహరి,తెల్లం వెంకట్రావుపై నాలుగు వారాల్లో చర్యలు తీసుకోవాలని హై కోర్టు చెప్పింది. చర్యలు ప్రారంభించాలని అసెంబ్లీ సెక్రటరీకి హైకోర్టు డైరెక్షన్ ఇచ్చింది. కాలయాపన చేయకుండా చర్యలు ప్రారంభించాలని అసెంబ్లీ సెక్రటరీకి వినతిపత్రం ఇచ్చాము.

పార్టీ మారిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోకుండా టైం పాస్ చేసే విధంగా శ్రీధర్ బాబు మాట్లాడారు. అసెంబ్లీ గౌరవాన్ని కాపాడాలి అంటే ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలి. మిగతా ఏడుగురు ఎమ్మెల్యేలపై పిటిషన్ స్పీకర్ కార్యాలయంలో

మిగతా.. 2లో



ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈరోజు ఉదయం హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో భేటీ అయ్యారు. భారీ వర్షాలు, వరదల సహాయక చర్యల నిమిత్తం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.కోటి విరాళం చెక్కును అందచేశారు.

## 2,400 మెగావాట్లను ఈ ఏడాది చివరకు పూర్తి చేస్తాం

- 2025 మార్చికి 4000 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి
- ఈ ప్రాజెక్టు పూర్తయ్యేసరికి యూనిట్ ధర 6.35 రూపాయలు
- మానవ జీవితం అత్యంత విలువైనది
- కార్మికులకు దోమకాటు సైతం లేకుండా చూసుకునే బాధ్యత ప్రభుత్వానిది
- యాదాద్రి దర్బార్ పవర్ ప్లాంట్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



2లో..

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ గురువారం 12, సెప్టెంబర్ 2024 ‖






పెద్దాపురం మండలం జిరాగంపేట వడ్లమూరు మధ్యలో ఉన్న ఏలేరు బ్రిడ్జి వద్ద ఆగిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు



జోగి రమేష్ అప్పటి ప్రతిపక్ష నేత, ప్రస్తుత సీఎం చంద్రబాబు నాయుడు ఇంటిపై దాడి కేసులో... A4 పాలడుగు దుర్గాప్రసాద్ అరెస్ట్




అనంతరం జిల్లా కలెక్టర్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ కార్యాలయంలో జిల్లాలో సంభవించిన నష్టం గురించి ఛాయాచిత్ర ప్రదర్శన ద్వారా కేంద్ర బృందానికి వివరించారు



ముఖ్యమంత్రి సహాయనిధికి 15 లక్షల రూపాయల విరాళం అందిస్తున్న పాపులర్ షూ మార్ట్ ప్రతినిధులు



విజయవాడ వరద సహాయకచర్యల నిమిత్తం విరాళం అందించిన కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి.. మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌ను నివాసంలో కలిసి రూ.10,00,000/- చెక్ అందజేసిన ప్రతాప్‌కుమార్ రెడ్డి.



బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గం వేమురులో బుధవారం రివ్యూ మీటింగ్ జరిగింది. కలెక్టర్ వెంకట మురళి, కేంద్ర బృందాలు, వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు పాల్గొన్నారు. ఫోటో ఎగ్జిబిషన్ ద్వారా నష్టాన్ని కేంద్ర బృందాలకు కలెక్టర్, ఎమ్మెల్యే వివరించారు. లంక గ్రామాల్లో నీట మునిగిన పంటపొలాలను వరదలకు డ్యామేజ్ అయిన ఇళ్లను కేంద్ర బృందాలు పరిశీలించాయి. క్షేత్రస్థాయిలో దెబ్బతిన్న ఇళ్ళను, పంట పొలాలను బృందానికి చూపించారు. వాగ్హ మెర్(డైరెక్టర్, ఎంవోఏ, నాగపూర్), కౌలు(కన్సల్టెంట్, ఎంవోఎఫ్, ఢిల్లీ), ప్రదీప్ కుమార్(డిప్యూటీ సెక్రటరీ, ఎంవోఆర్‌డీ, ఢిల్లీ) కేంద్ర బృందంలో ఉన్నారు.




# 2,400 మెగావాట్లను ఈ ఏడాది చివరకు పూర్తి చేస్తాం

**యాదాద్రి,మహానాడు:** థర్మల్ పవర్ ప్లాంట్ పనుల్లో వేగం పెంచి యూనిట్ 2 ఆయిల్ సింక్రనైజేషన్ పనులు ప్రారంభించిన అధికారులు, సిబ్బంది, కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం పక్షాన అభినందనలు.

మానవ జీవితం అత్యంత విలువైనది. దానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ పని చేయండి. కార్మికులకు దోమకాటు సైతం లేకుండా చూసుకునే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిది.

మీ అందరి శ్రమను రాష్ట్ర ప్రభుత్వం గుర్తిస్తుంది గౌరవిస్తుంది.

8.2.2015 న పవర్ ప్లాంట్ పనులకు పునాది పడింది. 17.10.2015 న పనులు మొదలుపెట్టారు. 2020 అక్టోబర్లో రెండు యూనిట్లు, 2021న మిగిలిన మూడు యూనిట్లు పూర్తి చేయాలని గత ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకుంది. అయితే అనుకున్న సమయానికి అందించకపోవడం మూలంగా రాష్ట్ర ప్రభుత్వంపై ఆర్థిక భారం పడింది. పాజెక్టును అనుకున్న కాలంలో పూర్తి చేయాలని నాటి ప్రభుత్వం చిత్తశుద్ధి లోపం, నిత్యం సమీక్షలు లేకపోవడం మూలంగా ఆర్థిక భారం పెరిగింది. ఇందిరమ్మ రాజ్యం అధికారంలోకి వచ్చేనాటికి పవర్ ప్రాజెక్టు అనుమతులు నిరాకరించబడ్డాయి.

50% విదేశీ బొగ్గు మరో 50% స్వదేశీ బొగ్గుతో విద్యుత్ ఉత్పత్తి చేస్తామని ఎన్ జి టి కి చెప్పారు.. కాలక్రమంలో నాటి ప్రభుత్వం నిర్ణయం మార్చుకోవడంతో, పర్యావరణవేత్తలు కోర్టుకు వెళ్లారు ఫలితంగా అనుమతులు సస్పెండ్ అయ్యాయి. అప్పుడే ఎన్జీటీకి నాటి ప్రభుత్వం సమాచారం ఇచ్చి ఉంటే ప్రాజెక్టు పనుల్లో ఆలస్యం జరిగి ఉండేది కాదు.





ఇందిరమ్మ రాజ్యం రాగానే ఎన్ జి టి కి కావలసిన పబ్లిక్ హియరింగ్ ను, ఫిబ్రవరి 20 24న చేపట్టాం. జూలైలో ఈసీ క్లియరెన్స్ తెచ్చాం.

ఫలితంగా రెండో యూనిట్ ఆయిల్ cynkranization పనులు పూర్తి చేసుకున్నము. మేము అధికారంలోకి వచ్చాక నిరంతరం పర్యవేక్షిస్తున్నాం. వారానికి ఒకసారి సమీక్ష చేపట్టాం.

ప్రాజెక్టు పనులు పూర్తి చేయడానికి వారం వారం.. క్యాలెండర్ ఖరారు చేసాం. 31 మార్చ్ 20 25 నాటికి 4000 మెగావాట్ల ఉత్పత్తి సాధించే దిశగా ముందుకు వెళ్తున్నాం. అందుకు అనుగుణంగా టార్గెట్లు పెట్టుకున్నాం. రోడ్లు, రైల్వే, సివిల్ పనులు సైతం పూర్తిచేయాలని నిర్ణయించాం

మొత్తం ఐదు యూనిట్లలో మూడు యూనిట్ల ద్వారా 2,400 మెగావాట్లను ఈ ఏడాది చివరకు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. మిగిలిన రెండు యూనిట్లు 2025 మార్చికి పూర్తిచేసి 4000 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి చేస్తాం.

ప్రాజెక్టు పూర్తయ్యాక ఖర్చు మొత్తం లెక్క కట్టి యూనిట్ ధర ఎంత అవుతుంది అనేది %జు=జ% నిర్ణయిస్తుంది. మా లెక్కల ప్రకారం, ఈ ప్రాజెక్టు పూర్తయ్యేసరికి యూనిట్ ధర 6.35 రూపాయలుగా ఉంటుందన్న ఆలోచనతో ముందుకు పోతున్నాం.

ఇది రాష్ట్ర ప్రజల సంపద, రాష్ట్ర స్థూల ఉత్పత్తి పెంచడానికి విద్యుత్ అవసరాలు తీర్చడానికి ఓ ఉన్నత కార్యక్రమం ఇది. భూ నిర్వాసితులు గొప్ప త్యాగధనులు. భూ సేకరణ పరిహారం చెల్లించడంతోపాటు, వారికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం. భూ నిర్వాసితుల విషయంలో అందరి ఆలోచనలు పరిగణలోకి తీసుకుంటాం..

# మీ కష్టాలు చూశా... ఆదుకుంటా

**మొదటి పేజీ తరువాయి..**

ఉద్యాన రంగంలో వరదల కారణంగా నష్టపోయిన రైతులకు, పశువులు చనిపోయి, ఇళ్లుకూలి నష్టపోయిన ప్రతిఒక్కరికి ఈనెల 17వ తేదీలోపు నష్టపరిహారం ఇచ్చి ఆదుకుంటామన్నారు. భవిష్యత్తులో వరదలు, తుపానులు వంటి వైపరీత్యాలను మరింత సమర్థవంతంగా ఎదుర్కొనేలా ప్రణాళిక రూపొందిస్తామన్నారు. వరదలు మాపింగ్ చేస్తామన్నారు. పై ప్రాంతాలలో వరదలు దిగువ ప్రాంతాలలోకి వచ్చేలోగా ఆ ప్రాంత ప్రజలను అప్రమత్తం చేసే దిశగా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుని నష్టాలను నివారిస్తామన్నారు.

కృష్ణానదిలో ఊహించని వరదవచ్చి నిన్నటికి 10 రోజులు అయిందని, గత ప్రభుత్వం తప్పిదాల వల్ల బుడమేరు ఇంతలా ఉప్పొంగి ప్రజలు కష్టాలపాలు అయ్యారన్నారు. ఎక్కడచూసినా



## ఏలూరుకు చంద్రబాబు వరాలు

తమ్మిలేరు వరద వల్ల ప్రతి సారి ముంపునకు గురై రాకపోకలకు ఇబ్బందిగా ఉన్నా శనివారపు పేట కాజ్ వే వద్ద రూ.15 కోట్ల రూపాయలతో బ్రిడ్జి నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆమోదం తెలిపారు. త్వరలో పనులు చేపడతామని చెప్పారు. పెదపాడు లోయర్ డ్రైన్లు రిపేరు చేస్తే ముంపు ప్రమాదం తప్పుతుందని అడిగారని అలాగే అన్ని డ్రైన్లు మరమ్మత్తులు చేస్తామని ముఖ్యమంత్రి చెప్పారు.

బుడమేరు ఆక్రమణలు, మరోవైపు గత 5 ఏళ్ల వైసీపీ పాలనలో డ్రైన్ల మరమ్మతులు చేపట్టకుండా, కాల్వలు త్రవ్వకుండా నిర్లక్ష్యం చేశారన్నారు. బుడమేరు ఆధునీకరణకు గతంలో తాము అనుమతులు ఇస్తే రాజకీయ కారణాలతో వాటిని క్యాన్సిల్ చేసి



బుడమేరు మొత్తం ఆక్రమణకు గురిచేశారన్నారు. గత ప్రభుత్వం చేసిన పాపాలు ప్రజలకు శాపాలుగా మారాయన్నారు.

మరోవైపు 11 లక్షల 90 వేల క్యూసెక్కుల నీరు డిశ్చార్జి కేపాసిటీ ఉండేలా ప్రకాశం బ్యారేజిని 70 ఏళ్ల క్రితం నిర్మించారని, ఆ తర్వాత కాలంలో బ్యారేజీ ఎగువన ఎన్నో ప్రాజెక్టులు వచ్చాయని అయినా ఇంత భారీ స్థాయిలో వరద వచ్చిందంటే అది వాతావరణంలో వస్తున్న పెనుమార్పులకు కారణమన్నారు. బుడమేరులో అయిదు రోజులు ఇరిగేషన్ మంత్రి నిమ్మలరామానాయుడు అక్కడే వుండి గండ్లుపూడ్చే కార్యక్రమాన్ని సమర్ధవంతంగా నిర్వహించారన్నారు. కాబట్టే వరదను కంట్రోల్ చేయగలిగామన్నారు. అలాగే రాత్రంబవళ్లు రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ఎంతో కష్టపడ్డారన్నారు.

వరద సహాయ చర్యల్లో కష్టపడిన ప్రతిఒక్కరికి ముఖ్యమంత్రి అభినందనలు తెలిపారు. 11 లక్షల 40 వేల క్యూసెక్కుల నీరు ప్రకాశం బ్యారేజికి వస్తుంటే అయిదు టన్నుల బరువుఉండే మూడు బోటులను ఒకదానికొకటి తాడు కట్టి వదిలారని దీనితో బ్యారేజి దెబ్బతినివుంటే లంక గ్రామ ప్రజల పరిస్థితి ఏమయ్యేదని చంద్రబాబు అన్నారు. తమ హయాంలో రౌడీలు లేకుండా చేశామని రాయలసీమలో ముఠా నాయకులు లేకుండా చేశామని అదే విధంగా మత విద్వేషాలు లేకుండా మెరుగైన పాలన అందించామన్నారు.

తిరుమల బ్రహ్మోత్సవాల్లో తనపై బాంబులతో దాడి చేసినా ప్రజల కోసం ప్రాణాలను పట్టించుకోకుండా ముందుకు వెళ్లామని సీఎం అన్నారు. గత ప్రభుత్వ పాలనలో చేసిన అప్పులకు రాష్ట్ర సంపాదన వడ్డీకి కూడా సరిపోని పరిస్థితిని తెచ్చారన్నారు. గోదావరి జిల్లాలు ఎప్పుడూ తమకు అండగా ఉన్నాయన్నారు.



పోలవరం రాష్ట్రానికి ఒక వరమని ఆయన పేర్కొంటూ పోలవరం పూర్తయి నదులు అనుసంధానం చేస్తే రాష్ట్రానికి కరువు అనేది ఉండదన్నారు. పోలవరం నిర్మాణానికి రూ. 12 వేల కోట్లు కేంద్రంతో ఒప్పించి విడుదల చేయించామన్నారు. త్వరలోనే పోలవరం పనులు ప్రారంభిస్తామన్నారు. చింతలపూడి లిఫ్టు పనులు పూర్తిచేసి రెండు జిల్లాలకు నీళ్లు ఇస్తామన్నారు. ఒకప్పుడు హెలీకాప్టర్ ద్వారా రెస్క్యూ చర్యలు చేయగా ఇప్పుడు డ్రోన్ ద్వారా చేస్తున్నామన్నారు. టెక్నాలజీలో ఎలాంటి మార్పులు వచ్చినా ఆ మార్పులను అందిపుచ్చుకొని ముందుకు వెళ్లుతున్నామన్నారు.

### ప్రభుత్వ యంత్రాంగానికి అభినందనలు

నేను బురదలో దిగాను కాబట్టి అధికారులు కూడా




బురదలో దిగారన్నారు. జేసీబీలు ఎక్కాను, ట్రాక్టర్లు కూడా ఎక్కాను బాధితులకు అండగా ఉంటామని భరోసా కల్పించామన్నారు. ప్రజలంతా శభాష్ అనేలాగా ప్రభుత్వ యంత్రాంగం కూడా కృషి చేస్తుందన్నారు.

కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు కొలుసు పార్థసారథి, డాక్టర్ నిమ్మల రామానాయుడు, ఏలూరు ఎంపి పుట్టా మహేష్ కుమార్, శాసన సభ్యుడు బడేటి రాధాకృష్ణయ్య(చంటి), డాక్టర్ కామినేని శ్రీనివాస్, చింతమనేని ప్రభాకర్, పత్సమట్ల ధర్మరాజు, కనుమూరి రఘురామ కృష్ణంరాజు, నగర మేయర్ షేక్ నూర్జాహాన్ పెదబాబు, కలెక్టర్ కె.వెట్రిసెల్వి, ఎస్పీ కె.ప్రతాప్ శివకిషోర్, జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి, మాజీ శాసన సభ్యుడు గన్ని వీరాంజనేయులు, ఘంటా మురళీ రామకృష్ణ, రామరాజు సర్. సిఆర్ రెడ్డి కళాశాల సంస్థల చైర్మన్ అల్లూరి ఇంద్రకుమార్, తదితరులు పాల్గొన్నారు.




# సిగ్గు, శరం లేదా? రాజీనామా చేయండి

**మొదటి పేజీ తరువాయి..**

పెండింగ్‌లో ఉంది. అసెంబ్లీ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబుపై మాకు గౌరవం ఉంది. శ్రీధర్ బాబు తన గౌరవాన్ని తగ్గించుకునే విధంగా మాట్లాడుతున్నారు. శ్రీధర్ బాబు మాటలు మాకు ఆశ్చర్యాన్ని కలిగించాయి. సుప్రీంకోర్టు బెంచ్ ఎమ్మెల్యేల అనర్హతపై కాలయాపన వద్దని గతంలో తీర్పు ఇచ్చింది.

హై కోర్టు తీర్పును శ్రీధర్ బాబు వక్రీకరిస్తున్నారు. హైకోర్టు తీర్పును శ్రీధర్ బాబు అగౌరవ పరిచారు. ఎవరు పార్టీలోకి వచ్చినా చేర్చుకుంటామని శ్రీధర్ బాబు అంటున్నారు. పార్టీ మారితే వెంటనే అనర్హత వేటు వేయాలని దేశం మొత్తం రాహుల్ గాంధీ చెప్తున్నారు.

పీఏసీ విషయంలో ఏ నిబంధనలు పాటించారో శ్రీధర్ బాబు చెప్పాలి. పీఏసీకి 14 మంది నామినేషన్ వేస్తే ఎన్నికలు జరగాలి. కానీ పీఏసీకి దొంగచాటుగా అరికెపూడి గాంధీతో నామినేషన్ వేయించారు. మా పార్టీకి పీఏసీకి ముగ్గురు నామినేషన్ వేశారు. నాలుగో పేరు మా పార్టీ తరపున ఎవరు ఇచ్చారో చెప్పాలి. హరీష్ రావు వేసిన నామినేషన్ ఏమైందో చెప్పాలి. అరికెపూడి గాంధీ ఇప్పుడు ఏ పార్టీలో ఉన్నారో ప్రజలకు చెప్పాలి.

హైకోర్టు తీర్పు తర్వాత బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలు

ఒక్కో రకంగా మాట్లాడుతున్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను

రేవంత్ రెడ్డి మోసం చేశారు. తడి బట్టతో రేవంత్ రెడ్డి వారి గొంతు కోశారు. గ్యారంటీల పై ప్రజలను మోసం చేసినట్టే రేవంత్ రెడ్డి పార్టీ మారిన ఎమ్మెల్యేలను మోసం చేశారు.

పిరాయించిన వారు తిరిగి బీ ఆర్ ఎస్ లో చేరడానికి సిద్ధమైతే , రేవంత్ రెడ్డి పోచారం ఇంట్లో హడావిడి గా విందు సమావేశం ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యేలను ప్రలోభపెట్టి పార్టీలో చేర్చుకున్నారు. ముందు కాంగ్రెస్ లో చేరిన వారికే పదవులు అంటూ ఊరించారు. పది మంది ఎమ్మెల్యేల భవిష్యత్ కు రాజకీయ

సమాధి కట్టారు. హైకోర్టు తీర్పు తర్వాత ఫిరాయించిన ఎమ్మెల్యేలు ఆగమాగం అవుతున్నారు.

రాష్ట్రంలో ఉప ఎన్నికలు రావడం తథ్యం. పది ఎమ్మెల్యేల పరిస్థితి అయోమయంగా ఉంది ముందు నుయ్యి వెనక గొయ్యి అన్నట్టు వారి పరిస్థితి తయారైంది. ఎమ్మెల్యేలు వెనక్కి వస్తామని అంటే డిస్ క్వాలిఫై చేయిస్తానని రేవంత్ రెడ్డి భయపెట్టారు. అసెంబ్లీ సెక్రటరీకి ఇచ్చిన పిటిషన్ పై స్పీకర్ చర్యలు తీసుకోవాలి.

ఎన్నికలు వస్తాయని తెలిసి పార్టీ మారిన ఎమ్మెల్యేలు గజగజ వణుకుతున్నారు. పూటకో పార్టీ మారే దానం నాగేందర్ బిచ్చగాడు. దానం నాగేందర్ చీటర్. దానం నాగేందర్ శాశ్వతంగా మాజీ ఎమ్మెల్యేగా మిగిలిపోతాడు. పార్టీ మారిన ఎమ్మెల్యేలకు సిగ్గు,శరం లేదా? రాజీనామా చేయండి. కడియం శ్రీహరి పచ్చి మోసగాడు. పొద్దున కేసీఆర్ దగ్గర బ్యాగులు తీసుకుని వెళ్లి, సాయంత్రం కాంగ్రెస్ పార్టీలో చేరాడు, కడియం శ్రీహరి స్టేషన్ ఘన్ పూర్ లో డిపాజిట్ తెచ్చుకోవాలి.

అరికెపూడి గాంధీ నేను కాంగ్రెస్ కండువా కప్పుకోలేదు అంటున్నారు, నేను దేవుడు కండువా కప్పుకున్నానని అంటున్నారు. కాంగ్రెస్ లో చేరానని గాంధి యే స్వయంగా మీడియా కు చెప్పి ఇపుడు మాట మారుస్తున్నారు. పార్టీ మారిన వారు హై కోర్టు తీర్పు తర్వాత గజగజ వణుకుతున్నారు,

స్పీకర్ నిర్ణయం దాకా ఆగకుండా ఫిరాయించిన ఎమ్మెల్యేలు రాజీనామా చేసి ఉపఎన్నికలను ఎదుర్కోవాలి.ఎప్పుడు ఎన్నికలు వచ్చిన ఆ పది సీట్లు బీ ఆర్ ఏస్సే గెలుస్తుంది. అరికెపూడి గాంధీ నకిలీ గాంధీ. గత పదేళ్లల్లో సింగిల్‌గా ఏ ఎమ్మెల్యేకు కండువా కప్పలేదు. కేసీఆర్ విడిగా కాంగ్రెస్ ఎమ్మెల్యేను చేర్చుకున్నారని నిరూపిస్తే నేను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా. కేసీఆర్ హయంలో బీ ఆర్ ఎస్ ఎల్పీ లో సీఎల్పీ విలీనం జరిగింది. వైఎస్ హాయంలో ఫిరాయింపులను ప్రారంభించింది కాంగ్రెస్ పార్టీ. ఫిరాయింపుల చట్టం తీసుకువస్తామని చెప్పింది రాహుల్ గాంధీ. అరికెపూడి గాంధీ మా పార్టీ సభ్యుడు అయితే తెలంగాణ భవన్‌కు రావాలి.

జనం గుండె చప్పుడు

# మహానాడు

3

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 12, సెప్టెంబర్ 2024 ||

## ఎన్నికల్లో కాంగ్రెస్ వాడింది వాల్మీకి స్కామ్ పైసలే

మొదటి పేజీ తరువాయి..

తన చార్జిషీట్‌లో నిర్ధారించింది.

కర్ణాటక మహర్షి వాల్మీకి షెడ్యూల్డ్ ట్రైబ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్‌'కు చెందిన, రూ.187 కోట్లు ఏకంగా కాంగ్రెస్ మంత్రి చేతుల మీదుగా దారిమళ్లాయి. ఆ సొమ్ము తెలంగాణ కాంగ్రెస్ పార్టీ మొన్న లోక్‌సభ ఎన్నికల ఫండింగ్ కోసం ఉపయోగించింది.

వాల్మీకి స్కామ్‌లో ప్రధాన నిందితుడు సత్యనారాయణ వర్మ హైదరాబాద్‌కు చెందిన బిల్డర్. తెలంగాణకు చెందిన ఇద్దరు కీలక కాంగ్రెస్ నేతలకు సత్యనారాయణ వర్మ అత్యంత సన్నిహితుడు. ఇతనికి సంబంధించిన వ్యాపారంలోనూ ఇక్కడి కాంగ్రెస్ నేతలు భాగ




స్వాములుగా ఉన్నట్టు అనుమానాలు ఉన్నాయి.

ఇంకా చాలామంది కాంగ్రెస్ పెద్దలు ఉన్నారు అనేది నిర్వివాదం దర్యాప్తు సంస్థలు వాల్మీకీ స్కామ్ నిజాలు నిగ్గుతేల్చాలి. దోషులను కఠినంగా శిక్షించాలి.



## దేవరపల్లి రోడ్డు ప్రమాదంపై చంద్రబాబు దిగ్భ్రాంతి

అమరావతి,మహానాడు:



తూర్పుగోదావరి జిల్లా, దేవరపల్లి మండలం, చిలకావారిపాకలు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. లారీ బోల్తా కొట్టిన ఈ రోడ్డు ప్రమాదంలో ఏడుగురు మృతి చెందడంపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

లారీలో ప్రయాణిస్తున్న కూలీలు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడం తనను కలచివేసిందని సిఎం అన్నారు. గాయపడిన వారికి అందుతున్న వైద్యంపై సిఎం ఆరా తీశారు. మంచి వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. జీడిపిక్కల లోడ్‌తో లారీ వెళుతుండగా అర్ధరాత్రి ఈ ప్రమాదం జరిగింది. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని సీఎం అన్నారు.

## దేవరపల్లి రోడ్డు ప్రమాదంపై వైఎస్ జగన్ దిగ్భ్రాంతి

తాడేపల్లి,మహానాడు:



తూర్పుగోదావరి జిల్లా దేవరపల్లి మండలం చిలకావారి పాకలు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంపై వైయస్సార్ సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటనలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులకు మంచి వైద్య సదుపాయాలు అందించాలని, మృతుల కుటుంబాలను ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జీడిపిక్కల లోడ్‌తో వెళుతున్న లారీ అర్ధరాత్రి బోల్తాపడి ఏడుగురు మృతి చెందారు.

## దేవరపల్లి ఘటనపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి దిగ్భ్రాంతి

విజయవాడ,మహానాడు:



తూర్పుగోదావరి జిల్లా, దేవరపల్లి మండలం, చిలకావారి పాకలు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాద ఘటన పై బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. లారీ బోల్తా కొట్టిన ఈ రోడ్డు ప్రమాదంలో ఏడుగురు దుర్మరణం చెందడంపై పురంధేశ్వరి ఆవేదన వ్యక్తం చేశారు. లారీలో ప్రయాణిస్తున్న కూలీలు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడం పై విచారం వ్యక్తం చేశారు. గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జీడిపిక్కల లోడ్‌తో లారీ వెళుతుండగా అర్ధరాత్రి ఈ ప్రమాదం జరిగింది. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉండాలని పురం ధేశ్వరి బిజెపి రాష్ట్ర కార్యాలయం నుండి విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

## దేవరపల్లి రోడ్డు ప్రమాదంలో కూలీలు మరణించడం బాధాకరం

- మంత్రి కందుల దుర్గేష్ దిగ్భ్రాంతి


నిడదవోలు,మహానాడు:



మంగళవారం రాత్రి దేవరపల్లి మండలం, చిలకావారిపాకలు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంపై మంత్రి కందుల దుర్గేష్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. లారీ బోల్తా పడిన రోడ్డు ప్రమాదం లో నిడదవోలు అసెంబ్లీ నియోజకవర్గము నకు చెందిన రోజువారి కూలీలు 7 గురు మరణించడం అత్యంత బాధాకరమని దుర్గేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ వార్త విన్న తరువాత నా మనసు కలచివేసిందని, ఈ విషయమై బాధిత కుటుంబసభ్యులకు నా ప్రగాఢ సానుభూతి సంతాపం తెలియజేస్తున్నానన్నారు. వీరి కుటుంబాలకు భగవంతుడిని మనోధైర్యాన్ని ప్రసాధించాలని ప్రార్థిస్తున్నానన్నారు.

గాయపడిన వారికి అందుతున్న వైద్య సేవలపై మంత్రి దుర్గేష్ ఆరా తీశారు. మంచి వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. జీడిపిక్కల లోడ్?తో లారీ వెళు తుండగా అర్ధరాత్రి ఈ ప్రమాదం జరిగిందని, బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.



## తిరుపతిలో అశ్లీల నృత్యాలు ఏడుగురి అరెస్టు!

తిరుపతి, మహానాడు:

తిరుపతి నగరం సప్తగిరి నగర్ లో వినాయకుడి మండపంలో విగ్రహం ముందు మంగళవారం రాత్రి యువతీ, యువకులు అశ్లీల నృత్యాలు చేసిన ఘటనపై అలిపిరి పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితులు ఏడుగురిని అరెస్టు చేశారు. వినాయక చవితి ఉత్సవాల్లో రికార్డింగ్ డాన్సులు, అశ్లీల నృత్యాలకు తావు లేదని, నిబంధనలు అతిక్రమిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తిరుపతి ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు హెచ్చరించారు. సరదాల పేరుతో సాంప్రదాయలను పూర్తిగా మంటగలుపుతున్నారు.

# జర్నలిస్టు..జనరలిస్టు..ఒక రేవంత్!

మొదటి పేజీ తరువాయి..

దానితోపాటు బారికేడ్లు కట్టి, దగ్గరలో ఒక గది నిర్మించి పిడికిలి బిగించిన జర్నలిస్టులకు కానుకగా దానిని బహుకరించారు. ఇది ఎవరు అవునన్నా, కాదన్నా నిష్ఠుర నిజం. తర్వాత తర్వాత అసలు సచివాలయ ప్రవేశంపై నిషేధాజ్ఞలు విధించారు. అది కేసీఆర్‌కు జర్నలిస్టులపై ఉన్న ప్రేమ మరి!

వైఎస్ సీఎంగా ఉన్నప్పుడు ఇప్పటి ప్రజాభవన్‌లోకి జర్నలిస్టులు సులభంగా వెళ్లేవారు. సచివాలయంలో మంత్రుల చాంబర్లకు యథేచ్ఛగా వెళ్లి, వారితో చిట్‌చాట్ చేసిన రోజులూ లేకపోలేదు. కేసీఆర్ పుణ్యాన అవన్నీ తీపి జ్ఞాపకాలుగా మిగిలిపోయింది. మంత్రులు జర్నలిస్టులతో ఫోన్లలో మాట్లాడేందుకే వణికిపోయే వారు. ట్యాపింగ్ అవుతాయని భయం మరి. ఇవన్నీ కట్టుకథలు కావు. అప్పట్లో పనిచేసిన జర్నలిస్టులకు అనుభవమైనవే. రేవంత్‌రెడ్డి సీఎం అయ్యాక మళ్లీ పాతరోజులకు తెరలేపారు. అంటే నియంతృత్వం నుంచి.. మళ్లీ ప్రజాస్వామిక యుగంలోకి తీసుకువెళ్లారన్నమాట.

ఎందుకంటే రేవంత్‌కు జర్నలిస్టుల విలువ తెలుసు. ఆయన స్వతహాగా ఒక పత్రికలో పనిచేసిరావడం ఒక కారణమైతే.. టీడీపీలో ఆయన ఆ పార్టీ వ్యవహారాలు చూసే జర్నలిస్టులతో ఎక్కువ చనువుగా ఉండటం మరొక కారణం అయి ఉండవ చ్చు. సహజంగా టీడీపీ స్కూల్ నుంచి వచ్చిన నేతలు, మీడియాతో సన్నిహితంగా ఉంటారు. అందుకు రేవంత్ మినహాయింపు కాదు. అయితే అప్పుడు టీడీపీ–ఆ శిబిరంలో ఉన్న ఆయనపై.. కాంగ్రెస్,టీఆర్ఎస్ అనుకూల మీడియాలో పనిచేసి, అనేక వ్యతిరేక వార్తలు, కథనాలు రాసిన వారికే ఇప్పుడు పెద్ద పదవులివ్వడం అదో వైచిత్రి. అది వేరే ముచ్చట.

ఇక రేవంత్ భేతాళ ప్రశ్న దగ్గరకు వద్దాం. అసలు నిజమైన జర్నలిస్టులు ఎవరు? దానిని నిర్వచించేది ఎవరన్న ఆయన ప్రశ్నకు, ఇప్పుడయితే జవాబు చెప్పడం బహు కష్టం. అసలు రేవంత్ ఈ ప్రశ్న వేయడానికి దారితీసిన పరిస్థితుల సృష్టికర్త.. ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న కాంగ్రెస్ పార్టీకి ఆరేళ్లు సీఎంగా వెలిగిన దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి. వైఎస్ సీఎం అయేంత వరకూ ఈనాడు, ఆంధ్రజ్యోతి మాత్రమే పెద్ద పత్రికలు. టీవీ9, ఎన్టీవీ, టీవీ 5 పెద్ద చానెళ్లు. వీటిలో సింహభాగం టీడీపీకి అనుకూలంగా వ్యవహరించినవే.

దానితో వైఎస్ అనేక సందర్భాల్లో 'ఆ రెండు పత్రికలు' అని విమర్శించేవారు. తనపై జరుగుతున్న మీడియా దాడిని ఎదుర్కొనేందుకు.. తన కొడుకు జగన్‌తో సాక్షి పత్రిక, చానెల్ పెట్టించారు. అప్పటివరకూ సొంత మీడియా లేదన్న లోటు–బాధ కాంగ్రెస్‌కు తీరినట్టయింది. ఇక అక్కడి నుంచే జర్నలిస్టులపై కూడా పార్టీల ముద్ర పెరిగింది. కాబట్టి.. నిజమైన జర్నలిస్టులెవరన్న అంశంపై రేవంత్ వగ చాల్సిన అవసరం లేదు. ఎందుకంటే దానికి ఆద్యుడు కాంగ్రెస్ సీఎం వైఎస్సే కాబట్టి!

అయితే అంతమాత్రాన రేవంత్ ప్రశ్నను పక్కనపెట్టడానికి లేదు. నిజానికి అది ఈ కాలానికి సజీవమైన ప్రశ్న. కేసీఆర్ కూడా టీఆర్ఎస్ ప్రచారం కోసం నమస్తే తెలంగాణ, టీ న్యూస్‌ను వెలిగించగా తర్వాత ఇంగ్లీషు పత్రికనూ ప్రారంభించారు. విభజనకు ముందు వామపక్షాలకు విశాలాంధ్ర– ప్రజాశక్తి పత్రికలుండగా.. విభజన తర్వాత ఆ రెండూ ఆంధ్రాకు పరిమితమై, వాటి స్థానంలో నవ తెలంగాణ, మన తెలంగాణలు పేరు మార్చుకున్నాయి.

తర్వాత మన తెలంగాణలో బీఆర్ఎస్ ఎంపి సంతోష్‌రావు పెట్టుబడులు ఉన్నాయని, ఇందులో త్వరలో ఖమ్మం జిల్లాకు చెందిన ఒక మంత్రిగారు త్వరలో పెట్టుబడులు పెట్టబోతున్నా రన్నది ఒక ముచ్చట. అంటే రావు గారు వెళ్లి, రెడ్డిగారొస్తున్నారన్నమాట. కాంగ్రెస్ వచ్చిన తర్వాత ఆ పత్రికకు యాడ్లు నిలిపివేసినందున.. సర్కారుతో సంధి కోసమే, ఏపీలో జగన్‌కు సేవ చేసిన మాజీ సర్కారు సలహాదారును ఎడిటర్‌గా తెచ్చిపెట్టారని.. సదరు మంత్రితో మాట ముచ్చట్లన్నీ, సదరు మాజీ సలహాదారునివేనని వినిపిస్తున్న మరో ముచ్చట. సరే మజ్లిస్‌కు ఇత్తెమాద్ పత్రిక ఎప్పటినుంచో ఉన్నదే. ఇదీ స్థూలంగా ఉమ్మడి–విభజిత రాష్ట్రాల్లో మీడియా ప్రస్థానం.

వీటిలో ఈనాడు, ఆంధ్రజ్యోతి, ఆంధ్రభూమి, ఆంధ్రప్రభ, విశాలాంధ్ర, ప్రజాశక్తి ఉన్నంతవరకూ పెద్దగా పేచీలు రాలేదు. వామపక్షాలకు సంబంధించిన పత్రికలు తమ ప్రింటింగ్ ప్రెస్‌లకు గవర్నమెంటు పుస్తకాలు, ఇతర ఆర్డర్లు, సమాచారశాఖ నుంచి ప్రకటనలు మాత్రమే ఆశించేవి. ఆంధ్రభూమి–డెక్కన్ క్రానికల్ స్వతహాగా కాంగ్రెస్ మూలాలతో ప్రారంభమైనప్పటికీ, నిష్పక్షపాతంగానే వ్యవహరించేది.

ఇక గిరీష్ సంఘీ ఒక్కడే అప్పట్లో కాంగ్రెస్‌కు బహిరంగ మద్దతుదారైనప్పటికీ, ఆయన దానివల్ల రాజకీయంగా లబ్ధిపొందారు. వైఎస్ జమానాలో ప్రభుత్వం నుంచి లెక్కలేనన్ని భూములు పొందారు. కానీ ఎప్పుడైతే కాంగ్రెస్ పార్టీ అధికారి కంగా సాక్షి, టీఆర్ఎస్ నమస్తే తెలంగాణ ఆవిర్భవించాయో అప్పటినుంచే.. రేవంత్ ఇప్పుడు వేసిన 'నిజమైన జర్నలిస్టులు ఎవర'న్న పంచాయతీ మొదలయింది.

అయితే ఈనాడు–జ్యోతిది తొలి నుంచీ టీడీపీ అనుకూల వైఖరే కాబట్టి, కొత్తగా వచ్చిన సమస్యేమీ లేదు. అప్పటి కాంగ్రెస్ పాలకులపై అవి కూడా యుద్ధం చేశాయి. సహజంగా టీడీపీ అధికారంలోకి వచ్చిన ప్రతిసారీ, సమాచార శాఖ బడ్జెట్‌లో సింహభాగం ఆ రెండు పత్రికలకే సమర్పించుకున్న వైనం, ఆ రెండు పత్రికల జర్నలిస్టులకే పెద్దపీట వేస్తున్న నిజం రహస్యేమీ కాదు. దానికి కులం ఒక కారణమైతే, ప్రతిపక్షంలో ఉండ గా తన కోసం పనిచేసిన కృతజ్ఞత మరో కారణం కావచ్చు. ఆ సంప్రదాయం ఇంకా విజయవంతంగా కొనసాగుతోందనేది నిష్ఠుర నిజం. ఆ పార్టీ కోణంలో అది సరైనదే కావచ్చు.

అయితే ఆ రెండు పత్రికలూ స్వతహాగా టీడీపీ స్థాపించిన పత్రికలు కావు. ఆ పార్టీ కళ్లు తెరవకముందే పుట్టిన పత్రికలు. ఆంధ్రజ్యోతిని వెలిగించింది కూడా కాంగ్రెస్ పార్టీనే. విచిత్రంగా ఈ రెండు పత్రికలు ఇప్పటికీ.. టీడీపీ అధినేత అయిన సీఎంను మినహాయించి, మిగిలిన మంత్రులు–అధికార వ్యవస్థపై వ్యతిరేక కథనాలు రాస్తుంటాయి. మరి పాఠకులు, సర్క్యులేషన్, మార్కెటింగ్ కూడా ముఖ్యం కదా? అదొక వ్యూహం అనుకోండి.

సాక్షి, నమస్తే తెలంగాణ కళ్లు తెరిచిన తర్వాత, రేవంత్ వేసిన నిజమైన జర్నలిస్టులెవరన్న ప్రశ్న తెరపైకి వచ్చింది. ఎందుకంటే తమ రాజకీయ ప్రత్యర్థులకు వ్యతిరేకంగా ప్రారంభించిన ఆ మీడియా సంస్థల రాజకీయ లక్ష్యాన్ని నెరవేర్చే బాధ్యత.. సహజంగా ఆ మీడియా సంస్థల్లో జర్నలిస్టులదే. ఆ క్రమంలో తమ ప్రత్యర్థి పార్టీలపై వ్యతిరేక కథనాలు రాయడం, ప్రెస్‌మీట్లలో వ్యతిరేక ప్రశ్నలు అడగటమనే సంప్రదాయం ప్రారంభమయింది.

దానితో ఆయా రాజకీయ పార్టీలు ఫలానా మీడియాను బహిష్కరిస్తున్నాం అని ప్రకటించే పరిస్థితి వచ్చింది. రేవంత్‌రెడ్డి టీడీపీలో ఉన్నప్పుడే ఈ సంప్రదాయం మొదలయిన విషయం మర్చిపోకూడదు. తర్వాత తమకు వ్యతిరేకంగా రాసే మీడియాకు.. పాలకులు ప్రకటనలు నిలిపివేసే చెడు సంప్రదాయం వైఎస్ నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి మొదలయితే, దానిని అన్ని ప్రభుత్వాలు అనుసరిస్తున్నాయి.

అయితే ఇందులో జర్నలిస్టులు నిమిత్తమాత్రులన్న విషయం పాలకులకూ తెలుసు. కానీ వారిపైనే అక్కసు అన్యాయం. రాజకీయ నేతలు పార్టీలు మారినప్పుడల్లా విధేయుతలు మారు స్తునట్లు.. జర్నలిస్టులు కూడా మీడియా సంస్థలు మారిన, తర్వాత విధేయతలు మార్చుకుంటున్న పరిస్థితిని కొట్టివేయలేం. ఎందుకంటే అది వారికి జీవనభృతి కాబట్టి. ఈ క్రమంలో వారు రాసే రాతలకు సహజంగా విశ్వసనీయత ఉండకపోవచ్చు.



ఆ క్రమంలో వారి రాతలకు ఆగ్రహించే వర్గాలు జర్నలిస్టులపై దాడి చేస్తే అప్పుడు జర్నలిస్టుపై దాడి అంటారా? లేక ఫలానా పార్టీ జర్నలిస్టు అనాలా? ఆ పార్టీ తరపున నడిపే పేపరు కాబట్టి, అందులో పనిచేసే రిపోర్టరుపై దాడి జరిగినప్పుడు తెరపైకి వచ్చే సందేహాలే ఇవి. దీనిని నేరుగా చెప్పేందుకు రేవంత్ మొహమాటపడినప్పటికీ, అసలు సందేహం.. రేవంత్ కవి హృదయం కూడా అదే.

నిజమే. ఉమ్మడి రాష్ట్రంలో విద్యుత్ ఉద్యమం ఉధృతంగా జరిగిన రోజుల్లో, వామపక్షాలు క్రియాశీల పాత్ర పోషించాయి. ఆ సందర్భంలో వాటి అనుబంధ సంస్థలు, ముఖ్యంగా విద్యార్థి సంస్థల నేతలు అరెస్టయ్యారు. అందులో ఎస్ఎఫ్ఐ, ఏఎస్ఎఫ్ఐ, ఈవైఎఫ్ఐ సంఘాల నేతలు కూడా ఉండేవారు. ఆ సందర్భంలో జర్నలిస్టులను అరెస్టు చేయడం అన్యాయమంటూ, జిల్లా జర్నలిస్టు సంఘాలు గోల పెట్టేవి.

తీరా ఆరా తీస్తే.. అరెస్టయిన ఆ విద్యార్థి సంఘ నేతల్లో కొందరు విశాలాంధ్ర, ప్రజాశక్తి అక్రెడిటేషన్ ఉన్న జర్నలిస్టులని తేలింది. మరి వారిని జర్నలిస్టులనాలా? విద్యార్థి సంఘ నేతల నాలా? ఇప్పటికీ అదొక సందేహం. వామపక్షాలు తమ ఫుల్‌టై మర్లకు, జర్నలిస్టులకిచ్చే అక్రెడిటేషన్ కార్డులు తీసుకుంటారు. వాటిని ప్రభుత్వం ఎలా ఇస్తుందన్నది ప్రశ్న.

ఇంకొంచెం లోతుల్లోకి వెళితే.. ఒక పార్టీ అధికారంలో ఉండగా, ఆ పార్టీతో అంటకాగి ప్రెస్‌అకాడెమీ చైర్మను, ప్రభుత్వ సలహాదారు, ఆర్టీఐ పదవులు పొంది.. అధికారం పోయిన తర్వాత మళ్లీ పాతవృత్తిలోకి వచ్చిన వారిని జర్నలిస్టులంటారా? జనరలిస్టులంటారా? ఒక పార్టీతో బహిరంగంగా అంటకాగి, ఆ పార్టీ ప్రభుత్వం ఇచ్చే పదవులు తీసుకునే వారు పార్టీ నేతలవుతారే తప్ప జర్నలిస్టులెట్లవుతారన్నది పాత్రికేయ సమాజం సందేహం. దీనిని అనుభవజ్ఞుడైన తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ ఒక్కరే నిర్వంచగలరన్నది వారి నమ్మిక.

అసలైన జర్నలిస్టు ఎవరన్న రేవంత్ ధర్మసందేహం నేపథ్యంలో.. అక్రెడిటేషన్ ముచ్చట వచ్చింది కాబట్టి, కాసేపు దాని గురించి ముచ్చటించుకుందాం. ఇరవై ఏళ్ల క్రితం సమాచారశాఖ కంట్రిబ్యూటర్లకు జిల్లా స్థాయిలో, స్టాఫ్ రిపోర్టర్లు–ఫ్రీలాన్స్ జర్నలిస్టులకు రాష్ట్ర స్థాయి అక్రెడిటేషన్లు ఇచ్చేవి.దానికి మీడియా సంస్థ అధీకృత లేఖ ఉంటే సరిపోయేది. అప్పటివరకూ ఎలాంటి సమస్యలూ లేవు. కంట్రిబ్యూటర్లు, స్టాఫ్ రిపోర్టర్లకు యాడ్ల టార్గెట్లూ లేవు.

కానీ ఎప్పుడైతే జర్నలిస్టు సంఘాలు జిల్లా స్థాయిలో కలెక్టర్లతో మాట్లాడి, యూనియన్ల కోటా కింద సిఫార్సు చేసే సంప్రదాయం ప్రారంభమయిందో, అప్పటినుంచే సమస్యలు ప్రారంభమ య్యాయి. ఈ క్రమంలో యూనియన్ల మధ్య పోటీ పెరిగి, ఎక్కువ అక్రెడిటేషన్లు తీసుకోవడం ప్రతిష్ఠగా మారింది.

అప్పట్లో ఈనాడు మినహా చాలాకాలం క్రితం వరకూ, మీడియా సంస్థలు నేరుగా కంట్రిబ్యూటర్లకూ అక్రెడిటేషన్ లేఖలు ఇచ్చేవి. ఆ తర్వాత కొత్తగా వచ్చిన పత్రికలు– చానెళ్లూ దానిని అమ్మకానికి పెట్టే సంస్కృతి మొదలయింది. నియోజకవర్గానికి ఇంత కడితే కంట్రిబ్యూటర్ కార్డు, జిల్లాకు ఇంత వసూలు చేస్తే జిల్లా అక్రెడిటేషన్ కార్డుల వేలం జర్నలిజం విలువలకు పాతరేసింది. ఆ తర్వాత ఏకంగా జిల్లాలనే వేలం వేసి, ఎవరు ఎంత ఎక్కువ ఇస్తే వారికి జిల్లాలు రాసిచ్చే దుష్ట సంప్రదాయం మొదలయి, ఆ వ్యవస్థ ఇప్పటికీ విజయవంతంగా నడుస్తోంది.

వేలంలో ఎక్కువ రేటు పెట్టి కొన్న వాడు, దానిని రికవరీ చేసుకునేందుకు నియోజకవర్గాల రిపోర్టర్ల పోస్టులను వేలం వేసే సంస్కృతి కొనసాగుతోంది. ఇక్కడే రౌడీషీటర్లు, బ్లాక్‌మెయిలర్లు, కులసంఘాల నేతలు రిపోర్టర్ల అవతారమెత్తుతున్నారు. నిజం చెప్పాలంటే ఇప్పటికీ చాలా వరకూ చిన్న, మధ్య తరహా పత్రికలు వీరిపైనే బతుకుతున్నాయి.

ఈ బాపతు పత్రికలు నడిపే యజమానులకు.. హైదరాబాద్‌లో పనిచేసే స్టాఫ్‌రిపోర్టర్లు, డెస్కు వారికి తప్ప మిగిలిన వారెవరికీ జీతాలిచ్చే అవసరం లేదు. డబ్బులు కట్టిన ఫ్రాంచైజర్‌కే వందో, రెండు వందల కాపీలో పంపిస్తారు. వీటికి సొంతంగా ప్రింటింగ్ ప్రెస్సులు కూడా ఉండటం మరో విశేషం.

అంతేనా? వందలకాపీలు ప్రింట్ చేసే ఈ బాపతు పత్రికా యజమానులకు, ప్రభుత్వ భూసేకరణ ప్రకటనలు వరం. సర్క్యులేషన్ ఎంతన్నది పక్కనపెట్టి, ఎవరు ఎక్కువ కమిషన్ ఇస్తే వారికే భూసేకరణ ప్రకటనలిస్తున్న అధికారుల అవినీతితోనే, చాలా పత్రికలు బతికేస్తున్నాయి. అసలు భూసేకరణ ప్రకటనలపైనే బతికే చిన్నా చితకా పత్రికలు వందలకు పైమాటే. దీనికి ఇప్పటికీ అడ్డుకట్ట వేసే దిక్కులేదు.

జర్నలిస్టు కార్డుతో దందాలు చేసుకోవచ్చని కొందరు, అక్రెడిటేషన్ కార్డుంటే ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు వస్తాయన్న ఆశతో మరికొందరు, యాజమాన్యాల టార్గెట్ల ఉచ్చులో పడుతున్న విషాదం కొనసాగుతోంది. ఇక ప్రతి ఏటా ముద్రించే క్యాలెండర్లకు యాడ్ల టార్గెట్ల అరిగోస మరో ఛండాలం.

ఈ 'కార్డుల బలహీనత'ను గ్రహించిన చిన్న–మధ్య తరహా మీడియా యాజమాన్యాలు.. డబ్బులిస్తే చాలు. దావూద్ ఇబ్రహీం లాంటి వాళ్లకూ అక్రెడిటేషన్ సిఫార్సు చేస్తున్న దారుణ పరిస్థితి ఉందన్నది మనం మనుషులం అన్నంత నిజం. తెలుగు రాష్ట్రాల్లో దాదాపు 60 శాతం శాతం మంది కంట్రిబ్యూటర్లు, 40 శాతం మంది స్టాఫ్‌రిపోర్టర్ల కార్డులతో కేసులున్న రౌడీషీటర్లు, జైళ్లకు వెళ్లివచ్చిన బాపతు, కులసంఘాల నేతలు.. అక్రెడిటేషన్ల కార్డులతో జర్నలిస్టులుగా చలామణి అవుతున్నారన్నది బహిరంగ రహస్యం. మరిని వారిని కూడా జర్నలిస్టులని పిలవాలా? లేదా? అన్నది జర్నలిస్టు వీర విప్లవ సంఘ నేతలే సెలవివ్వాలి.

ఒక్క హైదరాబాద్‌లోనే పెద్ద పత్రికలు–చానెళ్లు, చిన్న, మధ్య తరహా పేపర్లతో పాటు, వాట్సాప్ పత్రికలు, రేవంత్‌రెడ్డి చెప్పిన యూట్యూబ్ చానెళ్లు పుట్టగొడుగుల్లా పుట్టుకువస్తున్నాయి. వీటిలో పనిచేసే కంట్రిబ్యూటర్లకు వేతనాలు ఉండవు కాబట్టి, వారికి వారి పరిధిలో బిల్డింగులు నిర్మించే బిల్డరే ఆదాయవనరు. ఇక లోకల్ పోలీసుస్టేషన్లలో చిన్న చిన్న సెటిల్‌మెంట్లే వీరి జీవనాధారం. వీరిలో ఎక్కువమంది పేదలే మరి.

మీడియాలో ఎడిటర్, బ్యూరోచీఫ్ స్థాయిలో పనిచేసే వారు సైతం.. ఇళ్లు కట్టుకునే సందర్భాల్లో , ఈ తరహా కంట్రిబ్యూటర్ల బెదిరింపులకు గురైన వారేనంటే నోరెళ్లబెట్టక తప్పదు. ఈ మధ్య కాలంలోనే జర్నలిస్టు పేరుతో ఇలాంటి బ్లాక్‌మెయిల్ చేసే వారిపై హైదరాబాద్ పోలీసులు కేసులు, రౌడీషీట్లు ఓపెన్ చేసే విధానం మొదలయింది. ఇది చాలా ఆలస్యంగా మొదలైన ప్రక్రియ.

అసలు హైదరాబాద్‌లో హైడ్రాకు, ఈ తరహా కేసులు కూడా అప్పగిస్తే, జర్నలిస్టుల ముసుగులో చేస్తున్న బ్లాక్‌మెయిలింగు సగం తగ్గిపోతుందన్నది బాధితుల సూచన. భూములు, భవన నిర్మాణాలు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లోనే ఈ దందాలు ఎక్కువ. ఒక్క హైదరాబాద్‌లోనే కాదు. తెలుగు రాష్ట్రాల్లోని చాలా పట్టణాల్లోనూ ఇదే దుస్థితి. మరి వీరినీ జర్నలిస్టులంటారా? జనరలిస్టులంటారా? అన్నది రేవంత్‌రెడ్డి సందేహం కావచ్చు.

ఒకప్పుడు కంట్రిబ్యూటర్లకు యాజమాన్యాలు సెంటీమీటరుకు ఇంత చొప్పున.. లైన్ అకౌంట్ కొలమానంతో గౌరవ వేతనం మాదిరి ఇచ్చేవి. ఇప్పటికీ ఈనాడు, ఆంధ్రజ్యోతి, సాక్షి వంటి పెద్ద పత్రికలు, ఈటీవీ, టీవీ9, ఎన్‌టీవీ, టీవీ5 వంటి పెద్ద చానెళ్లు మాత్రమే.. పట్టణాల్లో కంట్రిబ్యూటర్లకు వారి పనికి తగ్గ పారి తోషికం ఇస్తున్నాయి. జిల్లా స్టాఫ్ రిపోర్టర్లకు జీతాలిస్తున్నాయి.

ఇక మిగిలిన పత్రిలు–చానెళ్లలో పనిచేసే జర్నలిస్టులు.. యాడ్స్ తీసుకుని, ఆ కమిషన్లతోనే బతికేస్తున్న విధానం కొన్నేళ్ల నుంచి విజయవంతంగా కొనసాగుతోంది. దానితో సహజంగానే వారు తాము బతుకుతూ, సంస్థను బతికించేందుకు అడ్డదార్లు–బ్లాక్‌మెయిలింగులకూ పాల్పడుతున్నారన్నది నిష్ఠుర నిజం. దీనితో ఫలానా పత్రిక, ఫలానా చానెల్ రిపోర్టర్లకు జీతాలివ్వడం లేదన్న విషయం యాడ్లు ఇచ్చే రాజకీయ నేతలకూ అర్థమయేందుకు కారణమయింది.

జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్నామని ప్రచారం చేసుకునే సంఘాలు.. జిల్లాల్లో పనిచేసే కంట్రిబ్యూటర్లకు



కనీసం లైన్‌అకౌంట్లను కూడా, మీడియా సంస్థల నుంచి ఎందుకు ఇప్పించలేకపోతున్నాయి? హక్కుల కోసం ప్రభుత్వాలపై పోరాడే యూనియన్లు, మీడియా సంస్థల్లో పనిచేసే వారికి కనీస వేతనాల కోసం ఎందుకు పోరాడవు? నిజానికి ముందు న్యాయం చేయాల్సింది పనిచేసే సంస్థల్లోనే కదా?

విధి నిర్వహణలో చనిపోయిన జర్నలిస్టుల కుటుంబాలకు ప్రెస్ అకాడమీల నుంచో, ప్రభుత్వం నుంచో నష్టపరిహారం కోసం పోరాడే యూనియన్లు.. ఆయా సంస్థల నుంచి పరిహారం ఇప్పించేందుకు యాజమన్యాలపై ఎందుకు పోరాడవు? డెస్కు, రిపోర్టింగ్‌లో పనిచేసే ఉద్యోగులకు పీఎఫ్ చెల్లించాలని ఎందుకు ఉద్యమించవు? అసలు ఈ వ్యవహారాలతో ప్రభుత్వాలకు ఏం సంబంధం? జర్నలిస్టులకు ఆయా సంస్థలే సాయం చేయాలి తప్ప, ప్రభుత్వాలు ఎందుకు సాయం చేయాలని ప్రశ్నించేవారూ లేకపోలేదు. రేవంత్ మాదిరిగా ఎవరి ప్రశ్న వారికి రైటే మరి.

తోటి జర్నలిస్టుల నుంచి చందాలు సేకరించి, ఆరోజు అంత్యక్రియలు జరిపిస్తున్న ఘటనలు కోకొల్లలు. వీరిలో పేరు గొప్ప పత్రికల్లో పనిచేసే వారూ ఉండటం విషాదం. ఆ సందర్భాల్లో ఓ పూలమాలతో వచ్చి నివాళులర్పించి, దానిని పేపర్లలో వేయించుకునే జర్నలిస్టు నేతల సంఖ్యకూ తక్కువ లేదు. ఆవిధంగా విధి నిర్వహణలో మృతి చెందిన జర్నలిస్టులకు పరిహారం మాట అటుంచి, కనీసం పనిచేసిన ఆ నెల జీతం కూడా ఎగ్గొట్టే సంస్థలకు లెక్కేలేదు.

అందుకే రేవంత్ ప్రశ్న భేతాళుడికంటే పెద్దదని చెప్పింది. మరి ఇప్పుడు ఆ పదానికి నిర్వచనం ఇచ్చేదెవరు? ఫలానా వాడు నిజమైన జర్నలిస్టు అని సర్టిఫై చేసేదెవరు? అసలు జర్నలిస్టులెవరు.. జనరిలిస్టులెవరని తేల్చేదెవరు? యాడ్ల టార్గెట్లు పెట్టి అక్రెడిటేషన్లు సిఫార్సు చేసే యాజమాన్యాలా? వారి లేఖలను అమలుచేసే సమాచార శాఖ అధికారులా? ఫలానా వారికి కార్డులివ్వమని సిఫార్సు చేసే జర్నలిస్టు యూనియన్లా? ప్రెస్ అకాడెమీనా?.. అసలు ఈ ప్రశ్న వేసిన రేవంత్‌రెడ్డి సర్కారు వీటిలో ఏ ప్రాతిపదిక నిజమైన జర్నలిస్టును గుర్తిస్తుంది?

అసలు రేవంత్‌రెడ్డి నిజమైన జర్నలిస్టులు ఎవరన్న ప్రశ్న సభాముఖంగా సంధించకుండా.. వివిధ పార్టీ పాలకుల జమానాలో ప్రెస్ అకాడమీ చైర్మన్లు, సర్కారీ సలహాదారులు, ఆర్టీఐ కమిషనర్లుగా తరించి.. మళ్లీ జర్నలిస్టుల అవతారమెత్తిన జర్నలిస్టు విప్లవనేతలను అడిగితే సరి.

అన్నట్లు.. రేవంత్ చెప్పిన ఆ ట్యూబు.. ఈ ట్యూబుల పేరుతో మెడలో కార్డులేసుకుని తిరిగే వాళ్లు.. ఈ మధ్య చట్టసభల్లో కూడా కాలుపెట్టారు. వారికి ఆయన పార్టీనే ఎమ్మెల్సీ టికెట్ కూడా ఇచ్చినట్లుంది. అలాంటి వారిని అడిగినా రేవంత్ సందేహానికి సమాధానం దొరుకుతుంది. అసలు గత ఎన్నికల్లో టీఆర్ఎస్‌ను బద్నామ్ చేసి, కాంగ్రెస్‌ను గెలిపించింది కూడా ఆ ట్యూబు, యూ ట్యూబు చానెళ్లే.

జనం గుండె చప్పుడు
# మహానాడు
4
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖గురువారం 12, సెప్టెంబర్ 2024‖

## శిక్షణ పూర్తి చేసుకున్న ఎస్సైలకు హరీష్ రావు శుభాకాంక్షలు

హైదరాబాద్,మహానాడు:

కేసీఆర్ ప్రభుత్వంలో నిర్వహించిన రిక్రూట్మెంట్ లో ఎంపికై, శిక్షణ పూర్తి చేసుకొని విధుల్లో చేరుతున్న 547 మంది సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసులకు శుభాకాంక్షలు.ఎంతో శ్రమించి, ఎన్నో కష్టాలు దాటి గౌరవ ప్రదమైన పోలీసు ఉద్యోగంలో చేరుతుండటం మీతో పాటు మీ కుటుంబ సభ్యులకు నిజమైన పండుగ రోజు.

విధి నిర్వహణలో నీతి, నిజాయతీగా వ్యవహరించి, శాంతి భద్రతలు కాపాడటంలో నిర్విరామ కృషి చేయాలని కోరుతున్నాను.వ్యక్తిగత, వృత్తిపరమైన జీవితంలో మరింత ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షిస్తున్నాను.

2022 ఏప్రిల్‌లో 17వేల పోలీసు ఉద్యోగాలను భర్తీ చేసేందుకు నాటి కేసీఆర్ ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇందులో ఎస్సై



పోస్టులు 587. గతేడాది ఆగస్టులోనే ఈ పరీక్షల తుది ఫలితాలు రాగా, అదే ఏడాది సెప్టెంబర్‌లో ఎస్సై అభ్యర్థులకు శిక్షణ మొదలైంది. ప్రస్తుతం వారు శిక్షణ ముగించుకొని విధుల్లో చేరబోతుండటంతో తెలంగాణ పోలీసు వ్యవస్థ మరింత పటిష్ఠం కానున్నదిద.

## చిన్నారులను కుక్కలపాలు చేస్తారా?

- కుక్క కాట్లకు చిన్నారులు బలవుతున్నా ప్రభుత్వం మొద్దు నిద్ర వీడడం లేదు
- మాజీ మంత్రి హరీష్ రావు ఆగ్రహం

హైదరాబాద్,మహానాడు:

"పసికందును పీక్కుతున్న కుక్కలు.." ఈ వార్త చూశాక నా మనసు కలచివేసింది. ఇంత హృదయ విదారక విషాద ఘటనలు జరుగుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వానికి చీమకుట్టినట్టు లేకపోవడం దుర్మార్గం. కుక్క కాట్లకు రాష్ట్రంలో చిన్నారులు బలవడం దురదృష్టకరం.

కుక్కలు పీక్కు తినడం, కుక్కకాటుకు మరణాలు అనే వార్తలు రాష్ట్రంలో సర్వసాధారణంగా మారిపోయాయి. రాష్ట్రంలో కుక్క కాట్లు పెరిగిపోతున్నాయని ముందు నుంచి హెచ్చరించినప్పటికి ప్రభుత్వం పట్టించుకోలేదు.

ప్రభుత్వ నిర్లక్ష్యానికి ఈ ఏడాది రాష్ట్రంలో 60 వేలకు పైగా కుక్క కాట్లు నమోదయ్యాయి. పదుల సంఖ్యలో ప్రాణాలు కోల్పోయారు. ఎన్నో కుటుంబాల్లో విషాదం నిండింది.

నియంత్రణ పక్కన బెడితే, కనీసం యాంటీ రేబిస్ ఇంజక్షన్లను ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉంచడంలో ప్రభుత్వం తీవ్రంగా విఫలమైంది.గ్రామాల్లో, పట్టణాల్లో పారిశుధ్య నిర్వహణ పడకేసింది. చెత్తా చెదారం పేరుకుపోయి వీధికుక్కల బెడద విపరీతంగా పెరిగిపోయింది.

మున్సిపాలిటీలో పురపాలక శాఖ వైఫల్యం వల్ల వీధి కుక్కల నియంత్రణ లేక మనుషుల ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయి. రాష్ట్రంలో 20 లక్షలకు పైగా వీధి కుక్కలు ఉంటే, అందులో 10 లక్షలకు పైగా కుక్కలు జిహెచ్ఎంసి పరిధిలోనే ఉన్నాయంటే వీధి కుక్కల నియంత్రణలలో ప్రభుత్వ యంత్రాంగ వైఫల్యం స్పష్టంగా కనిపిస్తుంది.

రాష్ట్రంలో కుక్కల బెడద విపరీతంగా పెరిగిపోయినా, వాటి సంతాన నియంత్రణ ఆపరేషన్లకు (స్టెరిలైజేషన్) ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడం శోచనీయం.కుక్క కాటుకు ప్రజలు ప్రాణాలు కోల్పోవడంపై హైకోర్టు తీవ్రంగా స్పందించి మందలించినా కూడా రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర వీడడం లేదు.

రాష్ట్రంలో కుక్కకాట్ల నివారణకు ప్రత్యేక కార్యచరణ చేపట్టాలని హైకోర్టు సూచించినా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు ఎలాంటి కార్యచరణ ప్రకటించలేదు. దేశంలో కుక్కకాటుల నివారణకు ఇతర రాష్ట్రాల్లో అనుసరిస్తున్న పద్ధతులను కార్యాచరణను రాష్ట్ర ప్రభుత్వం అధ్యయనం చేసి అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం.

గత మూడు సంవత్సరాలుగా ఒక కుక్క కాటు మరణం సంభవించని గోవా లాంటి రాష్ట్రాల నియంత్రణ పద్ధతులను అధ్యయనం చేయాలి. అదేవిధంగా గతంలో హర్యానా, పంజాబ్ హైకోర్టుల తీర్పును దృష్టిలో పెట్టుకొని కుక్క కాటుకు మరణించిన వారికి ఐదు లక్షల ఎక్స్ గ్రేషియా, గాయపడిన వారికి 50 వేల రూపాయల ఎక్స్ గ్రేసియా ను అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.

ప్రభుత్వ ఆస్పత్రుల్లో కుక్కకాటు బాధితులకు తక్షణ వైద్యం అందేలా చూడాలి. యాంటీ రేబీస్ ఇంజక్షన్లు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో, ఆసుపత్రుల్లో అందుబాటులో ఉంచాలి. హైకోర్టు సూచన మేరకు రాష్ట్రం లో వీధి కుక్కల నియంత్రణకు కమిటీలు ఏర్పాటు చేయాలి. వీధి కుక్కల సంఖ్య పెరగకుండా గ్రామాల్లో, పట్టణాల్లో క్రమం తప్పకుండా స్టెరిలైజేషన్ చెయ్యాలి.

## డబ్బుల కోసం గంజాయి సాగును
# చట్టబద్ధం చేస్తారేమో?

- హిమాచల్ మోడల్‌ను తెస్తారా?
- ఉద్యోగులకు పీఆర్సీ లేదు, డీఏ లేదు
- మీరు వేసిన ఒక్క కొత్త రోడ్డు చూపెట్టు.
- ఒక్క ప్రాజెక్టు కూడా కట్టలేదు. మరి అప్పు దేనికోసం తెచ్చారు?
- బీఆర్ ఎస్ నేత డా.కేతిరెడ్డి వాసుదేవరెడ్డి

హైదరాబాద్,మహానాడు:

హిమాచల్‌లో కాంగ్రెస్ అధికారంలో ఉంది. అక్కడ నిధుల కోసం గంజాయి సాగును చట్టబద్ధం చేసే చట్టం తెచ్చారు. తెలంగాణలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం డబ్బుల కోసం హిమాచల్ మోడల్ ను అమలు చేస్తుందా అనే అనుమానాలు కలుగుతున్నాయి.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 9 నెలలు అవుతోంది. ఒక్క కొత్త స్కీమ్ పెట్టలేదు.9 నెలల కాలంలో 75 వేల కోట్ల అప్పు తెచ్చారు.తెచ్చిన అప్పును ఏ స్కీంకు పెట్టారు? ఒక్క ప్రాజెక్టు కూడా కట్టలేదు. మరి అప్పు దేనికోసం తెచ్చారు? బీఆర్ఎస్ పార్టీ ముందు నుండే చెప్తోంది. కాంగ్రెస్‌వి. అలవి కానీ హామీలు అని నిజంగానే వాళ్లు ఇచ్చిన హామీలు చేస్తే అమలు చేస్తే ఇంకా ఎన్ని అప్పులు తేవాల్సి ఉంటుంది? కేసీఆర్ హయంలో ఓ సెక్రటేరియట్ ,కమాండ్ కంట్రోల్ సెంటర్ ,యాదాద్రి పునర్నిర్మాణం లాంటివి కండ్ల ముందు కనిపిస్తున్నాయి కేసీఆర్ తెచ్చిన అప్పులను ఆస్తులను పెంపొందించేందుకు వాడారు.

మీరు తెచ్చిన అప్పులపై శ్వేత పత్రం విడుదల చేయాలి. గత ప్రభుత్వం అప్పులు అప్పులు అంటున్నారు. మరి మా ప్రభుత్వం అప్పులు తెచ్చి ఎన్నో అద్భుతాలు



సృష్టించింది. ఆనాడు ఆస్తులు పెంచి అందరికి పంచాం. మీరు ఒక్క స్కీం లేదు కానీ, పదుల సంఖ్యలో స్కామ్ లు అయ్యాయి. రుణమాఫీ కోసం అప్పు చేశాం అంటున్నారు. రుణమాఫీ ఎవరికి అయింది? ఎంతమందికి అయింది? శ్వేతపత్రం విడుదల చేయాలి.

రైతు భరోసా ఎగ్గొట్టి రుణమాఫీ తూ..తూ.. మంత్రంగా చేశారు. దానికి సవాలక్ష కొర్రీలు పెట్టారు. రైతులు అరిగోస పడుతున్నారు. మొన్నటికి మొన్న ఒక రైతు సురేందర్ రెడ్డి ఆత్మహత్య చేసుకున్నారు. ఇవాళ ప్రభుత్వం ఉద్యోగులకు పీఆర్సీ లేదు, డీఏ లేదు.మరి అప్పులు ఎవరి కోసం చేశారు.? మీరు కట్టిన ఒక్క బిల్డింగ్ చూపెట్టండి. మీరు వేసిన ఒక్క కొత్త రోడ్డు చూపెట్టు.

బిఆర్ఎస్ పార్టీ అప్పులు చేసి ఆస్తులు సృష్టించింది. తెచ్చిన అప్పులు మూలధన పెట్టుబడిగా పెట్టింది. కాంగ్రెస్ ప్రభుత్వం డిసెంబర్ లో అప్పుల పై శ్వేత పత్రం విడుదలలో 4 రకాల అప్పులను చూపించారు. అందులో రెండు రకాల అప్పులను, ప్రభుత్వం చెల్లించాల్సిన అవసరం లేదని శ్వేతపత్రంలో స్పష్టం చేశారు.

ప్రభుత్వం కట్టాల్సిన అవసరం లేని అప్పులు రు.1,54,876. వారస్వంతంగా వచ్చిన అప్పులు రు.72,658. తెలంగాణ ఏర్పడ్డాక ముందు spv (స్పెషల్ పర్పస్ వెహికల్స్) ద్వారా చేసిన అప్పులు 11,609 కోట్లు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మూడు నెలల అప్పును కూడా శ్వేత పత్రంలో జమ చేశారు. అది రు.6115 కోట్లు.

తొమ్మిదిన్నర ఏళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పు కేవలం రూ. 4,26,499 కోట్లు. కేంద్ర ప్రభుత్వం ఉదయ్ స్కీమ్ తీసుకొచ్చి డిస్కమ్ అప్పులను రాష్ట్ర ప్రభుత్వం టేకోవర్ చేయాలని చట్టం చేయడం వలన. రు.41,159 కోట్లు.మొత్తం రు.3,85,340 కోట్లు.

బిఆర్ఎస్ పాలనలో అభివృద్ధి .మూలధన పెట్టుబడి సంక్షేమం కోసం చేసిన అప్పు. ఇందులో అప్పు చేసి పప్పు అన్నం తినలే. చేసిన ప్రతి రూపాయికి వెయ్యి రూపాయలని కూడబెట్టినము.

అవి మన కళ్ళ ముందే కనబడుతున్నాయి. పాలన చేత కాక అప్పుల పేరు చెప్పి తెలంగాణ సమాజాన్ని ఇంకెన్ని రోజులు మోసం చేస్తారు.

అప్పులపై ఆర్‌బిఐ విడుదల చేసిన రిపోర్టులో తెలంగాణ కింది నుండి ఆరవ స్థానంలో ఉంది. మన కన్నా 22 రాష్ట్రాలు అప్పులలో ముందు ఉన్నాయి. అప్పులలో మొదటిరాష్ట్రం తమిళనాడు. బీజేపీ పాలిత రాష్ట్రాలు యూపీ, మహారాష్ట్ర కూడా అప్పుల్లో ఉన్నాయి.

## వరద బాధితులకు చింతమనేని చారిటబుల్ ట్రస్ట్ అండ

- వరద బాధితుల సహాయార్థం రూ.4 లక్షల రూపాయల విరాళాన్ని చంద్రబాబుకు అందచేసిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్

పెదవేగి,మహానాడు:

ఆపదలో ఉన్నవారు ఎవరైనా సరే వారికి అండగా నిలబడటం చింతమనేని నైజం అని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మరోసారి నిరూపించారు. ఇటీవల జరిగిన వరదల వల్ల ముంపుకు గురైన ప్రజలను ఆదుకునేందుకు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తన చింతమనేని చారిటబుల్ ట్రస్ట్ తరఫున నాలుగు లక్షల రూపాయల విరాళాన్ని సీఎం సహాయ నిధికి అందించారు.

ఏలూరులో వరద పరిస్థితిపై సమీక్షించానికి విచ్చే సిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు 4 లక్షల రూపాయల చెక్కును చింతమనేని ప్రభాకర్ స్వయంగా అందజేశారు.



అదేవిధంగా ఇటీవల దెందులూరు మండలం కొవ్వలి గ్రామానికి చెందిన గ్రామ మహిళల బృందం రాజధాని అమరావతి నిర్మాణం కోసం గ్రామంలో సేకరించిన సుమారు 5 లక్షల రూపాయల విరాళాల డబ్బాను సైతం ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడుకు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ స్వయంగా అందజేశారు.

రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు గారి ఆశయాల సాధన కోసం దెందులూరు నియోజకవర్గ ప్రజలు ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు.

## ఏడు నెలలుగా ఆగిపోయిన
# జీతాలు విడుదల

- ఉప ముఖ్యమంత్రి పవన్ దృష్టికి రాగానే సమస్య తక్షణ పరిష్కారం
- రూ.30 కోట్లు వేతన బకాయిలు విడుదల
- సత్యసాయి వాటర్ సప్లై స్కీంలో 536 మంది కార్మికుల సమస్యకు పరిష్కారం

అనంతపురం,మహానాడు:

ఉమ్మడి అనంతపురం జిల్లాలో శ్రీ సత్యసాయి వాటర్ సప్లై ప్రాజెక్టు బోర్డు ద్వారా గ్రామీణ ప్రాంతాలకు తాగునీరు అందించే పథకం సాగుతోంది. ఇందులో పని చేసే 536 మంది కార్మికులకు 7 నెలలుగా జీతాలు అందటం లేదు. 536 మంది కార్మికుల సమస్య రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి రాగానే పరిష్కారం లభించింది.

రెండు రోజులుగా సమ్మె చేస్తున్నారు. ఇందులో పని చేస్తున్న 536 మంది కార్మికుల ఏడు నెలల జీతాలు బకాయిలు చెల్లింపుపై పవన్ కళ్యాణ్ ఆర్థిక శాఖ అధికారులతో మాట్లాడారు. బకాయిలకి సంబంధించి రూ.30 కోట్లు బడ్జెట్ రిలీజ్ ఇవ్వాలని స్పష్టం చేశారు. ఈ మేరకు ఆర్థిక శాఖ కార్యదర్శి బి.ఆర్.ఓ ఇచ్చారు. ఇందుకు అనుగుణంగా పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి జీవో విడుదల చేశారు.

ఉమ్మడి అనంతపురం జిల్లాకు సంబంధించి 1341 గ్రామాల్లో, సుమారు 20 లక్షల జనాభాకు ఈ స్కీం ద్వారా తాగు నీరు అందుతోంది. ఈ స్కీం నిర్వహణకు ఉమ్మడి అనంతపురం జిల్లాలో పనిచేసే 536 మంది కార్మికులకు ఈ సంవత్సరం ఫిబ్రవరి నెల నుంచి వేతనాలు నిలిచిపోయాయి.

రూ.30 కోట్ల మేర పెండింగ్ వేతనాలు ఆగిపోయాయి. కార్మికులు విధులకి దూరంగా ఉన్నారు. పవన్ కళ్యాణ్ దృష్టికి రాగానే గ్రామీణ తాగునీటి సరఫరా శాఖ అధికారులను ఆరా తీశారు. ఆర్థికశాఖ అధికారులతో మాట్లాడారు. రూ.30 కోట్లను వేతనాల కోసం విడుదల చేసేందుకు ఆర్థికశాఖ ఆమోదం తెలిపింది.



కార్మికుల వేతన బకాయిల సమస్యపై సత్వరమే స్పందించిన ఆర్థిక, పంచాయతీరాజ్, ఆర్.డబ్ల్యూ.ఎస్. అధికారులకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అభినందనలు తెలిపారు. ప్రభుత్వ విభాగాలు సానుకూల దృక్పథంతో పని చేసేలా దిశానిర్దేశం చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ధన్యవాదాలు తెలిపారు.

# ఇది కేసీఆర్ ఘనత

- ప్రతి జిల్లాకు మెడికల్ కాలేజీ కలిగిన ఏకైక రాష్ట్రంగా తెలంగాణ
- తాజాగా 4 మెడికల్ కాలేజీలకు అనుమతి రావడంతో 34కు చేరిన ప్రభుత్వ మెడికల్ కాలేజీల సంఖ్య
- తెలంగాణ ఏర్పాటుకు ముందు రాష్ట్రంలో కేవలం 5 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు మాత్రమే
- 9 ఏళ్ల కేసీఆర్ పాలనలో ఏకంగా 29 మెడికల్ కాలేజీల ఏర్పాటు
- 2014 నాటికి 850 ప్రభుత్వ ఎంబీబీఎస్ సీట్లు, నేడు 4090 సీట్లు
- ఏటా పది వేల మందికి పైగా డాక్టర్లను తయారు చేసే రాష్ట్రంగా తెలంగాణ
- జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ ఉండాలన్న కేసీఆర్ కల సాకారం
- మెడికల్ కాలేజీల అనుమతులు లభించిన జిల్లాల ప్రజలకు శుభాకాంక్షలు
- మాజీ మంత్రి హరీష్ రావు

హైదరాబాద్,మహానాడు:

కేసీఆర్ మంజూరు చేసిన మరో 4 మెడికల్ కాలేజీలకు కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతులు లభించడం సంతోషించదగ్గ విషయం. యాదాద్రి, మెదక్, మహేశ్వరం, కుత్బుల్లాపూర్ సహా గత నెలలో మెడికల్ కాలేజీల అనుమతి పొందిన ములుగు, నర్సంపేట, గద్వాల్, నారాయణపేట్ ప్రాంత ప్రజలకు శుభాకాంక్షలు.

తాజా అనుమతులతో ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజి ఏర్పాటు చేయాలన్న కేసీఆర్ కల సాకారమైంది. ప్రతి జిల్లాకు మెడికల్ కాలేజీ ఉన్న ఏకైక రాష్ట్రంగా తెలంగాణ అవతరించింది. దేశంలోనే రికార్డ్ నెలకొల్పింది. ఈ ఏడాదికి సంబంధించి మొత్తం 8 మెడికల్ కాలేజీలు ఏర్పాటు కోసం గత కేసీఆర్ ప్రభుత్వం నిధులు, భూ కేటాయింపు, మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించిన అనుమతులు మంజూరు చేసింది.

అయితే కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల 8 కాలేజీలకు గాను కేవలం నాలుగు మెడికల్ కాలేజీలకు మాత్రమే గత నెల ఎన్ఎంసి నుండి అనుమతులు లభించాయి. నిబంధనల ప్రకారం మౌలిక వసతుల ఏర్పాటు, బోధనా సిబ్బంది నియామకంలో ప్రభుత్వం విఫలమైందని ఎన్ఎంసి అనుమతులు నిరాకరించింది.

జరిగిన తప్పును ఆలస్యంగా గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఎన్ఎంసి నిబంధనల మేరకు అన్ని మౌలిక వసతులు, బోధన సిబ్బందిని సమకూర్చుకుంటామని అనుమతి కోరుతూ కేంద్రానికి అప్పీల్ చేసింది. దీన్ని పరిశీలించిన కేంద్రం అప్పీల్ అంగీకరించి, 4 మెడికల్ కాలేజీలకు అనుమతులు ఇవ్వాలని ఎన్ఎంసికి మార్గనిర్దేశం చేసింది.

దీంతో ఒక్కో కాలేజీలో 50 ఎంబీబీఎస్ సీట్ల చొప్పున, మొత్తం నాలుగు కాలేజీల్లో 200 సీట్లు ఈ అకడమిక్ ఇయర్ కు అందుబాటులోకి రానున్నాయి. కొత్త సీట్లతో కలుపుకొని తెలంగాణలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లోనే మొత్తం సీట్ల సంఖ్య 4,090 కు చేరుకుంది.

తెలంగాణ ఏర్పాటుకు ముందు రాష్ట్రంలో కేవలం 850 ప్రభుత్వ మెడికల్ సీట్లు మాత్రమే ఉంటే ఇప్పుడు ఆ సంఖ్య 4,090 సీట్లకు చేరింది. అంటే తొమ్మిదేళ్ళ కాలంలో 5 రెట్లు పెంచింది.ప్రభుత్వ, ప్రైవేటు కలిపి ఏటా పదివేల మంది పైగా డాక్టర్లను తయారుచేసే రాష్ట్రంగా తెలంగాణ ఎదిగింది.

ఎంబీబీఎస్ సీట్లలో లక్ష జనాభాకు 22 సీట్లతో దేశంలోనే మొదటి స్థానంలో నిలవడం మనందరికీ గర్వకారణం.సమైక్య రాష్ట్రంలో వైద్యం, వైద్య విద్యలో తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని గుర్తించిన కేసీఆర్, జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

తద్వారా పేద ప్రజల చెంతకే సూపర్ స్పెషాలిటీ వైద్యాన్ని చేరువ చేయడంతో పాటు, తెలంగాణ బిడ్డలు వైద్య విద్య చదివే అవకాశాలను గణనీయంగా పెంచారు. ఈ క్రమంలో దేశ వ్యాప్తంగా 157 మెడికల్ కాలేజీలను మంజూరు చేస్తే, తెలంగాణకు ఇక్కటి కూడా ఇవ్వలేదు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం.

అయినప్పటికీ రాష్ట్ర సొంత నిధులతోనే కొత్తగా మొత్తం 29 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అందుకు అనుగుణంగా వేగవంతమైన చర్యలు తీసుకున్నారు.

తెలంగాణ ఏర్పాటుకు ముందు 70 ఏండ్లలో రెండు ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఏర్పాటు జరిగితే, స్వరాష్ట్రంలో 9 ఏండ్లలో 29 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం దేశంలోనే సరికొత్త రికార్డు సృష్టించింది. ఇది కేసీఆర్ ఘనత, బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఘనత.

తెలంగాణ రాష్ట్రం వైద్యారోగ్య రంగంలో విప్లవాత్మకమైన పురోగతి. అరవై ఏళ్లలో సాధ్యం కాని అద్భుతాలను దశాబ్ద కాలంలోనే ఆవిష్కరించింది.తెలంగాణ పిల్లలు వైద్య విద్య కోసమని లక్షలు ఖర్చు చేసి, చైనా, ఉక్రెయిన్, రష్యా, ఫిలిప్పీన్ వంటి దేశాలకు వెళ్ళాల్సిన అవసరం లేదు.

విద్యార్థులు మాతృ భూమికి, తల్లిదండ్రులకు దూరంగా ఉంటూ అవస్థలు పడాల్సిన అవసరం లేదు. ఒకవైపు ఎంబీబీఎస్ చదవాలనే ఆశ, మరోవైపు అర్థం కాని భాష, దేశం కాని దేశంలో గోస. ఇదంతా




ఒకనాడు. కొత్తగా వచ్చిన మెడికల్ కాలేజీలు, లోకల్ రిజర్వేషన్ వల్ల డాక్టర్ చదువాలనుకునే తెలంగాణ విద్యార్థులకు అవకాశాలు పెరిగాయి.

వైట్ రెవల్యూషన్, గ్రీన్ రెవల్యూషన్, పింక్ రెవల్యూషన్, బ్లూ రెవల్యూషన్లకు నిలయంగా మారిన తెలంగాణ, జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ ఏర్పాటుతో వైట్ కోట్ రెవల్యూషన్ కు నాంది పలికింది.

ఇక్కడ ఎంబీబీఎస్ చదివిన వారు రాష్ట్ర ప్రజలకే కాదు, వివిధ దేశాల్లో వారు సేవలందించబోతున్నారు. తద్వారా తెలంగాణ ఖ్యాతిని దశదిశలా వ్యాపింపజేయబోతున్నారు.సీఎం కేసీఆర్ పాలనలో తెలంగాణ వైద్య విద్యకు కేరాఫ్ అడ్రస్ గా, వైద్య విద్య హబ్ గా ఎదిగిందని చెప్పేందుకు గర్వ పడుతున్నాను.పెరిగిన మెడికల్ సీట్లను రాష్ట్ర విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి. డాక్టర్ కావాలనే కలను సహకారం చేసుకోవాలని కోరుతున్నాను.

మెడికల్ కాలేజీల నిర్వహణపై ప్రభుత్వం దృష్టి సారించాలని, మౌలిక వసతులు, బోధన సిబ్బంది కొరత లేకుండా చూస్తూ ప్రతి ఏటా ఎన్ఎంసి అనుమతులు (రెన్యువల్) కొనసాగేలా జాగ్రత్తలు తీసుకోవాలని, తద్వారా వైద్య విద్యార్థులకు నష్టం కలగకుండా చూడాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com


డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 12, సెప్టెంబర్ 2024 ||













# స్పందించిన హృదయాలు


**అమరావతి, మహానాడు:**

వరద బాధితులను ఆదుకునేందుకు సచివాలయంలోని 4వ బ్లాక్‌లో విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్‌ను కలిసి పలువురు ప్రముఖులు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా వారికి మంత్రి కృతజ్ఞతలు తెలిపారు.


- డిక్షన్ గ్రూప్ తరపున రూ.1 కోటి
- నెక్కంటి సీ ఫుడ్స్ రూ.1 కోటి
- శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి రైస్ మిల్లర్ల అసోసియేషన్ రూ.25 లక్షలు, రేస్ పవర్ సంజయ్ గుప్తా రూ.25 లక్షలు
- ఎమ్మెల్సీ రామ్ గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కర్నూలు కు చెందిన డాక్టర్ కేవి సుబ్బారెడ్డి రూ.11 లక్షలు
- హీరో సాయి ధరమ్ తేజ్ రూ.10 లక్షలు
- ముప్పవరపు వీరయ్య చౌదరి రూ.5 లక్షలు
- ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆధ్వర్యంలో ఆల్ఫా ఇన్స్టిట్యూట్ రూ. 5 లక్షలు, రైతులు, కార్యకర్తలు కలిసి రూ.5 లక్షలు
- రక్ష హాస్పిటల్స్ నాగరాజు రూ. 5 లక్షలు
- మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పెద్ది వంశీ కృష్ణ, పెద్ది విక్రమ్ కలిసి రూ.3 లక్షలు
- చదలవాడ చంద్రశేఖర్ రూ. 3 లక్షలు
- జర్నలిస్టు జాఫర్ రూ. 1 లక్ష
- మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి, దామచర్ల సత్య ఆధ్వర్యంలో సంధ్యా ఆక్వా రూ.1 కోటి, కొండేపి నియోజకవర్గం ప్రజలు రైతులు తరపున రూ.6. 80 లక్షలు
- భీమవరపు శ్రీకాంత్ రూ.2 లక్షలు
- ఆశా బాల రూ.1.8 లక్షలు
- వి.జ్యోతి రూ. లక్ష

























జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ||గురువారం 12, సెప్టెంబర్ 2024||

## 'నారీ న్యాయ్'కు కాంగ్రెస్ చెప్పే నిర్వచనం ఇదేనా?

- రేప్ కేసులో నిందితులకు మద్దతుగా నిలిచిన వ్యక్తికి కాంగ్రెస్ అసెంబ్లీ సీటు
- ఇది ప్రతి మహిళను అవమానపరచటమే
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్,మహానాడు: దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన కథువా రేప్ కేసులో నిందితులకు మద్దతుగా నిలిచిన లాల్ సింగ్ అనే వ్యక్తికి కాంగ్రెస్ అసెంబ్లీ సీటు ప్రకటించటమా? సిగ్గు చేటు. 'నారీ న్యాయ్' అంటూ గొప్పలు చెప్పే కాంగ్రెస్ పార్టీ రేపిస్టులను సమర్థించిన వ్యక్తి ఏ విధంగా సీటును కేటాయిస్తుంది? ఇదేనా కాంగ్రెస్ నిత్యం వల్లవేసే 'నారీ న్యాయ్' అంటే? 'నారీ న్యాయ్' కు కాంగ్రెస్ చెప్పే నిర్వచనం ఇదేనా?

కథువాలో అసిఫా బానోపై జరిగిన దారుణమైన రేప్‌ను సమర్థించిన వ్యక్తికి పార్టీ సీటు కేటాయించి...అదే ఘటనలో బాధితుల తరఫున పోరాడుతున్నట్లు సిగ్గు లేకుండా కాంగ్రెస్ పార్టీ ఎట్ల చెప్పుకుంటుంది?

ఇది కచ్చితంగా దేశంలోని ప్రతి మహిళను అవమానపరచటమే. మీ 'నారీ న్యాయ్' నినాదం ఎంత డొల్ల అనేది ఈ ఒక్క సంఘటన ద్వారా అర్థం చేసుకోవచ్చు. కాంగ్రెస్ పార్టీ సిగ్గుమాలిన చర్యలను దేశం మొత్తం గమనిస్తోంది.

## రొయ్యూరులో కేంద్ర బృందం పర్యటన



పామర్రు,మహానాడు: కృష్ణా జిల్లాలో వరద నష్టాన్ని అంచనా వేసేందుకు కేంద్ర ప్రభుత్వ అధికారుల ప్రత్యేక బృందం బుధవారం కృష్ణాజిల్లాలో పామర్రు నియోజకవర్గంలో తోట్ల వల్లూరు మండలంలో రొయ్యూరులో వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి వరదనష్టం పరిశీలించింది. జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ నియోజకవర్గంలో వరద నష్టం కేంద్ర బృందానికి వివరించారు పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా కేంద్ర బృందాన్ని కలిసి వరద నష్టం వివరించి, సంబంధిత ఛాయాచిత్రాలు కేంద్ర బృందానికి చూపి రైతు లను ఆదుకోవాలని కోరారు.

## నష్టం గణనతోనే బాధితులకు సంపూర్ణ పరిహారం

- కేంద్ర బృందానికి విన్నవించిన సిసోడియా
- విపత్తుల నిర్వహణ సంస్థ సందర్శన
- సీఎం చంద్రబాబు నేతృత్వంలో వేగంగా సహాయక చర్యలు
- శాఖల వారీగా నష్టాన్ని కేంద్ర బృందానికి వివరించిన ఉన్నతాధికారులు

విజయవాడ, మహానాడు: బాధితులకు బాసటగా నిలిచేలా నష్టం గణనను పూర్తి చేసి వరద పీడితులకు పూర్తి స్థాయిలో న్యాయం జరిగేలా చూడాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్ పి సిసోడియా కేంద్ర బృందానికి విన్నవించారు. రాష్ట్రంలో వరద పరిస్థితిని అక్కడికక్కడే అంచనా వేయడానికి వచ్చిన కేంద్ర నిపుణుల బృందం బుధవారం ఉదయం రాష్ట్ర విపత్తుల నిర్వహణ ప్రాధికార సంస్థను సందర్శించింది. కేంద్ర హోమ్ శాఖ సంయుక్త కార్యదర్శి అనిల్ సుబ్రహ్మణ్యం, మహారాష్ట్ర వ్యవసాయ శాఖ సంచాలకుడు డాక్టర్ ఎఎల్ వఫ్ మర్, ఉపరితల రవాణా శాఖ చీఫ్ ఇంజనీర్ రాకేష్ కుమార్, ఆర్థిక శాఖ కన్సల్ టెంట్ ఆర్ బి కౌల్, గ్రామీణాభివృద్ధి శాఖ ఉప కార్యదర్శి ప్రదీప్ కుమార్, ఇస్రో శాస్త్రవేత్త డాక్టర్ ఎస్విఎస్పి శర్మ ఈ బృందంలో ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వ విపత్తుల నిర్వహణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సిసోడియా వరద పరిస్థితి, నష్టం వివరాలకు సంబంధించిన సమగ్ర నివేదికను ఈ బృందానికి అందించారు.

తొలిదశ ప్రాథమిక అంచనా లను అనుసరించి రూ.6,882 కోట్లు నష్టం వాటిల్లిందని.. ఇది మరింత పెరిగే అవకాశం ఉందని పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు.

### శాఖ వారీగా నష్టాలు

- పునరావాసం కోసం రూ.750 కోట్లు వ్యయం(అంచనాలు)
- గరిష్ఠంగా రహదారులు భవనాల శాఖకు రూ.2165 కోట్లు
- నీటిపారుదల శాఖకు రూ.1569 కోట్లు
- పట్టణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖకు రూ.1160 కోట్ల
- పశుసంవర్ధక శాఖకు రూ.12 కోట్లు
- మత్స్య పరిశ్రమకు రూ.158 కోట్లు
- వ్యవసాయ శాఖకు రూ.301 కోట్లు
- ఉద్యానవన శాఖకు రూ.40 కోట్లు
- ఇంధన రంగానికి రూ.481 కోట్లు
- గ్రామీణ నీటి పారుదల విభాగానికి రూ.76 కోట్లు
- పంచాయతీ రాజ్ రహదారులకు రూ.168 కోట్లు
- అగ్నిమాపక శాఖకు రూ.2 కోట్లు

### సీఎం నేతృత్వంలో శరవేగంగా సహాయక చర్యలు

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయిడు నేతృత్వంలో వరద సహాయ చర్యలను వేగంగా అమలు చేశామని సిసోడియా కేంద్ర బృందానికి వివరించారు. వరద సహాయక చర్యల్లో ముఖ్యమంత్రితో సహా, మంత్రులు, ప్రజా ప్రతినిధులు అధికార యంత్రాంగం అహర్నిశలు పని చేసిన తీరును వివరించారు.

వరద ప్రభావిత ప్రాంత బాధితులకు కోటికి పైగా ఆహార ప్యాకెట్స్, వాటర్ బాటిళ్లు పంపిణీ చేశామని, పెద్ద సంఖ్యలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి అత్యవసర వైద్య సాయం అందించామన్నారు. వేలాది మంది ముంపు బాధితులను పునరావాస కేంద్రాలకు తరలించామని, ఇళ్లలో దెబ్బతిన్న ఎలక్ట్రానిక్ పరికరాలు, వాహనాలు, గృహోపకరణాలను సిబ్బందితో మరమ్మతులు చేయిస్తున్నామని సిసోడియా కేంద్ర బృందానికి వివరించారు.

సమావేశంలో విద్యుత్త శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి విజయానంద్, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ సింఘాల్, రహదారుల భవనాల శాఖ ముఖ్య కార్యదర్శి కాంతీలాల్ దండే, పశుగణాభివృద్ది శాఖ ముఖ్య కార్యదర్శి ఎంఎం నాయక్, విపత్తుల నిర్వహణ ప్రాధికార సంస్థలో ప్రత్యేక విధులలో ఉన్న స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ కమిషనర్ శేషగిరిబాబు, వ్యవసాయ శాఖ కమీషనర్ ఢిల్లీరావు, విపత్తుల నిర్వహణ ప్రాధికార సంస్థ నిర్వహణా సంచాలకులు రోణంకి కూర్మనాథ్, కృష్ణా కలెక్టర్ బాలాజీ తదితరులు అయా విభాగాల నష్టాలను గురించి వివరించారు. కృష్ణా జిల్లాలో జరిగిన వరద నష్టంకు సంబంధించిన ఛాయా చిత్ర ప్రదర్శనను కేంద్ర బృందం పరిశీలించింది.

## నిలిచిపోయిన వరద నీటిని మోటార్లతో తోడేస్తాం..

- బాధితులకు మంత్రి సుభాష్ భరోసా



విజయవాడ, మహానాడు: నిలిచిపోయిన వరద నీటిని మోటార్ల ద్వారా బయటికి తోడేస్తామని, ప్రతి ఒక్క బాధితునికి సాయం అందిస్తామని, సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికార యంత్రాంగం అంతా వరద బాధితులకు అండగా ఉన్నామని వరద ముంపు బాధితులకు రాష్ట్ర కార్మిక, ఫ్యాక్టరీల, బాయిలర్ల, బీమా శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ధైర్యాన్నిచ్చారు. ఈ మేరకు ఆయన బుధవారం భవానీపురం 43వ డివిజన్ ఊర్మిళ నగర్ లో మంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా నిత్యావసర సరుకులు పంపిణీ చేసి, వరద బాధితులతో ఏమన్నారంటే.. కాలనీ మొత్తం శానిటైజేషన్ చేయిస్తున్నాం..

అర్ధరాత్రి కూడా నిద్రపోకుండా ముఖ్యమంత్రి వరదలపై సమీక్షిస్తున్నారు. కష్ట కాలంలో తమకు అండగా నిలిచిన చంద్రబాబుకి బాధితులంతా కృతజ్ఞతలు తెలుపుతున్నారు.. మరో రెండు, మూడు రోజులు సహాయక చర్యలు కొనసాగిస్తాం.. పేను కొరుకు లాగా రాష్ట్రాన్ని బోడి గుండు చేసిన జగన్మోహన్ రెడ్డి మా పరిపాలన గురించి మాట్లాడడం విడ్డూరం.

## మానవత్వాన్ని చూపిన మానవత సంస్థ

గుంటూరు, మహానాడు: నగరంలో రెండేళ్ళుగా బహుముఖ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న మానవత స్వచ్ఛంద సంస్థ బుడమేరు వరద బాధితుల సహాయం కోసం రెండు లక్షల రూపా



యల విలువగల దుప్పట్లు, నిత్యావసర సరుకులను విజయవాడలోని శాంతినగర్ లో గల 61 వ వార్డు లోని 300 కుటుంబాలకు అందించింది. ఈ సాయంపై మానవత ప్రధాన సలహాదారుడు, జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వల్లం రెడ్డి లక్ష్మణరెడ్డి అభినందించారు.

స్థానిక మానవత కార్యాలయం నుండి బుధవారం ఉదయం దుప్పట్లు, నిత్యావసర సరుకులతో కూడిన 300 బ్యాగ్‌లతో ఉన్న వాహనాన్ని జెండా ఊపి మానవత చైర్మన్ పావులూరి రమేష్, అధ్యక్షుడు కొమ్మలపాటి శ్రీనివాసరావు, కార్యదర్శి కె. సతీష్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా రమేష్ ప్రసంగిస్తూ బుడమేరు వరద బాధితుల్లో అత్యధికంగా ఉన్న శాంతినగర్ 61వ వార్డును ఎంపిక చేసుకున్నామని, అక్కడ స్పెషల్ ఆఫీసర్‌గా ఉన్న మల్లవరపు సూర్య తేజ సహకారాన్ని తీసుకొని 300 కుటుంబాలను ఎంపిక చేసుకున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మానవత నేతలు బి. యన్. మిత్రా, టీ.వి. సాయిరాం, ఎ. బాలకృష్ణ చౌదరి, వర్రె సుబ్రహ్మణ్యం, శివాజీ, ప్రసన్న లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.





## కూలీల కుటుంబాలకు రూ.57.40 లక్షల ఆర్థిక సాయం

- సర్కారు తరుపున ఒక్కొక్క కుటుంబానికి రూ.5 లక్షలు
- సీఎం చంద్రబాబు ప్రకటన
- వ్యాపారస్తులు.. ఒక్కొక్క కుటుంబానికి రూ.3 లక్షలు
- టీడీపీ నేత బూరుగుపల్లి... ఒక్కొక్క కుటుంబానికి రూ.20వేలు

దేవరాపల్లి, మహానాడు: దేవరాపల్లి మండలం, చిన్నాయిగూడెం శివారులో జీడిపిక్కల వాహనం బోల్తాపడింది. ఈ ఘటనలో నిడదవోలు మండలం తాడిమళ్ల, కాటకోటేశ్వరం గ్రామాలకు చెందిన రోజువారి కూలీలు ఏడుగురు మరణించారు. బాధిత ఒక్కొక్క కుటుంబానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తక్షణమే స్పందించి సీఎంఆర్ఎఫ్ కింద రూ. 5 లక్షలు మంజూరు చేశారు.

అలాగే జీడిపప్పు వ్యాపారస్తులు మానవత దృక్పథంతో స్పందించి బాధిత ఒక్కొక్క కుటుంబానికి రూ.3లక్షలు, నిడదవోలు నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ మాజీ శాసన సభ్యుడు, ఇంఛార్జి బూరుగుపల్లి శేషారావు ఒక్కొక్క కుటుంబానికి 20 వేల రూపాయలు తక్షణ సహాయాన్ని ప్రకటించారు. ఈ సాయాన్ని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజుతో కలిసి కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రిలో బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందచేశారు.

## రెండు ఘటనల్లోని నిందితునికి పరామర్శ సిగ్గుచేటు!

- ప్రకాశం బ్యారేజీ విధ్వంసానికి వైసీపీ నేతల కుట్ర
- సాక్షిలో తప్పుడు రాతలతో విష ప్రచారం
- బోట్లలో వచ్చి ఇసుకను తీసుకు వెళ్ళేవారు సమస్యలపై వచ్చి మంత్రికి అర్జీ ఇచ్చారు
- కోమటి రామ్మోహన్, ఉషాద్రిలు పక్కా వైసీపీ కార్యకర్తలే...
- సొంత జిల్లాలో డ్యాంలు కొట్టుకుపోయి ప్రజల ప్రాణాలు పోతే జగన్ పట్టించుకోలేదు.. రూపాయి ఇవ్వలేదు
- వేల కోట్ల ఆస్తులు ఉన్నాయ్... వరద బాధితులకు జగన్ ఒక్క రూపాయి ఇవ్వలేదు
- హెరిటేజ్ తో పాటు అనేక సంస్థలు, ప్రజలు కోట్లు సాయం చేశారు
- సిగ్గు లేని జగన్.. మళ్ళీ సూపర్ 6 పథకాల మీద అవాకులు చవాకులు
- ఇలానే ప్రవర్తిస్తే వైసీపీకి 11 సీట్లు పోయి 1 మిగలడం ఖాయం!
- విలేఖర్ల సమావేశంలో మండిపడ్డ మంత్రి మండిపల్లి రాంప్రసాద్

మంగళగిరి, మహానాడు: వరదలు పోటెత్తి ప్రజలు కష్టాల్లో ఉంటే పట్టించుకోని జగన్ రెడ్డి.. రెండు ఘటనల్లో నిందితునిగా ఉన్న వ్యక్తిని పరామర్శించడానికి వచ్చి ప్రభుత్వంపై అవాకులు చవాకులు పేలుతున్నారంటూ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి జగన్ పై మండిపడ్డారు. వేలకోట్లు ఆస్తులు ఉన్నా వరద బాధితులకు ఒక్క రూపాయి సాయం చేయకపోగా.. నిందితునిగా ఉన్న వ్యక్తి పరామర్శకు వచ్చి పెట్టిన ప్రెస్ మీట్ లో సూపర్ సిక్స్ పథకాలపై విషం చిమ్మడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు నెలల క్రితం నదుల్లో బోట్లలో వచ్చి ఇసుకను తీసుకు వెళ్ళే వారు వారి సమస్యలపై మంత్రి లోకేష్ వద్దకు వచ్చి అర్జీ ఇస్తే.. సాక్షిలో తప్పుడు రాతలు రాస్తూ.. పక్కా వైసీపీ కార్యకర్తలైన కోమటి రామ్మోహన్, ఉషాద్రిలను టీడీపీ కార్యకర్తలుగా చిత్రీకరించే యత్నం చేస్తున్నారంటూ దుమ్మెత్తిపోశారు. ఈ మేరకు ఆయన బుధవారం తెలుగుదేశం పార్టీ(టీడీపీ) కేంద్ర కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

ఎందరో మహానుభావుల త్యాగ ఫలితమే ప్రకాశం బ్యారేజ్ నిర్మాణం. ప్రకాశం బ్యారేజ్ కృష్ణా, గుంటూరు జిల్లాల ప్రజలకు జీవనాడిలాంటిది. 20 లక్షల ఎకరాలకు సాగునీరు, లక్షలాది మందికి తాగునీరు అందిస్తుంది. అటువంటి బ్యారేజ్ ను ధ్వంసం చేయాలని వైసీపీ నేతలు కుట్ర పన్నారు. ఈ కుట్రదారుల్లో తలశీల రఘురాం జగన్ కు ముఖ్య అనుచరుడిగా ఉన్నాడు. నందిగం సురేష్ జీవితం అంతా ఒక క్రైమ్ స్టోరీనే. టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడిలో ముఖ్య పాత్ర వహించిన నేతల్లో నందిగం సురేష్ ఒకరు. వీరు అనుచరులుగా ఉన్న కోమటి రామ్మోహన్, ఉషాద్రిలు పక్కా వైసీపీ నేతలు. ఒక వైపు వరదల్లో ప్రజలకోసం టీడీపీ నేతలు పనిచేస్తుంటే... మరో వైపు ఇసుక పడవలతో ప్రకాశం బ్యారేజ్ ను కూల్చేసేందుకు వైసీపీ నేతలు కుట్రచేశారు.

బ్యారేజ్ ను కూల్చేసి రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన తేవాలని చూశారు. మూడు కౌంటర్ వెయిట్ల డ్యామేజ్ కు



ప్రధాన కారణం వైసీపీ నేతలే. పెను ప్రమాదం జరక్కుండా రెండు రోజుల్లోనే కొత్త కౌంటర్ వెయిట్లు ఏర్పాటు చేసిన ఘన చరిత్ర చంద్రబాబుకే దక్కుతుంది. జగన్ రెడ్డికి అసలు సిగ్గూశరంలేదు.. రెండు రోజులు కూడా ప్రజల కష్టాల గురించి ఆలోచించుకుండా. లక్షలాది మంది ప్రజలు ఆకలి కేకలితో ఇబ్బందులు పడుతుంటే పట్టించుకోకుండా బెంగళూరు వెళ్లి మళ్లీ సిగ్గులేకుండా వచ్చి బుధవారం వచ్చి మాట్లాడుతున్నారు.

జగన్ రెడ్డి చేష్టలను ప్రజలందరు గమనిస్తున్నారు. నందిగం సురేష్ ఏదో స్వాతంత్ర్య సమరయోదుడైనట్టు బుధవారం పరామర్శకు రావడం సిగ్గుచేటు. జగన్ సొంత జిల్లాలో అన్నమయ్య ప్రాజెక్ట్, పింఛా ప్రాజెక్ట్ లు కొట్టుకుపోయి వందమందికి పైగా చనిపోతే ఈరోజుకు జగన్ వాళ్లకు ఒక్క రూపాయి ఇవ్వలేదు.. వారి కష్టాలను పట్టించుకోలేదు.

విజయవాడలో వందేళ్ళలో ఎప్పుడూ లేని విధంగా వర్షం పడి వరద పోటెత్తితే... అధికారులతో పాటు నేతలందరిని మోహరించి ప్రజల కష్టాల్లో ఉండగా నేను ఉన్నా అంటూ చంద్రబాబు బాధితులను ఆదుకున్నారు. అధికారం పోగానే బెంగళూరుకు మకాం మార్చిన జగన్ రెడ్డి.. కటకటాల్లో ఉన్న వ్యక్తి పరామర్శకు వచ్చి సూపర్ 6 పథకాలపై అబద్ధపు మాటలు మాట్లాడుతున్నారు. సూపర్ 6 లో ఏవైతే చెప్పామో అవి తూచా తప్పకుండా మేం అమలు చేస్తున్నాం. ముఖ్యంగా రూ. 4 వేలు పింఛన్ ఇస్తామని చెప్పాం.. చెప్పినట్లే ఇచ్చాం, స్కిల్ సెన్సెస్ నిర్వహిస్తామని చెప్పాం. అది చేస్తున్నాం. పేదలకు అన్నం పెట్టే అన్న క్యాంటీన్లను దుర్మార్గంగా మూయిస్తే.. ఇస్కాన్ సంస్థతో పారదర్శకంగా ఒకేసారి 100 క్యాంటీన్ లు ప్రారంభించి చెప్పినట్లే ప్రజలకు ఎంతో సుచి శుభ్రమైన భోజనం పెడుతున్నాం. చెప్పినవే కాకుండా చెప్పని పథకాలను కూడా కూటమి ప్రభుత్వం అమలు చేస్తుంటే సుపర్ 6 పథకాలపై జగన్ రెడ్డి అవాకులు చవాకులు పేలడం చాలా దారుణం.

జగన్ తీరు ఇలాగే కొనసాగితే.. 11 సీట్లు కాస్త 1కి వస్తుంది. కూటమి ప్రభుత్వంలో ఎటువంటి కుట్రలు లేవు.. నేడు రాష్ట్రం ఎంతో సుభిక్షంగా ఉంది. ప్రజలు ఎంతో సంతోషంగా వారి పని వారు చేసుకుంటున్నారు జగన్ రెడ్డి ఐదేళ్ల పాలనంతా చీకటి రోజులే.. ఎక్కడ చూసినా దాడులు దౌర్జన్యాలు.. ఎంతో మంది టీడీపీ కార్యకర్తలను చంపారు. వ్యాపారులు, పారిశ్రామిక వేత్తలు, రైతులపై దాడులు చేశారు. నేడు చంద్రబాబు మీద, కూటమి ప్రభుత్వం మీద గౌరవంతో వందలాది మంది తమవంతుగా భారీగా విరాళాలు ఇస్తున్నారంటే గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వాని ఎంత తేడా ఉందో అర్థం చేసుకోవచ్చు. చేసిన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి ప్రజల వద్దకు జగన్ రెడ్డి వచ్చి అబద్దాలు మాట్లాతున్నారు. ఏదైనా మాట్లాడితే.. వాటికి సాక్ష్యాలు ఉండాలి. ప్రకాశం బ్యారేజ్ ఘటనలో ఉన్న నిందితులైన వైసీపీ కార్యకర్తలను టీడీపీ కార్యకర్తలుగా చిత్రీకరించేందుకు యత్నం చేస్తున్నారంటే జగన్ మానసిక పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి కాని ఇలాంటి తప్పుడు పనులు, తప్పుడు రాతలు రాయిస్తే వైసీపీకి భవిష్యత్ ఉండదు.

ఎప్పుడూ లేనంత విపత్తు జరగడంతో విజయవాడ వరద బాధితుల కోసం అనేక ధార్మిక సంస్థలు, ప్రజలు తమ వంతుగా 10 వేల నుండి కోట్ల రూపాయలు సాయం చేస్తున్నారు. 25 ఏళ్ళ కిందట జగన్ రెడ్డి ఆస్తి ఎంత ఇప్పుడు ఆయన ఆస్తులు ఎంత..? సాక్షి పేపర్, సాక్షి టీవీ జగన్ రెడ్డివి కాదా? భారతిరెడ్డి ఆయన భార్యే కదా. సండూర్ పవర్ ప్రాజెక్ట్ మీది కాదా? ఎందరో బినామీల పేరుతో ఉన్న సంస్థలన్నీ మీవి కావా.. ? ప్రజలపై మమకారం ఉంటే ఒక్కరూపాయి అయినా చెక్కు ఇచ్చారా.. చంద్రబాబు కుటుంబానికి చెందిన హెరిటేజ్ సంస్థతో పాటు అనేక సంస్థలు కోట్ల రూపాయలు ఇచ్చాయి.


గతంలో అన్నమయ్య డ్యాం కొట్టుకుపోయి ప్రజలు రోడ్డున పడితే.. హెరిటేజ్ సంస్థనుండి రూ. 40 లక్షలు ఇచ్చి తన దాతృత్వాన్ని నారా భువనేశ్వరి చాటుకున్నారు. అది వాళ్ల గొప్పతనం .. జగన్ కు ప్రజలపై మమకారం లేదు. అన్నమయ్య డ్యాం, పింఛా ప్రాజెక్ట్ కొట్టుకుపోయి ప్రజల ప్రాణాలు పోతే కనీసం అటువైపు చూడలేదు. మళ్ళీ నేడు ప్రభుత్వంపై విమర్శలు చేయడం సిగ్గుచేటు. ప్రభుత్వం వాలంటీర్లను వేధిస్తోందని, గ్రామ సెక్రటేరియేట్ వ్యవస్థను నిర్వీర్యం చేసిందని, ఉచిత బియ్యం ఇంటికి చేరడంలేదని, ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలను తప్పు అని జగన్ మాట్లాడటం విడ్డూరంగా ఉంది.

అసలు జగన్ ఏనాడైనా 31వ తేదీ పింఛన్ ఇచ్చారా? బటన్ నొక్కుడు పేరుతో.. కరెంట్ లేని బటన్ లు, అకౌంట్ లలో డబ్బులు లేని బటన్ లు నొక్కి ప్రజలను మోసం చేశారు. నేడు 31వ తేదీనే ప్రజలకు పింఛన్ అందించిన ఘనత చంద్రబాబుది. రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం అమరావతీలను చంద్రబాబే పూర్తిచేస్తారనే నమ్మకం, విశ్వాసం ప్రజలకు ఉంది. జగన్ రెడ్డి అసంబద్ధమైన మాటలను వినే పరిస్థితిలో రాష్ట్ర ప్రజలు లేరు.

## నందిగం సురేష్ నోరు విప్పొద్దనే జగన్ రెడ్డి ములాఖత్ రాజకీయం

- ఎమ్మెల్యే జీవీ విమర్శ

వినుకొండ, మహానాడు: ప్రకాశం బ్యారేజీని కూల్చి లక్షలాది మందిని ముంచాలన్న కుట్ర కేసులో మాజీ ఎంపీ నందిగం సురేష్ నోరు విప్పకూడదనే జగన్ ములాఖత్ రాజకీయం చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ(టీడీపీ) సీనియర్ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు విరుచుకుపడ్డారు. ప్రజలు విపత్తులో ఉంటే సాధ్యమైన సాయం చేయాల్సింది పోయి మహా విధ్వంసానికి ప్లాన్ చేసి దొరికిపోవడంతో నిజాలు బయటపడకుండా ఉండేందుకే జగన్ పాట్లు పడుతున్నారని చురకలు వేశారు. ఈ మేరకు జీవీ బుధవారం విలేఖర్లతో మాట్లాడారు. ప్రకాశం బ్యారేజీకి అంత బరువైన పడవలు ఎలా కొట్టుకు వచ్చాయి అన్న విషయంపై నిన్నటి వరకు అనుమానంగా ఉన్న సంగతులన్నీ జగన్ రెడ్డి చర్యలతో నిజం అని నిరూపణ అవుతున్నాయన్నారు. ప్రకాశం బ్యారేజీ కూల్చేసే కుట్ర వెనక ఉన్న దుష్ట చతుష్టయం మాజీ సీఎం జగన్, సజ్జల, తలశిల రఘురాం, నందిగం సురేష్ అని బలంగా చెప్పగలమన్నారు.



జైల్లో పోలీసులు గట్టిగా అడిగినా తమ పేర్లు ఎక్కడా చెప్పొద్దని సమాచారం చేరవేయడానికే ఆగమేఘాలపై జగన్ ములాఖత్‌కు పరుగులు తీశారన్నారు. ఇలాంటి వ్యక్తి ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చేశారని చెప్పుకోవ డానికే సిగ్గుగా అనిపిస్తోందని అసహనం వ్యక్తం చేశారు జీవీ.

ఒకవైపు విజయవాడ నుంచి విశాఖ, ఉత్తరాంధ్ర ప్రజలు వర్షాలు, వరదలతో అల్లాడిపోతుంటే సీఎంగా చేసిన వ్యక్తి చేయాల్సిన పనులేంటి? తనేం చేస్తున్నారు అని ప్రశ్నించారు. వైకాపా లాంటి క్రిమినల్ రాజకీయ పార్టీని, జగన్‌లాంటి క్రిమినల్ రాజకీయ నాయకుడిని నా సుదీర్ఘ రాజకీయ జీవితంలో చూడలేదన్నారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ గురువారం 12, సెప్టెంబర్ 2024 ‖


## ఎన్నికల కమిషన్‌ను కలిసిన బిఆర్ఎస్ ప్రతినిధులు



- పోలింగ్ బూత్ కు వెయ్యి ఓటర్ల వరకే చూడాలి
- జిహెచ్ఎంసీ పరిధిలో పోలింగ్ బూత్ లు పెంచాలని కోరిన బిఆర్ఎస్
- గ్రాడ్యుయేట్,టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పాత ఓటర్లను కొనసాగించాలని వినతి
- ఓటర్ల ఎన్ రోల్ మెంట్ ఎలక్షన్ కమిషనే చేపట్టాలని కోరాం
- బిఆర్ఎస్ అధికార ప్రతినిధి డా. రాకేష్

హైదరాబాద్,మహానాడు:ఎన్నికల కమిషన్ సిఈఓ సుదర్శన్ రెడ్డిని బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధులు మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి, దూదిమెట్ల బాలరాజు, పల్లె రవికుమార్ గౌడ్, డా. చిరుమిల్ల రాకేష్ కుమార్ బుధవారం కలిశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ అధికార ప్రతినిధి డా. రాకేష్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ.. పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు,వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి సూచనల మేరకు ఇవాళ ఎన్నికల ప్రధానాధికారితో భేటీ అయ్యి బిఆర్ఎస్ పార్టీ తరఫున పలు సూచనలు చేశామని తెలిపారు. జిహెచ్ఎంసీ పరిధిలో పోలింగ్ సరళి తక్కువగా ఉంటుందని, అందుకు ఓటర్లకు పోలింగ్ బూతులు దూరంగా ఉంటున్నాయని ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. పోలింగ్ బూత్ లు సంఖ్య పెంచాలని, ఒక్కో పోలింగ్ బూత్ కు వెయ్యి ఓటర్ల వరకే ఉండేలా చూడాలని కోరామని చెప్పారు.



ఎన్డీయే ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులో అరెస్టయిన మాజీ ఎంపీ నందిగం సురేష్‌ని గుంటూరు సబ్ జైలుకు వెళ్లి పరామర్శించిన అనంతరం విలేఖర్లతో మాట్లాడుతున్న మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి. కార్యక్రమంలో మాజీ మంత్రి విడదల రజిని, తదితరులు ఉన్నారు.



గుంటూరు ఎస్ వి ఎన్ కాలనీలో క్రోసూరు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ ఈదా సాంబిరెడ్డిని పరామర్శించిన వైఎస్ జగన్

## పడవల తొలగింపు మొదలు

విజయవాడ,మహానాడు:
ప్రకాశం బ్యారేజీ వద్ద పడవల తొలగింపు ప్రారంభమైంది. జలవనరుల శాఖ ఇంజినీర్లు రెండు భారీ క్రేన్లను తీసుకొచ్చి ఈ ప్రక్రియను మొదలుపెట్టారు. 50 టన్నుల బరువు ఎత్తే సామర్థ్యం ఉన్న ఈ క్రేన్లతో పనులు చేపడుతున్నారు. ప్రస్తుతం బ్యారేజీ వద్ద



2,09,937 క్యూసెక్కుల వరద దిగువకు వెళ్తోంది. ప్రవాహం ఉండగానే పడవల తొలగింపు ప్రక్రియను అధికారులు చేపట్టారు. 68, 69 గేట్లను మూసివేసి పనులు కొనసాగిస్తున్నారు.

## జన సైనికులు దుస్తులు పంపిణీ

దర్శి, మహానాడు:
విజయవాడ వరద బాధితులకు టీం 99, దర్శి నియోజకవర్గ జనసేన నాయకులు అచ్చునాల కోటి, పాపారావు, ఉల్లి బ్రహ్మయ్య ల ఆధ్వర్యంలో దుస్తులు పంపించారు. 1000 చీరలు, 200 పంజాబీ డ్రెస్సులు, 200 దుప్పట్లు, 180 షర్టులు సేకరించి ఓ వాహనంలో విజయవాడ తరలించారు.







మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, చైర్మన్ పిచ్చయ్య, టిడిపి నాయకులు సంగా తిరుపతిరావు, మారెళ్ల వెంకటేశ్వర్లు, పుల్లలచెరువు చిన్న, తదితరులు జెండా ఊపి వాహనాన్ని ప్రారంభించారు. వరద బాధితులకు తమ వంతు సహకారం అందించడం సంతోషంగా ఉందని ఈ సందర్భంగా జనసేన నాయకులు కోటి, పాపారావు, బ్రహ్మయ్య లు తెలిపారు.

## అబ్బో.. ఆయెషా షాబాను!

- జగన్‌తో సెల్ఫీ తీసుకున్న జైళ్ళ శాఖ మహిళా పోలీసు
- ఆయెషాబా అతిపై విమర్శల వెల్లువ

గుంటూరు, మహానాడు:
జగన్ పర్యటనలో జైళ్ల శాఖ ఉద్యోగి అత్యుత్సాహం ప్రదర్శించారు. జైలు బయటి మీడియా సమావేశం వద్ద జగన్ వద్దకు జైళ్ల శాఖలో కానిస్టేబుల్‌గా పని చేస్తున్న ఆయెషాబాను వచ్చారు. అన్న నేను నీ అభిమానిని అంటూ జగన్ వద్ద కేరింతలు కొట్టారు. అంతేకాకుండా జగన్ రెడ్డితో సెల్ఫీ తీసుకున్నారు. ఆయెషాబాను తీరు పట్ల ప్రజానీకం ఆశ్చర్యం వ్యక్తం చేస్తోంది.



## నిత్యావసరాలు పంపిణీ చేసిన మంత్రి భరత్

విజయవాడ, మహానాడు:
వరద ప్రభావిత ప్రాంతాల్లో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ పర్యటించారు. ఊర్మిళా నగర్‌లో నిత్యావసర కిట్లు పంపిణీ చేశారు. కర్నూలు జిల్లా నుండి మంత్రి టి.జి భరత్ ఆధ్వర్యంలో ఎనిమిది వేల నిత్యావసర కిట్లను తెలుగుదేశం పార్టీ (టీడీపీ) ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇంచార్జీలు తీసుకు వచ్చారు. ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యేలతో కలిసి వరద బాధితుల ఇంటికెళ్లి మంత్రి భరత్ పరామర్శించారు.



ప్రజల కష్టాలు తెలుసుకొని అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. వరదలు రావడం ఎంతో బాధాకరమని, కష్ట సమయాల్లో ప్రజలను రక్షించడంలో సీఎం చంద్ర బాబు అనుభవజ్ఞుడని తెలిపారు. పరిస్థితులను చక్కదిద్ద డంలో సీఎం చంద్రబాబును మించిన వారు మరొకరు లేరు... స్వయంగా రంగంలోకి దిగి నిద్రాహారాలుమాని పనిచేసిన సీఎం ఎక్కడా ఉండరన్నారు. కరోనా సమ యంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉండింటే వేలాది మంది బతికేవారని, చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉండటం మనం చేసుకున్న అదృష్టం... ప్రజల ఆశీర్వా దాలు సీఎం చంద్రబాబుపై ఉండాలని కోరారు. వైసీపీ నేతలు విమర్శలు చేయడం తప్ప వరద బాధితులకు సహాయం చేసింది ఏమీ లేదని విమర్శించారు.

## బుడమేరు పూర్వవైభవానికి యాక్షన్ ప్లాన్

- మంత్రి నారాయణ

విజయవాడ, మహానాడు:
విద్యాధర పురం, జక్కంపూడి, కుందా వారి ఖండ్రికలో వరద ప్రభావిత ప్రాంతాల్లో మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ, ఆయన కుమార్తె సింధూర పర్యటించారు. అధికారులతో కలిసి జక్కంపూడి, వైఎస్సార్ కాలనీతో పాటు బుడ మేరు ప్రవహించే మార్గాన్ని పరిశీలిం చారు. వరద తగ్గిన చోట సాయంత్రానికి పారిశుద్ధ్యం సాధారణ స్థితికి తీసుకురావాలని మంత్రి ఆదేశించారు. బుడమేరు ప్రవాహానికి ఉన్న ఆటంకాలను అధిగమించడంపై అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో ఏమన్నారంటే..

10 రోజులపాటు సీఎం తో పాటు మంత్రులు, అధికారులు కష్టపడి వరద ప్రాంతాలను సాధారణ స్థితికి తీసుకువచ్చారు. కొన్ని చోట్ల మినహా దాదాపు అన్ని ప్రాంతాల్లో వరద తగ్గిపోయింది. ఐదు ప్రాంతాల్లో సాయంత్రానికి సాధారణ పరిస్థితి తీసుకొస్తాం. మున్సిపల్, పంచాయతీ రాజ్ శాఖల సమన్వయంతో పారిశుద్ధ్యం మెరుగు పరుస్తాం. 10 వేల మంది పారిశుద్ధ్య కార్మికులు విధుల్లో ఉన్నారు. బుడమేరు ఉండాల్సిన విస్తీర్ణం కంటే చాలా వరకూ కుచించుకు పోయింది. ఆపరేషన్ బుడమేరు ద్వారా



ప్రజలకు ఇబ్బంది లేకుండా యాక్షన్ ప్లాన్ రూపొందిస్తాం.

# అబద్ధాలతోనే పుట్టి పెరుగుతున్న జగన్ రెడ్డి

- మంత్రి అనగాని

అమరావతి, మహానాడు:
గుంటూరు జైలు వద్ద జగన్ తీరు చూసిన ప్రజలు ఆ 11 సీట్లు మాత్రం ఎందుకు ఇచ్చాం అని బాధపడే పరిస్థితి కనిపించిందని రాష్ట్ర రెవిన్యూ, రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. జగన్ అబద్ధంతో జన్మించారు...ఫేక్ తో పెరిగారు.... అసత్యాలతో రాజకీయ జీవితం సాగిస్తున్నరు అనేది ప్రతి రోజూ రుజువు చేసుకుంటున్నాడరన్నారు. దేశంలో సీఎం గా చేసిన ఎవరూ కూడా ఇంత నిస్సిగ్గుగా అబద్దాలు చెప్పలేరు. బురద రాజకీయం చేయలేరని అన్నారు.

బుడమేరు ఎక్కడ ఉంది. బుడమేరు డైవర్షన్ కెనాల్ఎక్కడ




ఉంది. రెగ్యులేటర్ ఎక్కడ ఉంది. గండ్లు ఎప్పుడు ఎక్కడ పడ్డాయి.. కృష్ణా నదీ ప్రవాహాలు ఎలా వచ్చాయి అనేది కనీస అవగాహన లేకుండా జగన్ మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. మొన్నంటే తెలీయక ఏదోదే అన్నాడు అనుకోవచ్చు... కానీ మళ్లీ అదే రాగం తీశారు.

అంటే....జగన్ ఒక ఫేక్ ను పట్టుకుని దాన్ని నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. తెలుగు దేశం పార్టీ కార్యాలయం పై దాడిని కూడా సమర్థించుకునే నీచమైన వ్యక్తి ఒక మాజీ సీఎం అని చెప్పుకోవడానికి కూడా బాగోలేదని అన్నారు. జనం కష్టాల్లో ఉంటే...జైలుకు వెళ్లి క్రిమినల్ ను పరామర్శించే జగన్ కు తమను ప్రశ్నించే హక్కు లేదన్నారు. పంటలు మునిగి ప్రజలు కష్టాల్లో ఉంటే పంటలు దగ్ధం చేసినే చరిత్ర ఉన్నవారికి వద్దకు వెళ్లడం జగన్‌కు మాత్రమే చెల్లిందన్నారు.

6 లక్షల మంది వరదలో చిక్కుకోవడానికి జగన్ చేసిన పాపాలే కారణమని, ముందు దానికి జగన్ ప్రజలను క్షమాపణ కోరాలని మంత్రి అనగాని సత్యప్రసాద్ డిమాండ్ చేశారు.

ఎన్టీఆర్ జిల్లా, ఇబ్రహీంపట్నం పట్నం మండలం, దాములూరు గ్రామం మాదిగ పల్లె లోని వరద బాధితులకు మోడల్ అసోసియేషన్ ఆఫ్ దళిత్ ఎంప్లాయిస్ ఏపీ(మేడ్) సారథ్యంలో 250 కుటుంబాలకు ఒకొక్కరికి 1,000 రూపాయలు విలువ చేసే నిత్యావసర సరుకులు అందచేశారు. ఈ కార్యక్రమం మేడ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం. దేవపాల్ అధ్యక్షతన జరిగింది. తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి, పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ముఖ్య అతిథిగా పాల్గొని, మాట్లాడారు. మేడ్ సేవలు



అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమం లో మేడ్ వ్యవస్థాపకులు శృగారపాటి శ్యామ్ సుందర్, ప్రధాన కార్యదర్శి పొన్నూరు శామ్యూల్ జోబ్, ఏపీపీటీడీ రాష్ట్ర



నాయకులు మొగులూరి అబ్రహం, పెరకలపూడి రమేష్ రావెలా నల్లయ్య, కోడూరి అఖిల్, కొర్రపోలు అనిల్, పల్నాడు రవి, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎన్‌డిఎస్‌ఏ తుది నివేదికను త్వరితగతిన ఇవ్వాల్సిందిగా అడగండి

- సమ్మక్క-సారక్క ప్రాజెక్ట్‌కు ఛత్తీస్‌ఘడ్ నుండి అనుమతుల ప్రక్రియ వేగవంతం చేయండి
- సమ్మక్క-సారక్క ప్రాజెక్ట్ పై కేంద్ర జలసంఘం లేవనెత్తిన అంశాలను వేగవంతంగా నివృత్తి చేయాలి
- త్వరితగతిన భూసేకరణ పూర్తి చేయాలి
- సమ్మక్క సాగర్ ముంపువిషయంలో నష్టపరిహారం విషయమై చత్తీస్ ఘడ్ ప్రభుత్వం తో చర్చలు జరపండి
- లష్కర్‌ల నియామకాలను వేగవంతం చేయాలి
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్,మహానాడు:
మేడిగడ్డ,సుందిళ్ళ,అన్నారం ప్రాజెక్ట్‌లపై జాతీయ ఆనకట్టల భద్రతా సంస్థ నుండి తుది నివేదికను త్వరితగతిన తెప్పించాల్సిందిగా నీటిపారుదల మరియు పౌర సరఫరాల శాఖామంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి నీటిపారుదల శాఖాధికారులను ఆదేశించారు. వానాకాలంలో నిర్వహించాల్సిన పరీక్షలు నిర్వహించి అంతిమ నివేదికను ఎన్‌డిఎస్‌ఏ నిపుణుల కమిటీకి సమర్పించాలని ఆయన చెప్పారు.

బుధవారం ఉదయం జలసౌధలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎన్‌డిఎస్‌ఏ కు అందించాల్సిన తుది నివేదికతో పాటు సమ్మక్క-సారక్క ప్రాజెక్ట్‌కు చత్తీస్‌ఘడ్ నుండి రావాల్సిన అనుమతులు, ముంపుకు గురయిన సమ్మక్క సాగర్ ప్రాజెక్ట్ నష్టపరిహారం విషయంలో చత్తీస్ ఘడ్ ప్రభుత్వంతో చర్చలు తదితర అంశాలపై ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సమ్మక్క-సారక్క ప్రాజెక్ట్‌కు చత్తీస్‌ఘడ్ నుండి పొందాల్సిన అనుమతుల ప్రక్రియను మరింత వేగవంతం చేయాలన్నారు. ఇదే ప్రాజెక్ట్ విషయంలో కేంద్ర జలవనరుల సంఘము లేవనెత్తిన



అంశాలపై సత్వరమే నివృత్తి చేయాలని ఆయన అధికారులకు సూచించారు.

ఛత్తీస్‌ఘడ్‌లో ముంపుకు గురయిన సమ్మక్కసాగర్‌కు నష్టపరిహారం విషయంలో చత్తీస్‌ఘడ్ ప్రభుత్వంతో సంప్రదింపులు జరపాలని ఆయన అధికారులకు చెప్పారు. ముఖ్యంగా ఆరు లక్షల కొత్త ఆయకట్టుకు నీరు అందించేందుకు చేపట్టిన ప్రాజెక్ట్‌ల నిర్మాణాలకు అవసరమైన భూసేకరణను 2025 మార్చి మాసంతానికి పూర్తి చేయాలన్నారు. ఆనకట్టలు,కాలువల భద్రత కు అవసరమైన 1800 మంది లష్కరుల నియామకాలు వెంటనే పూర్తి చేయాలన్నారు. ఈ విషయమై నీటిపారుదల శాఖా ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జ స్పందిస్తూ ప్రక్రియను పూర్తి చేశామని ఆర్థిక శాఖా అనుమతులు పొందాల్సి ఉందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి వివరించగా అక్కడికక్కడే ఆర్థిక శాఖా కార్యదర్శి రామకృష్ణ రావు తో మాట్లాడి వెంటనే మంజూరు చేయాలని ఆదేశించారు.

అదే సమయంలో నీటిపారుదల శాఖాకు ప్రజా ప్రతినిధులు పంపిన విజ్ఞాపనలకు వెంటనే స్పందించి సకాలంలో జవాబు ఇవ్వాలన్నారు. ఇటీవల సంభవించిన వర్షపు విపత్తు ను ప్రస్తావిస్తూ ఆనకట్టలు, కాలువల భద్రతను నిర్లక్ష్యం చేస్తే ఉపేక్షించేది లేదన్నారు. క్షేత్రస్థాయిలో విచారణ జరిపించి చర్యలు తీసుకుంటామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

## కాంగ్రెస్ పాలనలో గాల్లో దీపంలా విద్యావ్యవస్థ


- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్,మహానాడు: సార్లు లేని బడులు, లెక్చరర్లు లేని కాలేజీలు, చివరకు చాక్ పీసులు-డస్టర్లు లేని స్కూల్స్, అద్దె చెల్లించ లేదని కాలేజీలకు తాళాలు, రోడ్లపైకి విద్యార్థులు. పాఠశాలలు ప్రారంభమయి నెలలు గడుస్తున్నా గ్రాంట్స్ విడుదల చెయ్యక పోవడం సిగ్గుచేటు. విద్యాశాఖకు మంత్రి లేడు..శాఖను దగ్గర పెట్టుకున్న ముఖ్యమంత్రి దిక్కు లేడు. పదుల సంఖ్యలో ఢిల్లీకి చెక్కర్లు కొట్టే ముఖ్యమంత్రి మీ సొంత నియోజకవర్గంలో అధ్యాపకులు లేక విద్యార్థులు టీసీలు తీస్కొని వెళ్లిపోతున్నారు. తక్షణం విద్యా శాఖపై ఉన్నత స్థాయి సమీక్ష జరిపి సమస్యలపై దృష్టి పెట్టండి-పిల్లల బంగారు భవిష్యత్‌తో చెలగాటం వద్దు.

## సీఎం బ్రేక్ ఫాస్ట్ స్కీమ్‌ను బొందపెట్టి.. మళ్లీ ఇప్పుడు కావాలంటారా?

- చిన్నారులంటే కాంగ్రెస్ సర్కారుకు ఎందుకింత చిన్నచూపు?
- కాంగ్రెస్ సర్కారు చేసిన పాపం ఊరికే పోదు..
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్,మహానాడు:
బీఆర్ఎస్ హయాంలో అమలైన "సీఎం బ్రేక్ ఫాస్ట్ స్కీమ్"ను అర్ధాంతరంగా బొందపెట్టి.. ఇప్పుడు కేంద్రం ఈ పథకాన్ని మొదలు పెట్టాలని మొర పెట్టుకోవడం విడ్డూరం.. హాస్యాస్పదం.



నాడు తెలంగాణలో విజయవంతంగా నడిచిన ఈ పథకం ఊపిరితీసి.. రాష్ట్రంలోని సుమారు 28 వేల పాఠశాలల్లోని లక్షలాది మంది విద్యార్థుల పొట్ట గొట్టారు. ఇప్పటికే..రైతుబంధు రద్దుచేశారు. రైతు భీమాను రద్దుచేశారు.

కేసీఆర్ కిట్‌ను రద్దు చేశారు. న్యూట్రిషన్ కిట్ రద్దుచేశారు. చివరికి..పిల్లల ఆకలి తీర్చే బ్రేక్ ఫాస్ట్ స్కీమ్ కూడా ఆపేశారు. చిన్నారులంటే కాంగ్రెస్ సర్కారుకు ఎందుకింత చిన్నచూపు.

పేదల ఇళ్లల్లో ఉదయం అల్పాహారం ఉండదనే ఉద్దేశంతోనే విద్యార్థుల కోసం బీఆర్ఎస్ హయాంలో బ్రేక్ ఫాస్ట్ స్కీమ్‌కు శ్రీకారం చుట్టాం. ఉదయం ఇంట్లో ఏమీ తిని రాకపోవడం వల్ల విద్యార్థులు, ప్రార్థన సమయంలోనే కళ్లు తిరిగి పడిపోయిన సంఘటనలు.. క్లాసుల మధ్యలోనే నీరసించిన సందర్భాలు కోకొల్లలు. చిన్నారులకు నాణ్యమైన విద్యతోపాటు.. పౌష్టికాహారం అందించాలన్న సమున్నతమైన ఆలోచన, ఈ పథకం వెనక దాగి ఉందనే విషయాన్ని కాంగ్రెస్ గుర్తించక పోవడం దురదృష్టకరం.

పిల్లలే కాదు.. వారి తల్లిదండ్రుల నుంచి విశేష ఆదరణ పొందిన ఈ పథకానికి సడెన్‌గా బ్రేకులు వేసి ఇప్పుడు కేంద్రం తలుపు తట్టినంత మాత్రాన కాంగ్రెస్ సర్కారు చేసిన పాపం ఊరికే పోదు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

8

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 12, సెప్టెంబర్ 2024 ||


## ప్రతి పేదవాడికి కార్పొరేట్ విద్య


- విద్యపై ఖర్చు దేశ భవిష్యత్తు కు పెట్టుబడి
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



హైదరాబాద్,మహానాడు:
తెలంగాణలోని ఇందిరమ్మ రాజ్యంలో ప్రజాప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, స్కిల్ యూనివర్సిటీని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మరోసారి పునరుద్ఘాటించారు. ప్రతి పేదవాడికి కార్పొరేట్ స్థాయిలో అత్యున్నత విద్యను అందించాలని ప్రజాప్రభుత్వం లక్ష్యంగా ఉందని పేర్కొన్నారు.

ఈ రోజు బాబాసాహెబ్ అంబేద్కర్ సచివాలయంలో జరిగిన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్, స్కిల్ యూనివర్సిటీ భవన నమూనాలను ఉప ముఖ్యమంత్రి పరిశీలించారు. అంతేకాక ప్రతి నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి అనుగుణంగా స్థల సేకరణ అంశంపై అధికారులను ఆరా తీశారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షిల్ స్కూల్స్ ద్వారా రాష్ట్రంలోని దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాలతో పాటు.. ప్రతి పేద విద్యార్థికి అత్యున్నత ప్రమాణాలతో విద్యను అందించేందుకు ప్రజాప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. కేవలం విద్యతోనే జీవన ప్రమాణాలు పెరుగుతాయని అన్నారు. విద్యపై పెట్టే ఖర్చు.. రాష్ట్ర, దేశ భవిష్యత్తు మీద పెట్టే పెట్టుబడిగా భావించాలన్నారు.

ఈ సమీక్షా సమావేశంలో విద్యాశాఖ విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరి బుర్రా వెంకటేశం, ఎస్సీ గురుకులాల కార్యదర్శి అలుగు వర్షిణి, ట్రైబల్ వెల్ఫేర్ కమిషనర్ డాక్టర్ శరత్, గురుకులం సెక్రెటరి సైదులు, సీతాలక్ష్మి ఐఏఎస్ తదితరులు పాల్గొన్నారు.




## వరద బాధితులకు భారీ విరాళం!

**టీడీపీ 'దర్శి' ఇన్‌చార్జి గొట్టిపాటి లక్ష్మిని ప్రశంసించిన సీఎం చంద్రబాబు**

విజయవాడ, మహానాడు:
దర్శి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ(టీడీపీ) ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి సారథ్యంలో దర్శి నియోజకవర్గం నుండి వరద బాధితులకు సేకరించిన విరాళాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి అందజేశారు. దర్శి టౌన్, 5 మండలాలలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఇతర వ్యాపార వర్గాలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి అందజేసిన విరాళాల మొత్తం 37,16,200 రూపాయలు, అదేవిధంగా లక్ష్మి సొంతంగా ఇచ్చిన 10 లక్షలు.. మొత్తం రూ. 47,16200 చెక్కును మండల, టౌన్ పార్టీ నాయకులతో కలిసి లక్ష్మి బుధవారం రాత్రి సీఎంకు అందజేశారు.

ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ కడియాల లలిత్ సాగర్‌ల కృషిని అభినందించారు. నాయకులందరినీ కలుపుకొని ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలనే ఒక దృఢ సంకల్పంతో మీరు చేసిన ఈ ప్రయత్నం అభినందనీయమన్నారు. ఈ విపత్కర పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వానికి అండగా తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి డాక్టర్ లక్ష్మి నాయకత్వంలో మీరంతా కలిసి వచ్చి ఈ భారీ విరాళాన్ని అందజేయడం ప్రశంసనీయమన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, తాళ్లూరు ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, తాళ్లూరు మండల అధ్యక్షుడు ఓబుల్ రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, కురిచేడు మండల అధ్యక్షుడు నెమలయ్య, దర్శి టౌన్ పార్టీ అధ్యక్షుడు యాదగిరి వాసు, ముండ్లమూరు మండల అధ్యక్షుడు కూరపాటి శ్రీనివాసరావు, దొనకొండ మండల అధ్యక్షుడు, నాగులపాటి శివ కోటేశ్వరరావు, టీడీపీ మండల కన్వీనర్ అంజి, పార్టీ నాయకులు కలవకొలను చంద్రశేఖర్, జూపల్లి కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన అందరినీ ఆదుకుంటాం

- ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

వీరులపాడు, మహానాడు:
వరదలకు నష్టపోయిన అందరినీ ఆదుకుంటామని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య భరోసా ఇచ్చారు. ఈ మేరకు ఆమె బుధవారం వీరులపాడు మండలంలో అల్లూరు, పెద్దాపురం, జుజ్జురు, వెల్లంకి గ్రామాల్లో వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. ముంపునకు గురైన పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దశాబ్దాల కాలంలో ఇటువంటి విపత్తును ఎన్నడూ చూడలేదన్నారు. సీఎం చంద్రబాబు కార్యదక్షత వల్లే నేడు ముంపు బాధితులు ఈ విపత్తు నుంచి గట్టెక్కారని సౌమ్య అన్నారు.



అన్ని స్థాయిల్లో ఉన్న అధికారులు వరద సహాయక చర్యల్లోనే ఉన్నారన్నారు. సీఎం చంద్రబాబు పది రోజుల పాటు కలెక్టరేట్లోనే ఉండి వరద సహాయక చర్యలపై పర్యవేక్షించారన్నారు. వరదల వల్ల అపార నష్టం సంభవించిందన్నారు. లక్షలాది ఇళ్ళు నీట మునిగాయని.. మొత్తం వరదల్లో లక్షల మంది ఇబ్బందులు పడ్డారన్నారు.

పంటలు, రోడ్లు, విద్యుత్, ఇరిగేషన్ వ్యవస్థలు దెబ్బతిన్నాయని సౌమ్య పేర్కొన్నారు. ఇంకా ఎన్యూమరేషన్ కొనసాగుతోందని తెలిపారు. నష్టపోయిన ప్రతి రైతు, బాధితులకు కూటమి ప్రభుత్వం పరిహారం అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు కూటమి నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆసియా-పసిఫిక్ మినిస్టీరియల్ కాన్ఫరెన్స్ చైర్మన్‌గా రామ్మోహన్ నాయుడు

- ఏకగ్రీవంగా ఎన్నుకున్న 40 సభ్య దేశాల ప్రతినిధులు
- పౌర విమానయానాన్ని మరింతగా అందుబాటులోకి తీసుకు వస్తానని మంత్రి వెల్లడి



ఢిల్లీ,మహానాడు:
దేశ రాజధాని ఢిల్లీలో జరుగుతున్న రెండో ఆసియా-పసిఫిక్ మినిస్టీరియల్ కాన్ఫరెన్స్ లో సభ్య దేశాల చైర్మన్ ఎన్నిక బుధవారం నిర్వహించారు. ఇందులో ఏపీఎంసీ చైర్మన్ గా కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ను సింగపూర్ దేశం ప్రతిపాదించగా భూటాన్ దేశం మద్దత్తుతో ఆయా దేశాల ప్రతినిధులంతా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశం తరపున దక్కిన ఈ గౌరవాన్ని బాధ్యతగా స్వీకరిస్తానని తెలిపారు. విమానయాన రంగాన్ని ప్రజలకు మరింతగా అందుబాటులోకి తీసుకు రావడంతో పాటు సభ్య దేశాల మధ్య రవాణాను సులభతరం చేసేందుకు తనవంతు కృషి చేస్తానని వెల్లడించారు. ఆకాశ మార్గాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకు వచ్చేందుకు సభ్య దేశాలన్నీ ఉమ్మడిగా కృషి చేద్దామని పిలుపునిచ్చారు.



**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యుడు సుజనా చౌదరి, మైలవరం శాసనసభ్యుడు వసంత కృష్ణ ప్రసాద్ తో కలిసి వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి బాధితులకు నిత్యావసర సరుకులు అందజేసిన గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి.**

# వరదలపై జగన్ బురద రాజకీయం!

- 9 రోజులు అవిశ్రాంతంగా పనిచేసిన సీఎం ఇంటికి చేరుకున్నారు
- సర్కారు సహాయక చర్యలను లోకం చూసింది
- జగన్ లక్ష్యం ప్రభుత్వాన్ని విమర్శించడమే..
- భారతీరెడ్డిది రాత.. జగన్ రెడ్డిది కూత..
- మీరు వ్యాపార భాగస్వాములా..?
- నేను రాజీనామా చేస్తా... మీరూ చేయండి
- తిరువూరు టీడీపీ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు సవాల్



మంగళగిరి, మహానాడు:
వరదలపై జగన్ బురద రాజకీయం చేయడం సిగ్గుచేటని తిరువూరు తెలుగుదేశం పార్టీ(టీడీపీ) ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు అన్నారు. ఈ సందర్భంగా బుధవారం పార్టీ కేంద్ర పార్టీ కార్యాల యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. విజయవాడ ప్రజలు వరదతో అల్లాడుతుంటే సీఎం చంద్రబాబు వారికి అండగా ఉండేందుకు తొమ్మిది రోజులు పగలు, రాత్రి తేడా లేకుండా వారి మధ్యనే ఉంటూ వారిలో భరోసా నింపారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్ నే సీఎంఓగా మార్చుకుని వరద సహాయక చర్యలను పర్యవేక్షించారు. ముంపునకు గురైన ప్రాంతాలన్నీ తెరుకున్న తరువాత మంగళవారం ఇంటి చేరుకున్నారు.

### జగన్ బయటకు వచ్చారు...

మాజీ ఎంపీ నందిగం సురేష్‌ను పరామర్శించేందుకు బుధవారం ఎమ్మెల్యే జగన్ మోహన్ రెడ్డి బయటకు వచ్చారు. జగన్ రెడ్డి బయటకు రావడం కూడా ఒక వార్తే. దాదాపు పది రోజుల నుంచి విజయవాడ పరిసర ప్రాంతాల్లో ఉన్న వరద బీభత్సం, ప్రజల ఇబ్బందులు, రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పునరావాస కార్య క్రమాలు ఇవ్వన్ని దేశంతో పాటు ప్రపంచం మొత్తం చూస్తుంది. కానీ, ప్రజలు విషాదంలో సమయంలో, ఇబ్బందుల్లో ఉన్న సమయాల్లో మొక్కుబడిగా ప్రభుత్వాన్ని విమర్శించడమే లక్ష్యంగా పెట్టుకుని వచ్చి కనిపించి వెళ్ళిపోయారు. మరి ఈ రోజు మందిని వెంట వేసుకుని తీవ్రమైన కేసులో గుంటూరు సబ్ జైలులో ఉన్న సురేష్ ను పరామర్శించేందుకు జగన్ బయటకు వచ్చారు. వాస్తవానికి జైలులో ఉన్న తమ సొంత మనుషులను లేదా తమకు బాగా కావాల్సిన వారిని జైలులో పరామర్శించడం వైఎస్ కుటుంబ సాంప్రదాయం. మూడో తరంలో కూడా ఈ సాంప్రదాయాన్ని కొనసాగించే క్రమంలో నందిగం సురేష్ ను పరామర్శించారు.

### వరద బాధితులకు మొక్కుబడిగా పరామర్శ

విజయవాడ వరద బాధితులు కష్టాల్లో ఉంటే జగన్ రెడ్డి మొక్కుబడిగా పరామర్శించారు. నందిగం సురేష్‌ను పరామర్శించేం దుకు మాత్రం వ్యక్తిగత ఎజెండాతో వెళ్లారు. ఈ రెండిటి మధ్య జగన్ మోహన్ రెడ్డి మనిషా..? మానవత్వం ఉందా..? లేదా..? అనేది ఈ సమాజం ఆలోచించాల్సిన సంఘటన ఒకటి జరుగుతుంది.

కొన్నేళ్ళుగా జగన్ మోహన్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న పులి వెందులలో నాయకత్వం లేని ఒక దశలో పులివెందుల వ్యవహారాలు చూస్తున్న వైఎస్ అవినాష్ రెడ్డిని అరెస్టు చేశారు. జైలుకు వెళ్తారు.. పార్టీని ఎవరూ నడుపుతారు..? అన్న సమయంలో వైఎస్ కుటుంబం అంతా కలిసి ఒక యువకుడిని తెర మీదకు తీసుకువచ్చింది. ఆ యువకుడి పేరు డాక్టర్ వైఎస్ అభిషేక్ రెడ్డి. ఈయన జగన్ మోహన్ రెడ్డికి పెద్దనాన్న వైఎస్ ప్రకాష్ రెడ్డికి మనవడు. ఈ వైఎస్ అభిషేక్ రెడ్డి పులివెందులలో జగన్ మోహన్ రెడ్డి కోసం పనిచేసి రాజకీయంగా ఇబ్బందుల్లో ఉన్నప్పుడు వచ్చి ప్రచారం చేసిన వ్యక్తి. ఇప్పుడు ఎక్కడ కనపడని పరిస్థితి. జగన్ రెడ్డికి తమ్ముడి వరుస అయ్యే అభిషేక్ రెడ్డి ఎక్కడ ఉన్నాడో జగన్ రెడ్డి సమాధానం చెప్పాలి.

హైదరాబాద్ న్యూరో హాస్పటల్‌లో ఐదు రోజుల నుంచి కోమాలో ఉన్న మాట నిజమా..? అబద్ధమా..? అభిషేక్ రెడ్డికి పరిస్థితి అలా ఉంటే నువ్వు కానీ.. భారతి రెడ్డి కానీ పరామర్శించిన దాఖాలాలు ఉన్నాయా..? విజయవాడ వరద బాధితుల విషయంలో ప్రభుత్వాన్ని విమర్శించే లక్ష్యంతోనే వచ్చావ్.. అలాగే నందిగం సురేష్ విషయంలో అమరావతి విధ్వంసంలో కానీ, ప్రకాశం బ్యారేజీని ధ్వంసం చేసే కుట్రలో కానీ నువ్వు రూపొందించిన ఒక నేర ప్రణాళికను అమలు చేసే నీ భాగస్వామి అయిన నందిగం సురేష్ కోసమే బయటకు వచ్చావ్... కుటుంబ సభ్యుడు కోమా ఉంటే జగన్ రెడ్డి కానీ... భారతీ రెడ్డి కానీ... ఎందుకు వెళ్లలేదు? దీనికి జగన్ రెడ్డి సమాధానం చెప్పాలి.

### భారతి రాత.. జగన్ రెడ్డి కూత..

కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత వీరి పని ఏంటంటే భారతి రెడ్డిది రాత.. జగన్ రెడ్డిది కూత.. అన్న చందంగా నడుస్తోంది. భారతి రాస్తుంది.. జగన్ రెడ్డి కూస్తారు.. ఈ తరహాలోనే వారి అనుకూల పత్రికలో ప్రకాశం బ్యారేజీ పిల్లర్ ను ఢీ కొట్టిన బోటు యజమాని వక్కలగడ్డ ఉషాద్రి లోకేష్ సన్నిహితుడు అని రాసుకున్నారు. ఉషాద్రి లోకేష్ ఎందుకు కలిశారంటే.. కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ నిర్వహిస్తూ, ప్రజల సమస్యలు తెలుసుకుంటూ.. ఆ సమస్యల పరిష్కరం కోసం అందరిని కలుస్తున్నారు. ప్రజాదర్బర్ లో ఎవరైన రావొచ్చు.. అందరూ వస్తున్నారు.. దానికి సాక్ష్యం ఏంటంటే ఈ బోట్ల యజమాని అయిన ఉషాద్రి ప్రజా దర్బార్ లో లోకేష్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. పడవల తాలుకా సమస్య తెలియజేసి వెళ్లారు. ఆ ఫోటోను వాడుకుని భారతి రెడ్డి రాస్తారు.. జగన్ రెడ్డి కూస్తారు.

### మీరు వ్యాపార భాగస్వాములా..?

కుటుంబ సభ్యుల్లో మీ కోసం పనిచేసిన ఒకరు హాస్పిటల్ మంచంపై చావు బతుకుల్లో ఉన్నప్పుడు పరామర్శించలేదు. మీరు రాజకీయ ప్రయోజనాలే లక్ష్యంగా.. లేదా డబ్బే లక్ష్యంగా పని చేస్తారా? అసలు మీరు వ్యాపార భాగస్వాములా..? అర్థం కావట్లేదు..

### ప్రజా సమస్యలు అసెంబ్లీలో ప్రస్తావించాలి

సాధారణంగా ఒక నాయకుడు శాసనసభలోనో.. పార్లమెంటు లోనో సభ్యుడై ఉన్నప్పుడు ప్రజా సమస్యలను శాసనసభ వేదికగా మాట్లాడేందుకు ప్రయత్నించి ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తారు. గత అసెంబ్లీ సమావేశాలకు దుమ్మా కొట్టిన జగన్ మోహన్ రెడ్డి ఈ రోజు గుంటూరు జైలు దగ్గర సందర్భంతో పని లేకుండా చేయూత గురించి, రకరకాల పథకాల గురించి మాట్లాడారు. ఈ పథకాల న్నిటికీ సంబంధించి శాసన సభలో దాదాపు అన్ని విషయాల మీద మా ప్రభుత్వం శ్వేతపత్రాలు విడుదల చేసింది. చర్చకు అవకాశం కూడా ఇచ్చింది. ఆ రోజు పారిపోయి.. ఈ రోజు నాలుగు పేపర్లు పట్టుకుని ఆ పథకం ఇవ్వలేదు.. ఈ పథకం ఇవ్వలేదు.. అంటూ మాట్లాడుతున్నారు.

### నేను రాజీనామా చేస్తా... మీరూ చేయండి

మా ప్రభుత్వం ఏర్పడిన ఈ మూడు నెలల్లోనే నిజంగా మీరు అనుకున్నట్టు మా ప్రభుత్వానికి, మా కూటమికి ఈ ప్రజలు ఇచ్చిన చరిత్రలో నిలిచిపోయిన తీర్పును పట్ల ఏమైనా అనుమానం ఉంటే తిరువూరు ఎమ్మెల్యేగా ఎన్నికైనా నేను రాజీనామా చేస్తా.. పులివెందుల ఎమ్మెల్యేగా ఎన్నికైనా నువ్వు రాజీనామా చేయి.. మళ్ళీ పోటీ చేద్దాం.. ప్రజామద్దతు, ప్రజల అమోదం ఎవరికి ఉందో ప్రజలనే అడుగుదాం.

పత్రిక ఉందని, చానల్ ఉందని, 24 గంటలు అబద్దాలతో పబ్బం గడిపే నాయకులు ఉన్నారని ఇష్టం వచ్చినట్లు రాయటం, మాట్లాడడం జరిగితే చట్ట పరిధిలో ఎవరిని వదిలే ప్రసక్తే లేదు. జగన్ రెడ్డి రాజకీయ నాటకాన్ని ప్రజలందరూ గమనిస్తున్నారు.

వరద బాధితుల పరామర్శకు సమయం కేటాయించని జగన్ రెడ్డి, కుటుంబ సభ్యుడు అభిషేక్ రెడ్డి ఐదు రోజులుగా చావుబతుకుల్లో ఉంటే అటూ వైపు కూడా చూడని భారతి, జగన్ రెడ్డిలు నందిగం సురేష్ కోసం జైలు వరకు వెళ్ళారంటే రాబోయే రోజుల్లో జగన్ మోహన్ రెడ్డి ఆలోచనలు, ప్రణాళికలు ఏంటో తెలుస్తుంది కాబట్టి ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని మ్మెల్యే కొలికపూడి కోరారు.

## మోహన్‌బాబు వర్సిటీకి యూజీసీ అనుమతి ఎలా ఇచ్చింది?

- బిల్డింగులు లేకుండానే పర్మిషన్ ఎలా ఇచ్చారు?
- ఏసీబీ, విజిలెన్స్ విచారణ జరపాల్సిందే
- కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్, రాష్ట్ర మంత్రి లోకేష్‌కు ఏపి పేరెంట్స్ అసోసియేషన్ బహిరంగలేఖ

విజయవాడ, మహానాడు:
రాష్ట్రంలో ప్రైవేట్ విద్యాలయాలు ఫీజుల పేరిట భారీ దోపిడీకి తెరతీశాయి. కొన్ని పాఠశాలలు, కళాశాలలు సేవ దృక్పథంతో నడుపుతుండగా మరికొంత మంది వ్యాపార దృష్టితో స్థాపించారన్న విమర్శలు వెల్లువెత్తున్నాయి. అకాడమిక్ ప్రారంభంలో రాష్ట్రంలో పలు చోట్ల 'ఫీజు' వివాదాలు సర్వసాధారణంగా మారాయి. తాజాగా మరో 'ఆవేదన' వెలుగులోకి వచ్చింది. మోహన్ బాబు యూనివర్సిటీపై ది పేరెంట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ పేరిట కేంద్ర విద్యాశాఖ మంత్రికి లేఖ వెళ్ళింది. ఆ వివరాలు యథాతథంగా....

గౌరవనీయులైన శ్రీ ధర్మేంద్ర ప్రధాన్ గారికి
కేంద్ర విద్యా శాఖ మంత్రి వర్యులు

మోహన్ బాబు యూనివర్సిటీలో...
కన్వీనర్ కోట కింద సీటు పొందిన విద్యార్థి చెల్లించాల్సిన ఫీజులు

కన్వీనర్ కోటా కింద ఇంజనీరింగ్ ఫీజు– రూ. 103000
బిల్డింగ్ ఫీజు– రూ. 37000 (కచ్చితంగా చెల్లించాలి)

(బిల్డింగ్ లేకుండానే యూజీసీ ఏఐసిటి ఏ పి హెచ్ ఆర్ సి కళాశాల,
యూనివర్సిటీకి ఎలా అనుమతించింది? మేమెందుకు చెల్లించాలి? ఏ చట్టం చెబుతుంది?)

- ఐటి ఫీజు – రూ. 8000 (కచ్చితంగా చెల్లించాలి)
- బస్సు ఫీజు – రూ. 26000
- యూనిఫామ్ ఫీజు – రూ.10,500 (కచ్చితంగా చెల్లించాలి)
- డే స్కాలర్ మెస్ ఫీజు – రూ. 20,000 (కచ్చితంగా చెల్లించాలి)

మొత్తంచెల్లించాల్సింది – రూ.205000 (సంవత్సరానికి)

ఇదే పరిస్థితి అన్ని ప్రైవేటు యూనివర్సిటీ లు,కాలేజీ లో ఉంది. ఇదెక్కడి న్యాయం? ఈ యూనివర్సిటీలకు యూజీసీ ఎలా అనుమతి ఇచ్చిందో చెప్పాలి. ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ వారే సమాధానం చెప్పాలి. 2023 –24 సంవత్సరంలో



గుర్తింపు పొందిన నాలుగు యూనివర్సిటీలకు ఒక రకమైన ఫీజు.. పాత ప్రవేట్ యూనివర్సిటీలో ఒకరకమైన ఫీజు!

ఒక్కో ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలకీ ఒక్కొక్క రకమైన ఫీజు. కనిష్ఠ రుసుం రూ. 43,000, గరిష్ఠంగా ?1 లక్షను సిఫార్సు చేసినట్టు నివేదికలు సూచిస్తున్నాయి. మెజార్టీ కాలేజీలు రూ.43,000 కేటగిరీ కిందకు వస్తాయి.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ వారి కన్వీనర్ కోట ద్వారా అనుమతి పొందిన కొత్త ప్రైవేటు వర్సిటీలకు, ఇంజనీరింగ్ కాలేజీలు, డిగ్రీ కాలేజీల మధ్య ఫీజులు నిర్ణయం, భారీ వ్యత్యాసం కారణమైన ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ వ్యవహారంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జోక్యం చేసుకొని ఏసీబీ, విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ ద్వార సమగ్ర విచారణ జరపాలి.



**నరసరావుపేట పట్టణ పొదుపు సంఘా మహిళలు వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయనిధికి విరాళంగా రూ. 1.20 లక్షల చెక్కును నరసరావుపేట నియోజకవర్గం శాసనసభ్యుడు డాక్టర్ చదలవాడ అరవింద బాబుకి బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట టూ టౌన్ పొదుపు సంఘ అధ్యక్షురాలు షేక్ అఖిల, పొదుపు సంఘ మహిళలు పాల్గొన్నారు.**

## రాహుల్ రిజర్వేషన్ల వ్యతిరేకి

- రాజ్యాంగం అమలు అయిన నుండి బీసీ రిజర్వేషన్లు అమలు చేయలేదు
- బహుజన సమాజం కోసం కొట్లాడే ఒకే ఒక్క నాయకురాలు మాయావతి
- బీఎస్పీ సెంట్రల్ కో ఆర్డినేటర్ రామ్ జీ గౌతమ్

హైదరాబాద్,మహానాడు:
కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ రిజర్వేషన్‌ల వ్యతిరేకి అని బీఎస్పీ సెంట్రల్ కో ఆర్డినేటర్, రాజ్య సభ సభ్యులు రాంజీ గౌతమ్ తీవ్రంగా విమర్శించారు. తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ముఖ్య కార్యకర్తల సమావేశం లో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

స్వాతంత్ర్యం వచ్చిన నుండి రాజ్యాంగం అమలు అయిన నుండి బీసీ



రిజర్వేషన్ లు అమలు చేయలేదన్నారు నలబై మూడు సంవత్సరాల పాటు బీసీ లు అన్ని రంగాల్లో వారి వాటా ను కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. అమెరికా పర్యటనలో ఈ దేశంలో అధికారంలోకి వస్తే, రిజర్వేషన్‌లు తొలగిస్తామని మాట్లాడిన తీరును తీవ్రంగా తప్పు పట్టారు. బీజేపీ, కాంగ్రెస్‌లు రెండూ పార్టీలు రాజ్యాంగం ను రద్దు చేయాలని కుట్ర చేస్తున్నాయని అన్నారు.

ఈ దేశంలో కుల గణన వెంటనే చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో ఎస్సీ వర్గీకరణ ద్వారా ఎస్సీ లను విడదీయాలనీ బీజేపీ కుట్ర చేస్తుందని అన్నారు. దేశంలో ఎస్సీ లను విభజించి పాలించు అనే కుట్ర తో బీజేపీ ఆలోచిస్తుందని అన్నారు. దేశంలో రాష్ట్రములో మహిళ లపై మానభంగాలు జరుగుతుంటే, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నాయి అన్నారు దళిత ప్రజల పై అమానుషమైన దాడులకు కాంగ్రెస్ బీజేపీ లే కారణమన్నారు. మాయావతి దేశంలో బహుజన సమాజం కోసం కొట్లాడే ఒకే ఒక్క నాయకురాలు అని అన్నారు.

ఈ సమావేశం లో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ సభాధ్యక్షత వహించగా.. ఆంధ్రప్రదేశ్ కో ఆర్డినేటర్ పూర్ణ చందర్ రావు, బాలన్న, ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు పరం జ్యోతి, తెలంగాణా ఉపాధ్యక్షులు శ్రీ రామ్ కృష్ణ, ప్రధాన కార్యదర్శి లు ఇబ్రాం శేఖర్, బోడపట్ల ఈశ్వర్, అడ్వకేట్ నిషాని రామచంద్రం, గుండెల ధర్మేందర్, మేడి ప్రియదర్శిని, అనిత రెడ్డి, బోయిని చంద్ర శేఖర్ ముదిరాజ్ అంకని భాను, ఆంధ్రప్రదేశ్ అధికార ప్రతినిధి వందన్ కుమార్, ఉపాధ్యక్షులు గౌతమ్ బందెల, ప్రధాన కార్యదర్శి మల్లికల్, నాయిని ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు

జనం గుండె చప్పుడు

# మహానాడు

9

www.mahanaadu.com


డిజిటల్ న్యూస్ పేపర్ ‖ గురువారం 12, సెప్టెంబర్ 2024 ‖



డా.కె.ఎల్.పి.పబ్లిక్ స్కూల్, గుంటూరు విద్యార్థులు రూ.1,84,500/-



అమెరికా కమ్మ సంఘం తరపున శ్రీనివాస్ వుయ్యూరు, కాకర్ల శ్రీనివాస్, కొల్ల అశోక్ బాబు రూ.30.00 లక్షలు













## వరద బాధితుల కోసం

# వెల్లువెత్తిన విరాళాలు


### సచివాలయంలో సీఎం చంద్రబాబును కలిసి చెక్కులు అందజేసిన పలువురు దాతలు

అమరావతి, సెప్టెంబర్ 11,మహానాడు:

వదర బాధితులకు సాయం అందించేందుకు బుధవారం కూడా దాతలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని బుధవారం రాష్ట్ర సచివాలయంలో కలిసి పలువురు విరాళాలు అందజేసి దాతృత్వం చాటుకుంటున్నారు. వ్యాపార ప్రముఖులు, పార్టీ నేతలతో పాటు సామాన్యులు సైతం విరాళాలు అందించేందుకు ముందుకొచ్చారు. వీరికి సీఎం చంద్రబాబు నాయుడు ధన్యవాదాలు తెలిపారు. సమాజం నుంచి ఇంత స్పందన వస్తుందని తాను ఊహించలేదని అన్నారు. స్కూలు పిల్లలుసైతం కదలివచ్చి విరాళాలు ఇవ్వడం గొప్ప విషయం అని సిఎం అన్నారు.

**విరాళాలు అందించిన వారిలో....**


1. సంధ్యా మెరైన్స్ తరపున కెవి ప్రసాద్ రూ.1.00 కోటి
2. జివిపిఆర్ ఇంజనీర్స్ లిమిటెడ్ ఛైర్మన్ జి.ఎస్.పి. వీరారెడ్డి, ఎండి శేఖర్ రెడ్డి రూ.1.00 కోటి
3. ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ఛైర్మన్ సత్య ప్రకాష్ సింగ్ రూ.86.00 లక్షలు
4. వైశాఖి ఫౌండేషన్ తరపున ఎల్లంకి రవికుమార్ రూ.50.00 లక్షలు
5. దర్శి అసెంబ్లీ నియోజకవర్గం ప్రజల తరపున రూ.37,16,200/-
6. దర్శి అసెంబ్లీ నియోజక వర్గం టి.డి.పి. నాయకులు శ్రీమతి గొట్టిపాటి లక్ష్మీ రూ.10.00 లక్షలు
7. అమెరికా కమ్మ సంఘం తరపున శ్రీనివాస్ వుయ్యూరు, కాకర్ల శ్రీనివాస్, కొల్ల అశోక్ బాబు రూ.30.00 లక్షలు
8. మోడల్ డైరీ ఎండి పి ధన ప్రకాష్ రూ.30.00 లక్షలు
10. మణిపాల్ హాస్పిటల్స్ క్లస్టర్ డైరెక్టర్ డా. సుధాకర్ కంటిపూడి, అసోషియేట్ డైరెక్టర్ జె.రామాంజనేయ రెడ్డి రూ.25.00 లక్షలు
11. ఆఫ్రికా కెన్యా టిడిపి తరపున బొబ్బా శివ ప్రకాష్ రూ.20.00 లక్షలు
12. హైద్రాబాదుకు చెందిన ది సిటిజన్ కో-ఆపరేటివ్ సొసైటీ ఛైర్మన్ రాజు, ఎం.డి. కె.వి.సుబ్బయ్య రూ.10.00 లక్షలు
13. విజయవాడ ఆర్థోపెడిక్స్ సొసైటీ తరపున డా.వాసు రూ.5.00 లక్షలు
14. రూ.5.00 లక్షలు చొప్పున ఎ.చంద్రమౌళిబీ పి పార్థసారథి
15. రోటరీ క్లబ్, అమరావతి తరపున డా.హర్ష రూ.3.00 లక్షలు
16. డా.కె.ఎల్.పి.పబ్లిక్ స్కూల్, గుంటూరు విద్యార్థులు రూ.1,84,500/-
17. స్టేట్ కార్పెంటర్ వర్కర్స్ యూనియన్, అమరావతి ప్రెసిడెంట్ పి.నాగేశ్వర రెడ్డి రూ.1,15,000/-
18. రూ.1,00,116/- చొప్పున ఇస్రో రిటైర్డ్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున జి వెంకటేశ్వర్లుబీ సిహెచ్ మస్తాన్ రావు
19. రూ.1.00 లక్ష చొప్పున కె నిషాంత్‌బీ డాక్టర్ తరు కాకానిబీ సిహెచ్ ఖాజావలి, విజయవాడ రాయల్ హెూస్పటల్స్ తరపున డా.రాజశేఖర్ రెడ్డి













# కాంక్రీట్ పోలీసింగ్ అవసరం

- డ్రగ్స్‌పై ఉక్కుపాదం
- 50 ఎకరాల్లో వరంగల్ లో మరో పోలీస్ స్కూల్
- 50 ఎకరాల్లో హైదరాబాద్‌లో పోలీసుల పిల్లల కోసం రెసిడెన్షియల్ పోలీస్ స్కూల్
- ఇది ఉద్యోగ బాధ్యత కాదు.. ఇది భావోద్వేగం
- ఎఫ్టీఎల్, బఫర్ జోన్ పరిధిలో నిర్మాణాలను రెగ్యులరైజ్ చేసే ప్రసక్తే లేదు
- పోలీస్ అకాడమీలో పాసింగ్ అవుట్ పరేడ్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- పోలీస్ అకాడమీలో క్రీడాభవనాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్,మహానాడు:

యువత ప్రాణత్యాగాలతో తెలంగాణ సాధించుకున్నాం.తెలంగాణ వచ్చినా గత తొమ్మిదేళ్లలో నిరుద్యోగుల ఆకాంక్షలు నెరవేరలేదు. ప్రజల మద్దతుతో రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడింది. అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే 30వేల ఉద్యోగాలను భర్తీ చేశాం. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ను ప్రక్షాళన చేశాం. గ్రూప్ 2 పరీక్ష వాయిదా వేసి నిరుద్యోగులకు అనుకూలంగా నిర్ణయం తీసుకున్నాం. తెలంగాణలో నిరుద్యోగ యువకులు ఉత్సాహంతో పరీక్షలకు సిద్ధం అవుతున్నారు.

వ్యసనాలకు బానిసలైన కొంతమంది... డ్రగ్స్, గంజాయి, సైబర్ నేరాలకు పాల్పడుతున్నారు. డ్రగ్స్ పై ఉక్కు పాదం మోపాలి. మీ అందరిని చూస్తోంటే తెలంగాణ డ్రగ్స్ రహితంగా మారుతుందన్న నమ్మకం కలుగుతోంది. ఇది ఉద్యోగ బాధ్యత కాదు.. ఇది భావోద్వేగం.



తెలంగాణను పునర్నిర్మించి, భవిష్యత్ తరాలకు బాటలు వేయాల్సిన బాధ్యత మనపై ఉంది ఏ సమస్య వచ్చినా ముందుగా అందుబాటులో ఉండేది పోలీసులే. డ్రగ్స్ , గంజాయిపై ఉక్కు పాదం మోపుతాం..

డ్రగ్స్ పేరు వింటేనే వెన్నులో వణుకు పుట్టాలి. తెలంగాణను కాపాడుకునేందుకే ఖాకీ డ్రస్సులనే విశ్వాసం ప్రజలకు కల్పించండి. 50 ఎకరాల్లో హైదరాబాద్ లో పోలీసుల పిల్లల కోసం రెసిడెన్షియల్ పోలీస్ స్కూల్ ఏర్పాటు చేస్తాం. 50 ఎకరాల్లో వరంగల్ లో మరో పోలీస్ స్కూల్ ఏర్పాటు చేస్తాం. రాబోయే రెండేళ్లలో హైదరాబాద్ లో పోలీస్ స్కూల్ ఏర్పాటు పూర్తయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలి.

కాస్మెటిక్ పోలీసింగ్ కాదు.. కాంక్రీట్ పోలీసింగ్ అవసరం. ఫ్రెండ్లీ పోలీసింగ్ బాధితులకు మాత్రమే నేరస్తులకు కాదు. మా ప్రభుత్వం పెట్టుబడులు తీసుకురావడమే కాదు.. రైతన్నలు, నేతన్నలు, గీతన్నలను ఆదుకుంటోంది. కేవలం 28రోజుల్లోనే 22 లక్షల 22 వేల 685 రైతుల ఖాతాల్లో రూ.18వేల కోట్లు వేసి రుణమాఫీ చేసాం.

కడుపు కట్టుకుని నిధులు సేకరించి, రుణమాఫీ చేసి రైతుల కళ్లల్లో ఆనందం చూస్తున్నాం. హైడ్రాపై కొందరు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు. చెరువులు, కుంటలు, నాలాల ఆక్రమణల వల్లే



వరదలు వస్తున్నాయి. వరదలతో పేదల జీవితాలు అతలాకుతలం అవుతున్నాయి. అందుకే చెరబట్టిన వారి నుంచి చెరువులను విడిపిస్తున్నాం అవసరమైతే ఆక్రమణదారులను జైలుకు పంపేందుకూ వెనకాడం. ఆక్రమించుకున్న చెరువులను స్వచ్చందంగా వదలాలని ఆక్రమనదారులకు నేను విజ్ఞప్తి చేస్తున్నా. లేకపోతే చెరువులలోని అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేసి తీరుతాం.

నాలాల ఆక్రమణలను నిరభ్యంతరంగా కూల్చేస్తాం. ఆక్రమణలు తొలగించి మూసీని ప్రక్షాళన చేస్తాం. మూసీ నాలాల్లో ఉన్న శాశ్వత నివాసదారులకు డబుల్ బెడ్రూం ఇండ్లు అందిస్తాం. నివాసితులైన 11వేల మందిలో ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వం పునరావాసం కల్పిస్తుంది. ఎఫ్టీఎల్, బఫర్ జోన్ పరిధిలో నిర్మాణాలను రెగ్యులరైజ్ చేసే ప్రసక్తే లేదు.





## సీఎం బ్రేక్ ఫాస్ట్ స్కీంను ఫార్స్‌గా మార్చిందే మీరు

### అల్పాహార పథకాన్ని ఆరంభ శూరత్వం చేసింది మీరే
### మీ నిర్వాకంతోనే 34వ స్థానంలో తెలంగాణ విద్యారంగం

### అబద్దాలకు అంబాసిడర్‌గా మారిన కేటీఆర్

### కేటీఆర్ ట్వీట్ పట్ల సీతక్క ఆగ్రహం

హైదరాబాద్,మహానాడు: అబద్దాలకు అంబాసిడర్‌గా మారిన కేటీఆర్ సీఎం బ్రేక్‌ఫాస్ట్ స్కీం విషయంలో అవాకులు చవాకులు పేలుతున్నారు. మీ ట్వీట్టర్‌లో పేర్కొనట్లుగానే సీఎం బ్రేక్ ఫాస్ స్కీంను ఫార్స్‌గా మార్చిందే మీరు. తొమ్మిదన్నరేళ్లు అధికారంలో ఉండి ఏనాడు ప్రభుత్వ పాఠశాల పిల్లల ఆకలిని పట్టించుకోని మీరు.. ఎన్నికల షెడ్యూల్‌కు కేవలం మూడంటే మూడు రోజుల ముందే మొక్కుబడిగా వేళ్ల మీద లెక్కబెట్టేటన్ని పాఠశాలల్లో ప్రారంభించి చేతులు దులుపుకున్నారు. ఎలాంటి మార్గదర్శకాలు, ఎటువంటి బడ్జెట్ కేటాయింపులు లేకుండానే, ఎన్నికల లబ్ధి కోసం హడావుడిగా సీఎం బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని ప్రవేశపెట్టి నయా పైసా ఖర్చు చేయకుండా ఆరంభ శూరత్వంగా మార్చి పురిట్లోనే చంపేసారు. ఏజెన్సీలకు మీరు పడ్డ రూ.3.5 కోట్లను ప్రజా ప్రభుత్వం చెల్లించింది.

మీ పాలనలో విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించి, ఇప్పుడు పేద పిల్లల మీద ప్రేమ ఒలుక బోస్తున్నారు. తెలంగాణ ఏర్పడే నాటికి ప్రభుత్వ పాఠశాలల్లో 24.85 లక్షల మంది విద్యార్థులుంటే..మీరు దిగి పోయే నాటికి 18.06 లక్షలకు విద్యార్థుల సంఖ్య పడిపోయింది. అది మీ నిర్వాకం. మీరు ప్రభుత్వ విద్యను అంత ఉద్ధరిస్తే విద్యా రంగంలో మన రాష్ట్రం 34 వ స్థానంలోకి ఎందుకు దిగజారింది? ఆ పాపం మీది కాదా? దేశవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో అల్పాహార పథకాన్ని అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వమే నియమించిన నిపుణుల కమిటీ సిఫార్సు చేసింది. ఆ నివేదికను గుర్తు చేస్తూ..బ్రేక్ ఫాస్ట్ స్కీంను ప్రవేశ పెట్టాలని కేంద్రాన్ని కోరితే మీకొచ్చిన అభ్యంతరం ఏంటో? కేంద్రం మీద ఈగ కూడా వాలనీయకుండా ఎందుకు కాపాడుతున్నారు? రాష్ట్రాల నుంచి పన్నులు, శిస్తుల రూపంలో కేంద్రానికి నిధులు వెళుతున్నప్పుడు, కేంద్రం నుంచి నిధులు అడిగితే మీకెందుకు ఉలికి పాటు?

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ||గురువారం 12, సెప్టెంబర్ 2024||



## 'కళింగ' పెద్ద హిట్ అవ్వాలని కోరుకుంటున్నాను...ఎంపీ రఘునందన్ రావు

కిరోసిన్ సినిమాతో మంచి పేరు తెచ్చుకున్న ధృవ వాయు ఇప్పుడు 'కళింగ'తో హీరో మరియు దర్శకుడిగా రాబోతున్నారు. బిగ్ హిట్ ప్రొడక్షన్స్ పతాకంపై దీప్తి కొండవీటి, పృథ్వీ యాదవ్ నిర్మించిన ఈ సినిమాపై ఇప్పటికే మంచి బజ్ ఏర్పడింది. టీజర్, పోస్టర్‌లు, గ్లింప్స్, సాంగ్స్ అన్నీ కూడా అందరినీ ఆకట్టుకున్నాయి. సెప్టెంబర్ 13న విడుదల కాబోతోన్న ఈ చిత్రం ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ నేత, ఎంపీ రఘునందన్ రావు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో... బీజేపీ నేత, ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ..లి 'ఎవరు ఎంత బిజీగా ఉన్నా.. రోజంతా ఉన్న అలసటను తీర్చుకోవడానికి సినిమాలు చూడటం అనేది మన కల్చర్‌లో భాగం. కరోనా తరువాత అందరూ ఓటీటీకి అలవాటు పడ్డారు. తెలుగు చిత్ర పరిశ్రమలో ఇప్పుడు ఎక్కువగా ప్రయోగాలు వస్తున్నాయి. చిన్న చిత్రాలు పెద్ద విజయాన్ని సాధిస్తున్నాయి. టీజర్, ట్రైలర్ చూస్తే భయపెట్టించేలా ఉన్నాయి. ఈ మూవీ కూడా భారీ విజయాన్ని సాధించాలని కోరుకుంటు న్నాను. ఈ సినిమాను తీసిన ధృవ, నిర్మాతలకు మంచి లాభాలను రావాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.







## ఉత్సవం కాన్సెప్ట్ చాలా నచ్చింది: అనిల్ రావిపూడి

దిలీప్ ప్రకాష్, రెజీనా కసాండ్రా లీడ్ రోల్స్ లో అర్జున్ సాయి రచన, దర్శకత్వం వహించిన తెలుగు డ్రామా 'ఉత్సవం'. హార్న్‌బిల్ పిక్చర్స్‌పై సురేష్ పాటిల్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రకాష్ రాజ్ , నాజర్, రాజేంద్రప్రసాద్, బ్రహ్మానందం కీలక పాత్రలు పోషిస్తున్నారు. టీజర్, ట్రైలర్ సాంగ్స్ తో ఈ సినిమా ఇప్పటికే పాజిటివ్ బజ్ క్రియేట్ చేసింది. మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ ద్వారా ఈ సినిమా ఏపీ, తెలంగాణలో గ్రాండ్ గా రిలీజ్ కాబోతోంది. సెప్టెంబర్ 13న సినిమా ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ నేపథ్యంలో టీం ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. బ్లాక్ బస్టర్ డైరెక్టర్ అనిల్ రావిపూడి ముఖ్య అతిథిగా హాజరైన ఈ ప్రీరిలీజ్ ఈవెంట్ చాలా గ్రాండ్ గా జరిగింది. అనిల్ రావిపూడి మాట్లాడుతూ.. ఉత్సవం సినిమా కాన్సెప్ట్ చెప్పినపుడే నాకు బాగా నచ్చింది. నాటకరంగం, రంగస్థలం బ్యాక్ డ్రాప్ లో డైరెక్టర్ అర్జున్ సాయి చాలా బ్యూటీఫుల్ గా స్క్రిప్ట్ చేశారు. నాటకం గురించి ఈ జనరేషన్ కి కొద్దిగా తక్కువ తెలుసుంటుంది. నాటకం నుంచి చాలా గొప్ప నటులు సినిమా రంగాన్ని ఏలారు. నాటకం అమ్మలాంటింది. సినిమా ఆ అమ్మ నుంచి జన్మ తీసుకున్న బిడ్డలాంటింది. మీ కష్టానికి తగిన ఫలితం రావాలి. దర్శక నిర్మాతలకు నా స్పెషల్ విషెస్. దిలీప్ కి ఇది ఫస్ట్ ఫిల్మ్. విష్ యూ ఆల్ ది బెస్ట్. రెజీనా మంచి రోల్స్ చేస్తుంటారు. ఇది మంచి సక్సెస్ అవ్వాలని కోరుకుంటున్నాను. అనూప్ మ్యూజిక్ అంటే నాకు ఇష్టం. బ్రహ్మానందం గారి గ్లింప్స్ చూసి షాక్ అయ్యాను. ఆయన్ని ఇంకా మంచి మంచి పాత్రల్లో మనం ఉపయోగించుకోవాలి. రాజేంద్రప్రసాద్ గారు నాకు ఇష్టమైన నటులు. ఉత్సవం పోస్టర్ చూస్తుంటే చాలా హ్యాపీగా వుంది. ఇందులో వుండే దాదాపు అందరి నటులతో వర్క్ చేశాను. టీంలో అందరికీ నా బెస్ట్ విషెస్. ఉత్సవం మంచి విజయో త్సవం జరుపుకోవాలని కోరుంటున్నాను' అన్నారు.

## బెంగళూరులో "గీతా శంకరం" రెగ్యులర్ షూటింగ్



ఎస్.ఎస్.ఎం.జి ప్రొడక్షన్స్ పతాకంపై ముఖేష్‌గౌడ-ప్రియాంక శర్మ జంటగా రుద్ర దర్శకత్వంలో ప్రముఖ వ్యాపారవేత్త కె. దేవానంద్ నిర్మిస్తున్న ప్రేమకథా కావ్యం 'గీతా శంకరం'. ప్రస్తుతం రెగ్యులర్ షూటింగ్ బెంగళూరులో జరుపుకుంటున్న ఈ చిత్రం రీసెంట్ గా సాంగ్స్ రికార్డింగ్ కంప్లీట్ చేసుకుంది. ఈ సందర్భంగా నిర్మాత దేవానంద్ మాట్లాడుతూ... కంటెంట్ ఉంటే చిన్న చిత్రం అయినా, పెద్ద చిత్రం అయినా ఆదరిస్తున్న తెలుగు ప్రేక్షకులకు ముందుగా కృతజ్ఞతలు. ఒక మంచి కంటెంట్ తో మా గీత శంకరం



సినిమాని నిర్మిస్తున్నాము. ఒక ఎమోషనల్ డ్రామా తో ప్యూర్ లవ్ స్టోరీ గా జరిగే కథ ఇది. ఈ సినిమా ప్రస్తుతం బెంగళూరులో షెడ్యూలు జరుపుకుంటుంది. అలాగే మా చిత్రంలోని పాటలన్నిటిని రీసెంట్ గా రికార్డింగ్ చేయడం జరిగింది. ఇదొక మంచి ప్రేమకథా దృశ్య కావ్యం. ప్రతి సన్నివేశాన్ని అత్యద్భుతంగా తెరకే క్కించడం జరుగుతుంది. త్వరలో లిరికల్ వీడియో ప్రేక్షకుల ముందుకు తీసుకు రావడానికి సన్నాహాలు చేస్తున్నాం"అన్నారు.

## 'భలే ఉన్నాడే'లో స్ట్రాంగ్ విమెన్ క్యారెక్టర్ చేశాను: అభిరామి

యంగ్ హీరో రాజ్ తరుణ్ న్యూ ఏజ్ ఎంటర్ టైనర్ 'భలే ఉన్నాడే'. రవికిరణ్ ఆర్ట్స్ బ్యానర్‌పై ఎన్‌వి కిరణ్ కుమార్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి జె శివసాయి వర్ధన్ డైరెక్టర్. బ్లాక్ బస్టర్ మేకర్ మారుతి ఈ చిత్రాన్ని ప్రజెంట్ చేస్తున్నారు. మనీషా కంద్కూర్ హీరోయిన్ గా నటిస్తున్నారు. ఈ చిత్రంలో సీనియర్ హీరోయిన్ అభిరామి కీలక పాత్రలో కనిపిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ టీజర్, ట్రైలర్ సాంగ్స్ కి



ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. సెప్టెంబర్ 13న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ గా విడుదల కానుంది. ఈ సందర్భంగా యాక్ట్రెస్ అభిరామి విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.

**వెరీ బిగినింగ్ నుంచి ఇప్పటివరకూ మీ జర్నీ గురించి చెప్పాలంటే?**

రెండు పదాలలో చెప్పాలంటే.. హ్యాపీ యాక్సిడెంట్ (నవ్వుతూ). నేను ఏదీ ప్లాన్ చేసిన రాలేదు. ఎలాంటి సినీ నేపథ్యం లేదు. అమ్మ నాన్న బ్యాంక్ ఉద్యోగులు. మిడిల్ క్లాస్ అమ్మాయిని. టీవీలో యాంకర్ గా చేశాను. తర్వాత ఫిల్మ్ ఆఫర్స్ వచ్చాయి. కొన్ని సినిమాలు చేశాను. తర్వాత యుఎస్ వెళ్లి చదువుకున్నాను. పెళ్లి చేసుకొని అక్కడే కొన్నాళ్ళు సెటిల్ అయ్యాను. తిరిగిరావడంలో కూడా ప్లాన్ లేదు. ఇదొక వండర్ ఫుల్ జర్నీ. నచ్చిన వృత్తిలో వున్నాను. నేను చాలా లక్కీ.

**'భలే ఉన్నాడే' మూవీలోకి ఎలా వచ్చారు ?**

మారుతి కాల్ చేసిన ఈ సినిమా, క్యారెక్టర్ గురించి చెప్పారు. తర్వాత డైరెక్టర్ శివసాయి వర్ధన్ కథ, క్యారెక్టర్ చెప్పినపుడు చాలా నచ్చింది. ఇమ్మిడియట్ గా చేయాలని డిసైడ్ అయ్యాను.

**మీ క్యారెక్టర్ ఎలా వుండబోతోంది?**


ఇందులో నా క్యారెక్టర్ పేరు గౌరీ. తను బ్యాంక్ ఎంప్లాయ్. అమ్మనాన్న బ్యాంక్ ఉద్యోగులే కావడంతో ఇది నాకు పర్శనల్ గా కనెక్ట్ అయ్యే క్యారెక్టర్. సింగిల్ మదర్, స్ట్రాంగ్ ప్రిన్సిపల్ వున్న విమెన్ క్యారెక్టర్ నాది. డైరెక్టర్ గారు మదర్ తో పాటు ఒక సిస్టర్ లా కనిపించేలా క్యారెక్టర్ ని తీర్చిదిద్దారు.గౌరీ స్ట్రాంగ్ విమెన్. తనలో సీరియస్ నెస్ తో పాటు హ్యూమర్, ఎమోషన్ వుంటుంది. సినిమా త్రూ అవుట్ నా క్యారెక్టర్ వుంటుంది. మదర్- సన్ రిలేషన్షిప్ సినిమాకి సోల్ గా వుంటుంది. ఈ సినిమాకి నా క్యారెక్టర్ ఎమోషనల్ యాంకర్ లా వుంటుంది. అలాగే ఈ సినిమాలో సింగీతం గారు, లీలా గారి పాత్రల మధ్య నడిచే కథ కూడా బ్యూటీఫుల్ గా వుంటుంది,

**డైరెక్టర్ శివసాయి వర్ధన్ గురించి?**

శివసాయి వర్ధన్ ఫస్ట్ టైం డైరెక్టర్ లా అనిపించలేదు. తనకు చాలా క్లారిటీ వుంది. క్లియర్ విజన్ తో వుంటారు. సినిమాకి ఎంతకావాలో ఏమి కావాలో తెలుసు. చాలా ఫ్లెక్స్ బుల్ గా వుంటారు. సినిమాకి యూజ్ అయ్యే ఏదైనా సజెషన్ ఇస్తే తీసుకుంటారు.

**మూవీ ప్రొడ్యూసర్స్ గురించి ?**

నిర్మాతలు చాలా కంఫర్ట్ బుల్‌గా చూసుకున్నారు. వారితో వర్క్ చేయడం మంచి ఎక్స్ పీరియన్స్. మారుతిగారు గ్రేట్ ప్రొడ్యూసర్, డైరెక్టర్. తనకి ఎలాంటి కథని ఎంచుకోవాలో అన్నీ తెలుసు.



## పాన్ ఇండియా ఫిల్మ్‌లో సంయుక్త

యాక్షన్-హల్క్ బెల్లంకొండ సాయి శ్రీనివాస్ 12, ఆయన పరిశ్రమలోకి అడుగుపెట్టి 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో మైల్ స్టోన్ మూవీగా నిలుస్తోంది. హై బడ్జెట్, అత్యుత్తమ సాంకేతిక విలువలతో మ్యాసీవ్ స్కేల్ లో ఈ సినిమా రూపొందుతోంది. ఈ చిత్రానికి డెబ్యూటెంట్ లుధీర్ బైరెడ్డి దర్శకత్వం వహిస్తుండగా, మూన్‌షైన్ పిక్చర్స్‌పై మహేష్ చందు నిర్మిస్తున్నారు. శివన్ రామకృష్ణ సమర్పిస్తున్న ఈ చిత్రం బెల్లంకొండ సాయి శ్రీనివాస్‌కి మోస్ట్ ఎక్స్ పెన్సీవ్ మూవీ. సినిమా అనౌన్స్‌మెంట్ పోస్టర్‌కి అద్భుతమైన స్పందన వచ్చింది. 400 ఏళ్ల నాటి గుడి నేపథ్యంలో ఒకల్ట్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ చిత్రంలో సంయుక్త ఫీమేల్ లీడ్ లో నటిస్తున్నారు. ఆమె పుట్టినరోజును పురస్కరించుకుని మేకర్స్ సంయుక్త పాత్రను సమీరాగా పరిచయం చేస్తూ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. గ్లాస్ షెల్ఫ్‌లపై రకరకాల నిర్మాణాలు కనిపిస్తుండగా, ఇంటెన్స్ లుక్స్ తో కూడిన మోడరన్ అమ్మాయి లుక్‌లో సంయుక్త అద్భుతంగా కనిపించింది.

## గోపీచంద్ 'విశ్వం' నుంచి సాంగ్

మాచో స్టార్ గోపీచంద్, దర్శకుడు శ్రీను వైట్ల ఫస్ట్ కొలాబరేషన్ లో వస్తున్న మోస్ట్ యాంటిసిపేటెడ్ మూవీ 'విశ్వం'. రీసెంట్ గా రిలీజైన టీజర్ ట్రెమండస్ రెస్పాన్స్ తో సినిమాపై అంచనాలు మరింతగా పెంచింది. ఈ హై బడ్జెట్ ఎంటర్‌టైనర్‌ను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, వేణు దోనేపూడి చిత్రాలయం స్టూడియోస్‌పై టిజి విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. దోనేపూడి చక్రపాణి ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. మేకర్స్ ఎలక్ట్రిఫైయింగ్, గ్రూవీ నంబర్ మొరాకో మగువాతో మ్యూజికల్ జర్నీ కిక్ స్టార్ట్ చేశారు. చేతన్ భరద్వాజ్ స్కోర్ చేసిన ఈ డైనమిక్ సాంగ్ కు పృథ్వీ చంద్ర, సాహితీ చాగంటి ఎనర్జిటిక్ వోకల్స్ అందించారు. లైవ్లీ టెంపో, షిఫ్టింగ్ రిథమ్స్‌తో సాంగ్ అదిరిపోయింది. రాకేందు మౌళి లిరిక్స్ తెలుగు, ఇంగ్లీష్ ని అద్భుతంగా బ్లెండ్ చేసింది. గోపీచంద్, కావ్య థాపర్ రొమాంటిక్ కెమిస్ట్రీ, ఎలిగెన్స్ డ్యాన్స్ పెర్ఫార్మెన్స్ తో కట్టిపడేశారు. ఎక్సోటిక్ లొకేషన్స్‌లో చిత్రీకరించిన విజువల్స్ అద్భుతంగా ఉన్నాయి. మొరాకో మగువా సాంగ్ మ్యూజిక్ ప్రమోషన్‌లు కు చార్ట్ బస్టర్ స్టార్ట్ ఇచ్చింది.



Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144